
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 51, పేజీలు : 12 వెల : 6.50


బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు, 8మంది మృతి 9లో

ఆధార్‌తో ఓటర్ ఐడి లింక్ గడువు పొడిగింపు



బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము నుంచి 'పద్మభూషణ్' అందుకుంటున్న కమలేష్ డి పటేల్, పద్మశ్రీ అందుకుంటున్న సచ్చిదానంద శాస్త్రి

## విరిసిన 'పద్మా'లు

### ఆరుగురికి పద్మవిభూషణ్, 9 మందికి పద్మభూషణ్, 91 మందికి పద్మశ్రీలు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### అవార్డులు అందుకున్న తెలుగువారిలో కమలేష్ డి. పటేల్, కోట సచ్చిదానంద శాస్త్రి, సివి రాజు, బి. రామకృష్ణారెడ్డి. పి. హనుమంతరావు

**న్యూఢిల్లీ, మార్చి 22:** జాతీయ స్థాయిలోకేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా అందచేసే పద్మ అవార్డులను రాష్ట్ర పతి ద్రౌపది ముర్ముచేతులమీదుగా అవార్డుగ్రహీతలు అందుకున్నారు. బుధవారం సాయంత్రం రాష్ట్రప తిభవన్‌లో జరిగిన ఈకార్యక్రమంలో పురస్కారాలను ప్రధానంచేసారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధంకర్ తోపాటు ప్రధానిమోడీ పలువురు కేంద్రమంత్రులు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మాజీమంత్రి ఎస్ఎంకృష్ణ పద్మవిభూషణ్అందుకోగా, ఆదిత్యబిర్లాగ్రూప్ ఛైర్మన్ కుమారమంగళం ≫11

# ఇంటింటా సిరులు పంచే ఉగాది

- సీఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా ఉగాది వేడుకలు
- యేడాది అంతా బాగుంటుందన్న ఆస్థాన పండితుడు సోమయాజి
- రాజకీయంగా అన్నీ విజయాలే అని జోస్యం
- సంప్రదాయ దస్తుల్లో వేడుకలకు హాజరైన సిఎం జగన్

**విజయవాడ,మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి:** రైతు, మహిళా, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, పారిశ్రామిక రంగాల్లో అత్యాధునిక విధానాలను అమలు చేస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రతి ఉగాది రాష్ట్ర ప్రజలకు సుగాది అన్నారు.ఎవ్వరెన్ని ఇబ్బందులు పెట్టినా దేవుని దయతో ప్రజలను వెన్నంటి ఉంటానన్నారు. ఆరోగ్య అంశాలను దృష్టిలో ఉంచుకుని తెలుగులోగిళ్లలో ఉగాది వేడుకలను జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నిలవాలన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తామన్న సంక్షేమ కార్యక్రమాలన్నింటి మరింత పటి ష్టంగా అమలు చేస్తామని స్పష్టం చేసారు. శుభాకృత్‌నామ సంవత్సరాది స్ఫూర్తిగా రాష్ట్రాన్నిమరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రాంగణంలో శోభాకృత్‌నామ సంవత్సర ఉగాది సందర్భంగా తిరుమల తిరుపతి దేవాలయం నమూనాతో ఆలయాన్ని ఏర్పాటుచేసారు. తిరుమలలో అడుగు పెట్టిన అనుభూతిని కలిగించే ఈ ప్రాంగణం మహాకలశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది,చక్కటి శిల్పతో రూపొందించిన వేదికపై ఉగాది సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ ఆయన సతీమణి భారతీ సిఎం జగన్ జంటగా ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. సిఎం జగన్ సంప్రదాయ పంచకట్టులో ఆకర్షణీయంగా ఉన్నారు. వేడుకలకు హాజరైన సిఎం జగన్, భారతీ దంపతులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, సాంస్కృతి పర్యాటక శాఖ ప్రత్యేక సీఎస్ రజత్ భార్గవ్, దేవాదాయశాఖ కార్యదర్శి హరిజవహర్‌లాల్ స్వాగతం పలికారు. వేడుకల ప్రాంగణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సిఎం జగన్ దంపతులు పూజలు చేసారు.వారికి టిటిడికి చెందిన అర్చకస్వాములు, విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయ అర్చకులు వేదా శీసులు, తీర్ధ ప్రసాదాలు అందించారు.అనంతరం ఉగాది వేడుకల్లో పాల్గొనే ముందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర రెడ్డి విగ్రహానికి సిఎం జగన్మోహనరెడ్డి తన సతీమణి భారతీ కలిసి నివా ళులర్పించారు.జ్యోతి ప్రజ్వలనతో ఉగాది ఉత్స వాలను సిఎం జగన్ ప్రారంభించారు.ఉగాది ఉత్సవాల్లో సిఎం జగన్, ఆయన సతీమణి భారతీ జగన్ సందడిగా పాల్గొన్నారు.భారతీ జగన్ సిఎం జగన్ మోమున తిలకం దిద్దారు.ఇద్దరు నృత్య విద్యార్థినిలు, వేదవిద్యార్థులు, కళాకారు లతో ఉత్సా హంగా గడిపారు.పలువురు చిన్నారులతో సిఎం జగన్ స్వయంగా ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో సిఎం జగన్ వ్యవసాయ పంచాం ≫2



బుధవారం జరిగిన ఉగాదివేడుకల్లో సిఎం జగన్ దంపతులు, మంత్రి రోజా, ఎమ్మెల్యే చెవిరెడ్డి తదితరులు

# ఏడు సీట్లకు 8 మంది

### ఎమ్మెల్సీ ఎన్నికలు నేడే

### ఎమ్మెల్యే ఓట్లతో జరిగే ఎన్నిక

### బలం లేకున్నా బరిలో టిడిపి

### ఏడు స్థానాల్లో గెలుస్తామంటున్న వైఎస్సార్సీ

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభకు ఏడుగురు ఎంఎల్‌సీలను ఎన్నుకునేందుకు గురువారం ఎన్నికల పోలింగ్ జరుగుతుంది.మొత్తం ఏడు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.శాసనసభలో తగినంత బలం లేనప్పటికి ఒక ఎంఎల్‌సి స్థానాన్ని గెలుచుకునేందుకు టిడిపి రంగంలో దిగింది.ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలవాలని వైఎస్సార్సీ భావిస్తోంది.22 మంది ఎంఎల్ఎలను ఒక బ్యాచ్‌గా చేసి,వారందరిని ఓటు వేసేందుకు వీలుగా సన్నాహకతను నేర్పిస్తోంది.ఎంఎల్ఎలు పోలింగ్‌లో పొరపాట్లు చేయకుండా మాక్ పోలింగ్‌ను నిర్వహిస్తుంది.ఇప్పటికే అధికార పార్టీ తమన బ్యాచ్‌లుగా ఏర్పాటు చేసిన ఎంఎల్ఎలకు మంత్రులను, సినియర్ శాసనసభ్యులకు ఇన్‌చార్జ్ బాధ్యతను అప్పగించింది.వారికి నాలుగు పర్యాయాలు మాక్ పోలింగ్ నిర్వహిస్తుంది.పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ చాలా జాగ్రత్తలు పాటిస్తుంది.పూర్తి అప్రమత్తతతో వ్యవహరిస్తోంది.ఇప్పటికే రెబల్‌గా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రభావం ఇతర ఎంఎల్ఏలపై పడకుండా నిఘాను పెట్టింది.అనుమానం ఉన్న ఎంఎల్ఏలపై హైకమాండ్ ప్రత్యేక దృష్టిపెట్టింది. కొంత మంది ఎంఎల్ఏలతో సిఎం జగన్ నేరుగా మాట్లాడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.అనుమానం ఉన్న ఎమ్మెల్యేలు,వారి బంధువులతో వైఎస్సార్సీ అధిష్టానం మాట్లాడిందంటున్నారు.ఏడుగురు సీనియర్‌నేతలకు ఒక్కొక్కరికి 22 మంది ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకునే బాధ్యతను వైఎస్సార్సీ బాధ్యతను అప్పగించిందంటున్నారు.మాక్‌పోలింగ్‌లో ఇప్పటికే నాలుగు పర్యాయాలు శిక్షణ ఇచ్చినట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీ వాస్తవంగా 23 సీట్లు ఉన్నా.నలుగురు అధికార పార్టీకి మద్దతుగానిలిచారు.దాంతో ఆ పార్టీ బలం 19కి పరిమితమైంది. అయితే ఇప్పుడు వైఎస్సార్సీ నుంచి తమకు క్రాస్ ఓటింగ్ జరుగుతుందని టిడిపి చేబుతుంది.ఆపార్టీ అనుకూల మాధ్యమాలు ఈ ప్రచారం సాగిస్తోంది.అయితే టిడిపి నిర్వహించిన మాక్ పోలింగ్‌కు 14మంది మాత్రమే హజరైనట్లు సమాచారం. శాసనసభ నుంచి మండలి సభ్యులను ఎన్నుకునేందుకు రేపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం పోలింగ్ జరుగుతుంది.

## జాతరలో ఘర్షణ: ఒకరు మృతి

**శంఖవరం, మార్చి22, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా తొండంగి మండలంలోని శృంగవృక్షం గ్రామంలో గతరెండురోజులుగా జరుగుతున్న నూకాలమ్మ జాతర సందర్భంగా మంగళవారంరాత్రి జరిగిన ఘర్షణలో వ్యక్తి మృతిచెందాడు. మృతుడి తండ్రి పిర్యాదు మేరకు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా ప్రాంతాన్ని జిల్లా ఎస్‌పి సందర్శించారు.దీనికి సంబంధించి తొండంగి పొలిసులు తెలిపిన వివరాల ప్రకారం జాతరలో జరిగిన ఘర్షణలో ఒక వర్గంవారు చేసిన దాడిలో తొండంగి గ్రామానికి చెందిన నడిపల్లిరాము (22)తీ వ్రంగా గాయపడ్డాడు.వెంటనే సదరువ్యక్తిని ప్రాథమిక వైద్యం కోరకు తొండంగి హస్పిటల్‌కు తీసుకెవెళ్లి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యచికిత్స కోరకు తుని ఏరియా హస్పటల్‌కి తరలించడం జరిగింది, వైద్యులు పరిక్షచేసి రాము మృతి చెందాడని నిర్ధారించారు.విషయం తెలుసుకున్న జిల్లా ఎస్‌పి ఎం.రవీం ద్రనాధ్‌బాబు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా అడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాస్ అధ్యర్యంలో పొలీస్ సిబ్బందితో బందో బస్తు, పికెట్లు ఏర్పాటు చేసారు. ≫2

## కరోనా కట్టడికి సత్వర కార్యాచరణ

### తాజా పరిస్థితిని సమీక్షించిన ప్రధాని మోడీ

### కేసులు పెరగడంతో అప్రమత్తం కావాలని సూచన



**న్యూఢిల్లీ, మార్చి 22:** దేశంలోకరోనా కేసులు పెరుగుతుండటంతో ప్రధానిమోడీ అత్యవసర సమీక్ష నిర్వహించారు. గడచిన రెండురోజులుగా వెయ్యికిపైబడి కొత్తకేసులు నమోదవుతుండటం కరోన ఉపవేరియంట్లతోపాటు ఇన్ఫ్లుయేంజా కేసులు కూడా నమోదవుతుండటంతో ఆరోగ్యశాఖ అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలను అప్రమత్తంచేసింది. కొత్తగా 1134కేసులు నమోదుకావడంతో భారత్‌లో ఇపుడు క్రియాశీల కేసలు 7026 వరకూ నమోదయ్యాయి. ≫2

## విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద 12.9 కిలోల బంగారం స్వాధీనం

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న విలువైన 12.9 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు.తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు బంగారం తరలిస్తున్నట్లు కచ్చితమై సమాచారం అందుకున్న కస్టమ్స్ అధికారులు విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన నిఘా పెట్టారు.తొలుత ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 5కేజీల బంగారం స్వాధీనం చేసుకున్నారు. అదుపులో ఉన్న వారు ఇచ్చిన సమాచారంతో మరి కొందరిని అదుపులోకి తీసుకుని 7.97కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.పట్టుబడిన బంగారంలో కొంత బిస్కెట్ల రూపంలోను. మరికొంత ఆభరణాల రూపంలోను ఉన్నట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా అందుబాటులోకి రావాల్సి వుంది.

## మరోరూ. 1760 కోట్ల రుణం తీసుకున్న సర్కార్

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బీఐ నుంచి మరో రూ.1760కోట్లు రుణంగా తీసుకుంది.ఆర్‌బిఐ నిర్వహించిన సెక్యూరిటీలవేలంలోపాల్గొని ఈరుణం తెచ్చారు. 2022-23 ఆర్థికసంవత్సరంలో ప్రభుత్వం ఆర్‌బిఐనుంచి తీసుకొచ్చే చివరి రుణం ఇదే!. ఇప్పటి వరకు ఆర్‌బిఐలో సెక్యూరిటీల వేలం ద్వారా ప్రభుత్వం రూ.57,478 కోట్లు అప్పు తెచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదిన ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోకూడా ఈవిషయం స్పష్టం చేసింది.ఏపీ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల కోసం విరివిగా నిధులు ఖర్చు చేస్తోంది.

## రూ. 4,411 కోట్లతో టిటిడి బాహుబలి బడ్జెట్


### ఆలయ చరిత్రలోనే రికార్డు స్థాయి అంచనాలు

### దశాబ్ద కాలంలో అనూహ్యంగా పెరిగిన వెంకన్న ఆదాయం



**పద్మనాభమ్ / తిరుమల:** కలియుగభవిష్యత్తును కొన్ని వందల సంవత్సరాల క్రిందటే ఊహించి వెల్లడించిన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం ప్రకారం ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రభ వెలిగిపోయేను అని చెప్పినట్లు....కలియుగప్రత్యక్షదైవం దర్శనానికి పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయచరిత్రలోనే తొలిసారిగా 4,411.68కోట్ల రూపాయల భారీఅంచనాలతో బాహుబలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ పద్దులో అత్యధికంగా భక్తులు రోజువారీగా సమర్పించే హుండీకానుకల ద్వారానే దాదాపు 1,591కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుందనే దిశగా అంచనాలు తయారుచేశారు. గత ఏడాది వార్షిక బడ్జెట్‌ను 3,096 కోట్ల రూపాయల అంచనాతో రూపొందించి ఆమోదించిన టిటిడి పాలకమండలి అందుకు భిన్నంగా 2022-23 మార్పుచేసిన బడ్జెట్ 4,385.25కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. ఇందులో హుండీ కానుకలు ద్వారా 1,613కోట్ల రూపాయలు చేకూరడంతో వార్షిక బడ్జెట్ అంచనాలను అధిగమించింది. 2022 ఏడాదిలో ఒక్క హుండీ కానుకల ద్వారానే 1450.14కోట్లు రూపాయలు ఆదాయం చేకూరడం రికార్డుస్థాయిలో నమోదైంది.

ఈ అంచనాలతోనే 2023-24 వార్షిక బడ్జెట్ బాహుబలి పద్దును రూపొందించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి,అధికారులు పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా హుండీకి 1,591కోట్ల రూపాయలు కానుకల రూపంలో ఆదాయం చేకూరుతుందని భావిస్తున్నారు. ఇక వివిధ బ్యాంకుల్లో నిల్వ వున్న నగదు 291.85కోట్ల రూపాయలుగా వెల్లడించారు. కరోనాప్రభావం తరువాత బ్యాంకులు పెంచిన వడ్డీరేట్ల ద్వారా డిపాజిట్ల ద్వారా 990కోట్లు రూపాయలు సమకూరుతుందని అంచనా. ప్రసాదాల విక్రయాల ద్వారా 500కోట్లు, దర్శనాల టిక్కెట్లు విక్రయాల ద్వారా 330కోట్లు ఆర్జితసేవల ద్వారా 140కోట్లు గదులు, కల్యాణ మండపాలద్వారా 129కోట్లు ఇలా భారీగా అంచనాలతో రూపొందించారు. 2023-24 వార్షిక బడ్జెట్ అంచనాలను అధికారులు తయారుచేసి, గత ఫిబ్రవరినెల 15వతేదీ టిటిడి పాలకమండలి ఆమోదం తీసుకున్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో వెల్లడించలేదు. బుధవారం తెలుగునూతన సంవత్సరం 'శోభకృత్' నామ ఉగాది పర్వదినం ఆస్థానం అనంతరం తిరుమల అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి బాహుబలి పద్దును వెల్లడించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆదాయం అంతకంతకూ ఏడాదికేడాది రెట్టింపవుతోంది. టిటిడి వార్షిక బడ్జెట్ రూపకల్పన ఏడుకొండల దేవునికి దేశ విదేశాల్లోని ≫2



## 'భారత్ గౌరవ్' రైళ్లతో పర్యాటకానికి కొత్త ఊపు

### ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం మార్చి 22, ప్రభాతవార్త:** దేశంలో సుప్రసిద్ధ చారిత్రాత్మక, సాంస్కృతిక మతపరమైన ప్రదేశాలకు కలుపుతూ ప్రపంచదేశాల్లోనే గొప్పదైన భారతదేశ సంస్కృతి వారసత్వాన్ని పర్యాటకులకు చూపించేందుకు రైల్వే మంత్రిత్వశాఖ భారత్ గౌరవ్ ట్రైన్స్ ఏర్పాటు చేయడం అత్యంత ప్రశంసనీయమని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారత్ గౌరవ్ ట్రైన్స్‌ద్వారా పర్యాటక రంగం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. దక్షిణ భారతదేశానికి చెందిన లక్ష్మణ్ నరసింహన్ స్టార్ బక్స్ సిఇఒగా నియమితులవ్వడం భారతీయందరికీ గర్వకారమణమని అన్నారు.

కాఫీ చైన్ నిర్వహించడంలో దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తులు అత్యంత సమర్ధవంతులని ఆయన అన్నారు. భారత రాయబార కార్యాలయాలు దౌత్య వేత్తలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నానని విజయసాయిరెడ్డి అన్నారు. యూకే యూఎస్ పోలీసు అధికారులు ఈ చర్యలు తీవ్రంగా పరిగణించి దాడులకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్ ఆధ్వర్యంలో ఎంఇఎ (మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్ టర్నల్ ఏఫైర్స్) సమర్ధవంతమైన చర్యలు చేపట్టగలరని బలంగా నమ్ముతున్నానని అన్నారు.

**140 కోట్ల భారత జనాభాలో 26 కోట్ల మంది అమెరికా స్థాయి సంపన్నులు**ప్రపంచంలోఅత్యధిక జనాభాగల దేశంగా ఇండియా 2023లో అవతరిస్తుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి ≫11

## పంచాంగాన్ని నమ్మాలి: చంద్రబాబు

### ఘనంగా ఉగాది వేడుకలు

**మంగళగిరి, మార్చి 22, ప్రభాతవార్త :** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఉగాది వేడుకల్లో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఉగాది పండుగతో తెలుగువారికి నూతన సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉభయ తెలుగురాష్ట్రాల్లోని తెలుగువారితో పాటు, ప్రపంచంలోని తెలుగువారందరికీ నా హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నారు. ఆరు రుచుల సమ్మిళతమైన ఉగాదిపచ్చడి ద్వారా నూతన తెలుగుసంవత్సరాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. కష్టాలు, సుఖాలు, ఇబ్బందులు, బాధలు అన్నీ జీవితంలో ఉంటాయి. వాటన్నింటి కలబోతల రూపమే జీవితంలో మనకు ఎదురయ్యే సంఘటనలు అనుభవాలు అని చెప్పేందుకే ఆరు రుచులతో ఉగాది పచ్చడి చేస్తా ≫2





ఉగాదివేడుకల్లో బాలాజీ దర్శనం చేసుకున్న సిఎం జగన్ దంపతులు



ఉగాది వేడుకల్లో నృత్య ప్రదర్శననిచ్చిన కళాకారిణులతో సిఎం జగన్

# ఇంటింటా సిరులు పంచే ఉగాది

గాన్ని, రాష్ట్ర సంక్షేమ క్యాలెండరును ఆవిష్కరించారు. శోభకృత్‌నామ సంవత్సర పంచాంగాన్ని సీఎం జగన్ ఆవిష్కరించి,తొలి ప్రతిని ప్రభుత్వ ఆస్థాన సిద్ధాంతి కప్పగంతు సోమయాజులకు అందజేసారు. వేదపండితులను సత్కరించారు. శిల్పా రామం క్యాలెండరు, ఉద్యానశాఖ పంచాంగం, పర్యాటక శాఖకు చెందిన క్యాలెండరును ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి,పర్యాటక శాఖ మంత్రి ఆర్కెరోజాతో కలిసి ఆవిష్కరించారు.ఇతర క్రతువులను వేదపండితుల మార్గదర్శనంలో సీఎం జగన్ దంపతులు మంత్రులు ఆదిమూలపు సురేష్, మంత్రి జోగిరమేష్, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు.విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయంతో సహాఇతర దేవస్థానాల అర్చకస్వాములు సీఎం జగన్‌కు వేదాశీస్సులు అందజేసారు. ప్రసాదాలనుఅందజేసారు.దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రత్యేకంగా సీఎం జగన్మోహనరెడ్డిని సత్కరించారు. ఉగాది ఉత్స వాల సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. దేవుని దయవలన ఈ ఏడాది మంచి సంవత్సరంగా ఉంటుందని పండితులు స్పష్టం చేసారన్నారు..రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలు,అవ్వతాతలు,అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నారు. వర్షాలు సమృద్ధిగా ఉండి,పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలన్నారు.రాష్ట్రం ఆర్థిక సంక్షోభ పరిస్థితులనుంచి బయటపడి, అన్ని విధాలు పరిపుష్టమవుతామని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఒక లక్ష్యంతో మనంచేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేసుకుందామన్నారు. రాష్ట్రాన్ని అన్ని దిశలుగా అభివృద్ధి చేయడంలో భాగంగా ఉగాది స్ఫూర్తిగా ముందుకు వెల్దామన్నారు.మరింత సమర్ధవంతంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు.ప్రజాభ్యున్నతికి కట్టుబడి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేసారు.ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలను ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి అనుసరణగా కప్పగంతుల సుబ్బరామ సోమయాజుల శాస్త్రి పంచాంగం శ్రవణం చేసారు.

ఈ సందర్భంగా వేదపండితులు శోభకృత్‌నామ సంవత్సరాది మొదలుకుని పేరుకు తగ్గట్టునే ఈ సంవత్సరం శుభకరం అన్ని శోభాయ మానంగా జరుగుతాయన్నారు.అత్యంత అభివృద్ధి దిశలో ముందుకు సాగుతాయని స్పష్టం చేసారు.ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలన్ని విజయవంతంగా ముందుకు సాగుతాయన్నారు.ఆయన నూతనంగా చేపట్టే ప్రణాళికలన్ని మంచి ఫలితాలను సాధిస్తాయన్నారు. రాష్ట్రానికి అంతా మంచి జరుగుతుందన్నారు. వ్యవసాయం,ఆర్థిక,వైద్యం,విద్యారంగాలు అన్ని విధాలుగా మంచి ఫలితాలను అందిస్తాయన్నారు. రాష్ట్రంలో పాడిరంగ మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు..వానలు విస్తారంగా కురవడం వలన పంటలు బాగా పండుతాయన్నారు.విద్య..వైద్యరంగాల్లో అనుహ్యమార్పులు చోటు చేసుకుంటాయన్నారు.ముఖ్యమంత్రి జగన్ వ్యక్తిగత జాతక రీత్యాగాని,రాష్ట్ర పరిస్థితిగాని పంచాంగం పరంగా గమనించినప్పుడు సర్వోత్కృష్ట దిశలో సత్ ఫలితాలుంటాయన్నారు.కొత్త ఏడాదిలో సీఎం జగన్ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తారన్నారు.విద్యా విధానాల్లో సీఎం జగన్ అమలు చేసే కార్యక్రమాలు విద్యార్థులకు మంచి ప్రయోజనాన్ని కలిగిస్తాయన్నారు.వ్యవసాయం మంచి లాభాలను సాధించడం వలన రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టమవుతుందన్నారు. సీఎం జగన్ చేపట్టే కార్యక్రమాలన్ని మంచి జనాదరణను నోచుకుంటాయని తెలిపారు.

సీఎం జగన్ మరింత సమర్థవంతంగా ఈ ఏడాది పాలన సాగిస్తారని దేశమంతా రాష్ట్రం వైపుకు చూస్తోందన్నారు.అన్ని విషయాల్లోను పరిపాలన, రాజకీయ వ్యవహారాల్లో సీఎం జగన్‌కు అన్ని విజయాలే లభిస్తాయని వివరించారు.రాబోయే రోజులన్ని మంచి శకునాలే కన్పిస్తున్నాయని తెలిపారు. పారిశ్రామికంగాను రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించిన కీలక సాగునీటి పథకాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.వర్షాలు బాగా కురవడం వలన చెరువులు,నదులు నీళ్లతో నిండుతాయన్నారు.పంచాంగ శ్రవణం అనంతరం శ్రవణకర్త సోమయాజులను వేదపండితున్ని సీఎం జగన్ ఉచిత రీతిన సత్కరించారు.ఆయన ఆశీస్సులను స్వీకరించారు. వేదపండితులు స్వయంగా ముఖ్యమంత్రి జగన్‌కు ఉగాది పచ్చడిని అందజేసారు.

## ఈ యేడాదిలోనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతుంది

### పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం, మార్చి 22, ప్రభాతవార్త:** శోభకృత్ నామ తెలుగు సంవత్సరంలో వెలిగొండప్రాజెక్టు పూర్తవుతుందని అందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని శివాలయంలో జరిగిన పంచాంగ శ్రవణంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లగా చూసుకుంటు చక్కటి పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి కి దేవతలు కూడా సహకరిస్తున్నారని, శోభకృతునామ సంవత్సరంలో అన్ని మంచి జరుగుతాయని పంచాంగాలు చెపుతున్నాయని, రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపడతారని, తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని అందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ముందుగా మంత్రి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకుడు రెంటచింత రామయ్య, ప్రముఖ కవిదేవులపల్లి విశ్వనాథం ఆయనను ఆశీర్వదించారు. గౌత ఆంజనేయశర్మ పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. మంత్రి సురేష్ ఉగాది పచ్చడిని తిన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంత కిరణ్‌గౌడ్, జడ్పీటీసీ విజయభాస్కర్, నాయకులు ఇమ్మడిశెట్టి సుబ్బారావు, సురే రమేష్, కొప్పర్తి ఓబులరెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, సర్పంచ్ అరుణాబాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి కన్నుమూత



దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి (ఫైల్)

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్, మార్చి22:** సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. దేవిరెడ్డి శ్రీనాథ్ స్వర్గస్థులయ్యారనే వార్త నన్ను ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శ్రీనాథ్‌రెడ్డి మరణం పట్ల తెలంగాణ మీడియా అకాడమీ అల్లం నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగుళూరులో, ఆంధ్రభూమి దినపత్రికలో వారితో కలిసి పనిచేసిన రోజులు గుర్తు చేసుకున్నారు. శ్రీనాథ్‌రెడ్డి గొప్ప జర్నలిస్టు అని, రాయలసీమ కోసం పోరాటం చేసినయోధుడు అని చెప్పారు. హైదరాబాద్‌కు వచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం తనతో చర్చించిన విషయం గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పంచాంగాన్ని నమ్మాలి: చంద్రబాబు

రని చెప్పారు. రాబోయే రోజులు ఎలా ఉండబోతున్నాయో ప్రజలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీర్పు ద్వారా ముందేచెప్పారని అన్నారు.ప్రజలిచ్చిన తీర్పు మామూలు తీర్పుకాదు.ఎన్ని సమస్యలు సృష్టించినా భయపెట్టినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు తిరుగుబాటు చేశారని చెప్పారు.ప్రజాపాలనలో ప్రజాభిప్రాయం ప్రకారం నడుచుకోవాల్సి నవారు నియంతృత్వ పాలన సాగిస్తున్నారు.బాధ్యతతో ప్రవర్తించకుండా బరితెగించి వ్యవహరిస్తున్నారు.ఇక అలాంటి వారి ఆటలు సాగవని ప్రజలు చాటిచెప్పారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగాబాగా వర్షాలు పడి,రైతుల ఆదాయం పెరిగి కుటుంబాలతో వారు సంతోషంగా సుఖంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పన్నుల భారం,పెరిగిన ధరలతో ప్రజలు ఇప్పటికే కష్టాలుపడుతున్నారని తెలిపారు. పంచాంగంలో మరలా ఈ సంవత్సరంకూడా ధరలు పెరుగుతాయని చెప్పారని, దీనిపై మనం పాలకుల్ని నిలదీయాలి,ప్రజలకు అండగా ఉండాలి,పంచాంగం అనేది శాస్త్రోక్తంగా జరిపే ప్రక్రియ,దాన్ని మనం నమ్మాల్సిందేనని స్పష్టంచేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్పూర్తిగా ఆ భగవంతుడ్ని ప్రార్ధిస్తున్నా అన్నారు.

ఈ సందర్భంగా పార్టీనేతలతో కలసి చంద్రబాబు నాయుడు ఉగాది పచ్చడి తీసుకున్నారు. తొలుత బ్రహ్మశ్రీ పులుపుల వెంకట ఫణికుమార్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు.పంచాంగ పఠనం చేసిన వెంకట ఫణికుమార్ తెలుగుదేశం పార్టీకి రానున్న రోజుల్లో శుభం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పంచాంగ పఠనం చేసిన పులపుల వెంకటఫణికుమార్ శర్మను.ఇతర పండితులను ఘనంగా చంద్రబాబు సత్కరించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/03/23

| DAY - SINGAM SERIES Dr No:179 | DAY - KUIL SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 474329 | 1st Prize Rs.100000/- 672836 |
| 2nd Prize Rs.7000/- 12477 | 2nd Prize Rs.7000/- 09291 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12133 18215 28389 29929 37442 | 24349 35097 35490 42062 59420 |
| 47169 81676 92997 96342 98876 | 61108 72146 81826 86092 99345 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0458 2988 4362 4817 5451 7316 7870 | 1502 3062 3097 3807 5680 5689 6048 |
| 8667 8840 9924 | 9016 9827 9932 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0325 0933 2580 3673 5848 6226 7448 | 0466 1654 2189 3126 4254 5458 6708 |
| 8232 9221 9933 | 8435 8617 9570 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0296 1689 3109 4517 5805 7334 9014 | 0029 0936 2447 3504 5073 7425 8826 |
| 0493 1749 3383 4563 5809 7419 9039 | 0105 1069 2457 3534 5148 7448 8860 |
| 0569 1872 3514 4689 6017 7484 9219 | 0325 1130 2514 3959 5195 7737 8889 |
| 0616 1879 3541 4752 6091 7636 9307 | 0345 1227 2516 4019 5574 7839 8906 |
| 0857 1896 3587 4933 6193 7637 9438 | 0368 1491 2589 4082 5634 7985 8920 |
| 0859 1957 3748 5007 6237 7857 9481 | 0430 1686 2599 4089 5649 8048 8996 |
| 1078 1969 3767 5097 6264 8052 9579 | 0448 1708 2702 4209 5954 8093 9277 |
| 1163 1972 3866 5113 6473 8257 9599 | 0506 1768 2753 4238 6323 8250 9370 |
| 1197 2042 3989 5123 6508 8333 9602 | 0512 1773 2789 4321 6561 8315 9765 |
| 1230 2108 4024 5216 6602 8336 9965 | 0662 1837 2940 4610 6623 8378 9990 |
| 1244 2467 4095 5585 6723 8470 | 0760 1855 3025 4650 6685 8387 |
| 1274 2611 4398 5635 6908 8515 | 0775 2152 3051 4719 7052 8442 |
| 1523 2661 4415 5673 6913 8713 | 0821 2234 3222 4879 7085 8460 |
| 1622 2770 4444 5765 6933 8982 | 0830 2337 3262 4969 7092 8682 |
| 1665 2802 4461 5804 7036 8990 | 0842 2427 3429 5018 7194 8704 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/03/23

| DAY - ROSA SERIES Dr No:179 | DAY - DEAR SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 839452 | 1st Prize Rs.100000/- 136943 |
| 2nd Prize Rs.7000/- 52294 | 2nd Prize Rs.7000/- 94800 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03106 07146 18874 22010 24956 | 18754 21815 25111 34882 35557 |
| 40286 43605 98463 98980 99346 | 36928 42618 65501 78676 86324 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0323 0359 1936 2401 2476 2785 5529 | 0257 0588 0646 4394 4766 5917 7041 |
| 5735 5783 6732 | 8720 8943 9667 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0892 2704 3650 3963 4602 6032 7179 | 1534 1748 2211 2821 2835 3970 5356 |
| 8335 8977 9876 | 7814 8125 9454 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0012 1209 2483 4314 4917 6643 8663 | 0333 2476 4127 5471 6582 8122 8790 |
| 0238 1268 2535 4325 5308 6726 8865 | 0370 2553 4129 5653 6738 8132 8837 |
| 0283 1412 2607 4403 5451 6750 8968 | 0584 2571 4253 5716 6864 8325 8927 |
| 0342 1604 3161 4470 5491 6863 9142 | 1085 2617 4390 5721 6883 8396 9075 |
| 0426 1685 3244 4501 5492 7291 9412 | 1329 3106 4566 5779 7079 8429 9266 |
| 0451 1689 3272 4525 5738 7384 9432 | 1479 3223 4703 5850 7101 8448 9313 |
| 0480 1729 3278 4529 5853 7395 9526 | 1575 3227 4724 5963 7280 8493 9354 |
| 0482 1732 3324 4562 5909 7614 9537 | 1595 3317 4785 5976 7287 8554 9361 |
| 0548 1798 3418 4590 6059 7787 9778 | 1640 3321 4849 6034 7487 8560 9660 |
| 0669 1873 3565 4693 6154 7813 9825 | 1663 3842 4852 6153 7527 8649 9899 |
| 0860 1877 3577 4771 6157 7957 | 1838 3880 5039 6172 7557 8704 |
| 0923 2024 3668 4774 6236 8037 | 1867 3896 5192 6186 7579 8727 |
| 0963 2255 3942 4777 6562 8222 | 1943 3921 5252 6190 7600 8742 |
| 1014 2365 4132 4862 6574 8449 | 2293 3950 5322 6482 7796 8771 |
| 1154 2477 4149 4878 6605 8653 | 2455 4107 5408 6576 8111 8785 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/03/23

| DAY - THANGAM SERIES Dr No:179 | DAY - VAIRAM SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.100000/- 934567 | 1st Prize Rs.50000/- 358695 |
| 2nd Prize Rs.7000/- 97154 | 2nd Prize Rs.7000/- 29400 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02643 25510 41978 43039 56301 | 27726 32047 49213 52390 55445 |
| 56566 58803 59193 66934 84330 | 59762 61319 65410 78655 97459 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1021 2246 2496 3748 4550 6554 6914 | 0844 1142 1499 2018 2274 2655 4171 |
| 7316 8326 8336 | 5005 5882 9468 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0100 0627 2176 2705 4037 4204 4321 | 1093 1306 1532 4264 4663 5655 6134 |
| 4502 6241 7538 | 6429 7108 9382 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0131 1571 2922 4607 6513 7702 9073 | 0237 1758 3652 4974 6630 7989 9277 |
| 0153 1652 3158 4642 6608 7704 9106 | 0269 1789 3862 4991 6650 8149 9293 |
| 0231 1783 3221 4660 6625 7771 9122 | 0287 1824 4000 5042 6775 8150 9307 |
| 0290 1965 3256 4664 6665 7846 9131 | 0518 1891 4099 5149 6836 8153 9320 |
| 0527 2010 3370 4685 6699 7943 9140 | 0602 2042 4296 5304 6860 8159 9374 |
| 0545 2061 3559 5009 6701 7957 9165 | 0644 2241 4299 5308 6971 8168 9529 |
| 0705 2084 3659 5077 6703 7963 9735 | 0676 2601 4312 5526 7053 8171 9683 |
| 0854 2310 3798 5080 6850 8005 9752 | 1145 2636 4436 5604 7291 8191 9712 |
| 0880 2370 3982 5083 6859 8103 9846 | 1154 3100 4584 5640 7313 8462 9749 |
| 0901 2383 3997 5219 7254 8242 9930 | 1185 3117 4628 5784 7458 8794 9765 |
| 0975 2527 4380 5624 7315 8395 | 1510 3190 4629 5838 7628 8828 |
| 1093 2627 4396 5728 7354 8482 | 1617 3372 4630 5849 7665 8886 |
| 1186 2757 4426 5920 7416 8761 | 1667 3431 4673 6255 7853 8978 |
| 1464 2766 4449 5930 7541 8897 | 1745 3519 4772 6452 7895 8997 |
| 1487 2860 4531 6325 7648 9026 | 1754 3569 4780 6511 7938 9001 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:179 | DAY - MANI SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 562196 | 1st Prize Rs.50000/- 499592 |
| 2nd Prize Rs.7000/- 59104 | 2nd Prize Rs.7000/- 83868 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02322 03035 06282 12396 40026 | 18835 26588 28099 32520 34458 |
| 44134 45424 46672 62846 88905 | 52453 75691 79784 80164 90250 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0991 2047 2075 2120 3544 4829 5917 | 0338 1716 2056 2866 6180 6736 8231 |
| 5959 6420 9536 | 8245 9334 9899 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1699 1997 3037 3180 3791 4211 4679 | 2012 2920 3190 4280 4483 5046 5745 |
| 5550 6400 7977 | 6454 8898 9865 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0128 1247 2728 3921 5272 6991 8893 | 0001 2283 4051 5383 6722 7497 9255 |
| 0272 1426 3098 4019 5281 7161 9002 | 0026 2551 4061 5409 6805 7547 9376 |
| 0315 1514 3109 4059 5325 7241 9151 | 0134 2617 4157 5466 6809 7656 9476 |
| 0363 1524 3190 4079 5446 7331 9207 | 0243 2704 4281 5593 6812 7806 9523 |
| 0463 1651 3258 4311 5498 7371 9400 | 0260 3000 4355 5604 7025 7945 9629 |
| 0536 1681 3277 4413 5549 7383 9423 | 0568 3004 4593 5633 7076 8035 9635 |
| 0537 1754 3278 4498 5572 7408 9585 | 0907 3151 4917 5650 7095 8137 9787 |
| 0563 1776 3406 4599 5934 8218 9693 | 0994 3345 4967 5698 7110 8301 9824 |
| 0652 1880 3540 4666 6172 8223 9862 | 1071 3442 4977 5838 7137 8482 9845 |
| 0728 1959 3556 4786 6284 8485 9914 | 1471 3481 5123 5906 7143 8706 9931 |
| 0737 1963 3608 5009 6386 8517 | 1512 3536 5194 6036 7252 8732 |
| 0760 2066 3803 5022 6561 8524 | 1651 3564 5196 6188 7291 8809 |
| 1070 2506 3866 5121 6829 8631 | 1659 3768 5223 6390 7371 9027 |
| 1210 2574 3897 5158 6830 8808 | 2188 3993 5331 6498 7385 9182 |
| 1242 2633 3911 5251 6904 8858 | 2223 4003 5359 6598 7413 9198 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/03/23

| DAY - KUMARAN SERIES Dr No:179 | DAY - VISHNU SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.50000/- 164549 | 1st Prize Rs.50000/- 243824 |
| 2nd Prize Rs.7000/- 42634 | 2nd Prize Rs.7000/- 85375 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08723 12531 16252 17261 27625 | 01126 09490 11280 12455 24462 |
| 47230 55768 59283 67660 98109 | 28862 42863 50320 87938 93030 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0058 3323 3689 3912 3997 4295 5367 | 0306 1431 1593 2196 6132 6138 6720 |
| 6216 7849 8427 | 7757 8674 8745 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2704 3067 4876 5886 5960 6052 7291 | 2163 3106 3327 4223 5286 5344 5376 |
| 7534 8234 8857 | 7146 8019 9196 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 1628 3577 4738 6035 7757 9248 | 0118 1451 2888 4956 6357 8066 9215 |
| 0230 1854 3606 4758 6094 7904 9300 | 0348 1645 2924 4991 6395 8103 9233 |
| 0258 1978 3755 5092 6268 7938 9307 | 0482 1789 3088 5027 6731 8131 9259 |
| 0279 2049 3938 5101 6317 8169 9445 | 0611 1796 3172 5089 6755 8283 9311 |
| 0296 2165 4035 5105 6456 8181 9472 | 0612 1905 3219 5277 6808 8344 9312 |
| 0376 2332 4050 5129 6462 8185 9666 | 0631 2075 3270 5283 6827 8348 9428 |
| 0417 2623 4289 5225 6634 8340 9769 | 0665 2252 3367 5314 6967 8383 9516 |
| 0617 2698 4337 5229 6637 8355 9841 | 0777 2388 3495 5406 7089 8685 9534 |
| 0666 2858 4486 5256 6844 8413 9904 | 1030 2559 3799 5629 7133 8737 9668 |
| 0722 2972 4499 5332 6885 8450 9925 | 1074 2638 4190 5690 7165 8904 9680 |
| 0747 3133 4542 5371 6906 8465 | 1085 2669 4377 5729 7357 8923 |
| 0755 3233 4587 5460 6954 8553 | 1092 2688 4464 5821 7414 8974 |
| 0955 3316 4609 5634 7071 8730 | 1110 2690 4594 5853 7774 8975 |
| 1202 3348 4639 5831 7086 8834 | 1236 2817 4802 5891 7793 9117 |
| 1311 3497 4676 5982 7750 8865 | 1359 2879 4886 6197 8024 9137 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/03/23

| SWARNALAXMI SERIES Dr No:179 | DAY - LION SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 625983 | 1st Prize Rs.50000/- 946581 |
| 2nd Prize Rs.7000/- 35872 | 2nd Prize Rs.7000/- 59804 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13685 24506 35792 37556 42687 | 13631 21674 30475 42357 46953 |
| 55741 63248 64325 89451 94678 | 64283 72856 76734 84790 95795 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3549 4754 5653 6317 6365 6902 8518 | 0636 1058 2248 2865 5880 7583 7766 |
| 8568 8731 9447 | 7816 8030 9714 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0245 0382 2078 3730 4255 4773 5857 | 2072 2296 2383 3820 6850 7754 9151 |
| 5862 6833 7108 | 9595 9748 9842 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0105 1433 3124 4428 5784 6863 8719 | 0106 1475 3170 4493 6286 7732 9319 |
| 0238 1605 3263 4535 5890 7054 8774 | 0377 1668 3203 4658 6536 7748 9457 |
| 0251 1812 3382 4540 5996 7181 9000 | 0407 1713 3305 4771 6801 7771 9568 |
| 0261 1865 3445 4622 6012 7303 9009 | 0605 1754 3341 4786 6893 7837 9578 |
| 0372 1901 3560 4725 6065 7403 9498 | 0674 1789 3621 4792 6922 8001 9584 |
| 0405 1914 3584 4822 6227 7499 9581 | 0703 1865 3666 5157 7030 8098 9589 |
| 0412 2001 3622 4856 6403 7564 9678 | 0974 1879 3683 5194 7143 8196 9765 |
| 0441 2062 3799 5048 6410 7638 9694 | 1009 2118 3696 5267 7328 8297 9811 |
| 0568 2080 3859 5085 6439 7873 9790 | 1080 2255 3768 5335 7341 8340 9813 |
| 0609 2301 4008 5392 6527 7934 9989 | 1132 2360 3956 5479 7380 8460 9877 |
| 0746 2328 4043 5477 6698 7973 | 1184 2570 3961 5521 7489 8656 |
| 1064 2339 4052 5490 6763 8028 | 1234 2645 4128 5664 7518 8918 |
| 1147 2414 4191 5621 6796 8148 | 1273 2707 4265 5710 7560 8989 |
| 1210 2657 4264 5735 6845 8329 | 1287 2939 4310 6068 7614 9228 |
| 1300 2862 4298 5742 6853 8504 | 1412 3167 4423 6115 7634 9247 |

# సత్వర కార్యాచరణ

భారత్‌లో తాజాగా ఐదు మరణాలు సంభవించాయి. ఛత్తీస్‌ఘర్; ఢిల్లీ, గుజరాత్; మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాల్లోనే వైరస్ మరణాలు సంభవించాయి. వైరస్ ఉధృతిని కట్టడిచేసేందుకు ఆరోగ్యశాఖ చేపట్టిన విధానాలు, ప్రణాళికలపై మోడీ నివేదికలు తీసుకున్నారు. పెరుగుతున్న రాష్ట్రాలపై మరింతగా దృష్టిపెట్టాలని, ఆరాష్ట్రాలను ముందుగానే హెచ్చరించాలని సూచించారు. మాస్క్‌ధారణ వంటి కొవిడ్ ప్రమాణాలు కూడా విధిగా పాటించేటట్లు చర్యలుచేపట్టాలని, అవసరమైన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలనిసూచించారు. కాగా మొత్తం కేసుల్లో మరణాలు 1.19 శాతం మాత్రమేనని అధికారులు మోడీకి వివరించారు. రోజువారి పాజిటివిటీరేటు 1.09శాతంగా ఉందని, వారం ప్రాతిపదికనచూస్తే 0.98శాతంగా మాత్రమే ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అయినా కూడా అన్ని రాష్ట్రాలుకేంద్రపాలితప్రాంతాలను అప్రమత్తంచేసామని, కేసులు ఎక్కువగా ఉన్న ఐదారు రాష్ట్రాల్లో మరిన్న జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.

దేశంలో ప్రస్తుతం కరోనా కేసులు 4.46 కోట్లుగా ఉన్నాయి. క్రియాశీలకేసులు మొత్తం వైరస్‌కేసుల్లో 0.02శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.79శాతంగా ఉంది. ఇప్పటివరకూ 92.05 కోట్లమందికి పరీక్షలునిర్వహించామని, 1,03,831 మందికి గత 24 గంటల్లోనే పరీక్షలుచేసినట్లు అధికారులు నివేదికలు ఇచ్చారు. అలాగే 220.65 కోట్ల వ్యాక్సిన్‌డోసులు వేసినట్లు కూడా వివరించారు. ప్రస్తుతం వాతావరణపరిస్థితుల దృష్ట్యా వచ్చే మార్పులతోకూడా కేసులుపెరుగుతున్నాయని, ప్రత్యేకించి ఇన్‌ఫ్లుయేంజాపై రాష్ట్రాలను అప్రమత్తంచేస్తున్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు మోడీకి వివరించారు. సమీక్షలో వైద్యఆరోగ్యశాఖ మంత్రిమన్సుక్ మాండవీయ, ప్రిన్సిపల్ కార్యదర్శి రాజేష్‌భూషణ్, ఐసిఎంఆర్, ఇన్సాకాగ్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే దేశంలోని ఆరు రాష్ట్రాల్లో కేసుల ఉధృతిపై కేంద్ర ఆరోగ్యశాఖ లేఖలు రాసింది. తక్షణ కార్యాచరణ అమలుచేయాలని వైరస్ కట్టడి సన్నద్ధతను పెంచుకోవాలనిసూచించింది.

# బాహుబలి బడ్జెట్

భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి రోజువారీగా సమర్పిస్తున్న కానుకల రూపంలో చేకూరే విలువైన ఆభరణాలు, నగదు లెక్కింపు ఏటా వెయ్యికోట్ల రూపాయల నుంచి 1200కోట్లల్లోనే ఉంటుంది. ఇలా హుండీ తరువాత బ్యాంకుల్లో డిపాజిట్లుపై వడ్డీ రూపంలో వచ్చే ఆదాయం, గదుల అద్దెలు, కల్యాణమండపాలు, దుకాణాల అద్దె తదితర వాటి ఆదాయం ఆధారపడి వార్షిక పద్దును రూపొందిస్తున్నారు. గత పదిసంవత్సరాల టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలు పరిశీలిస్తే కలియుగదేవుని ఆదాయం అంతకంతకూ రెట్టింపవుతూ వస్తోంది. 2012-13 సంవత్సరానికి సంబంధించి టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలు 2,010.01కోట్ల రూపాయలు అంచనాతో రూపొందించారు. ఇందులో హుండీ కానుకల ద్వారా 808కోట్ల రూపాయలు ఆదాయం అంచనా వేయగ అందుకు భిన్నంగా అంచనాలు రెట్టింపై 859కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. అంచనాలకు మించి అధిక ఆదాయం చేకూరడంతో ఆ ఏడాది సవరించిన వార్షిక బడ్జెట్ 2,160.97కోట్ల రూపాయలు సమకూరింది. 2013-14 వార్షిక బడ్జెట్‌ను 2,248.05కోట్ల రూపాయలు అంచనాలతో రూపొందించారు. అయితే ఆ ఏడాది హుండీ ఆదాయం అంచనాలకంటే తగ్గింది. 832.50కోట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. బ్యాంకుల్లో డిపాజిట్లు ద్వారా వడ్డీరేటు పెరిగి అంచనా 555.20కోట్లు రూపాయలు ఉంటే అధిగమించి 588.50కోట్లు చేకూరింది. దీంతో 2013-14 సవరించిన బడ్జెట్‌తో 2,253.52 కోట్లు ఆదాయం లభించింది. 2014-15 వార్షిక పద్దును 2,401.70కోట్లు రూపాయల అంచనాతో రూపొందించారు. ఆ ఏడాది ఇంచుమించు కొంత అధిక మొత్తంలో ఆదాయం చేకూరింది. ఇక 2015-16 వార్షిక బడ్జెట్‌ను 2,530.10కోట్ల రూపాయల అంచనాతో రూపొందించారు. ఇందులో హుండీ ద్వారా 905కోట్ల రూపాయలు, వడ్డీల రూపంలో 744.91కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేయగా ఊహించినదానికంటే రెట్టింపుగా హుండీ కానుకల ద్వారా 1010కోట్లురూపాయలు, వడ్డీల రూపంలో 768.04కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. సవరించిన బడ్జెట్‌తో ఆ ఏడాది 2,621.49కోట్ల రూపాయలు వార్షిక ఆదాయం టిటిడికి సమకూరింది. 2016-17 వార్షిక బడ్జెట్‌ను 2,678.07కోట్లు రూపాయల అంచనాతో అప్పటి టిటిడి పాలకమండలి, అధికారులు రూపొందించారు. ఇందులో 1,010కోట్లు రూపాయలు హుండీ కానుకలుద్వారా, 778.93కోట్లు వడ్డీరూపంలో సమకూరుతుందని పద్దు తయారు చేశారు. అయితే అప్పట్లోకూడా భక్తులు గణనీయంగా పెరగడం, హుండీ కానుకల రూపంలో 1,110కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. దర్శనాల టిక్కెట్లు విక్రయాల ద్వారా 56లక్షలు రూపాయలు అదనంగా చేకూరింది. దీంతో ఆ ఏడాదికి సంబంధించి సవరించిన వార్షిక బడ్జెట్‌తో 2,812.60కోట్లు లభించింది. ఇక 2017-18 ఏడాదికి సంబంధించి 2,858.48కోట్ల రూపాయల పద్దు అంచనాలతో ఆమోదించగా, ఒక్క హుండీ ద్వారానే 1,110కోట్లు రూపాయలు, వడ్డీరూపంలో 807.72కోట్లు ఆదాయం లభిస్తుందని పద్దు తయారుచేశారు. దీంతో 2018-19 వార్షిక బడ్జెట్‌లో 3,034.04కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. అయితే హుండీ కానుకలు అంచనాకంటే 46కోట్లు రూపాయలు, వడ్డీరూపంలో 54కోట్ల రూపాయలు అధికంగా ఆదాయం లభించింది. ఇక 2019-20 వార్షిక పద్దును 3,116.25కోట్ల రూపాయల అంచనాతో రూపొందించారు. ఈ బడ్జెట్‌లో 1,231కోట్ల రూపాయలు ఒక్క హుండీద్వారానే ఆదాయం గడించవచ్చని అంచనా. ఆ తరువాత టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలను కరోనా మహమ్మారి ప్రభావం తారుమారుచేసింది. పూర్తిగా రెండేళ్ళు వెంకన్న ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపింది. 2020-21 వార్షిక బడ్జెట్‌ను 2,653.67కోట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. హుండీ కానుకల ఆదాయం 400కోట్ల రూపాయలపైగానే గణనీయంగా తగ్గింది. 2021-22 వార్షిక పద్దును 2,937.82కోట్ల రూపాయల పద్దుతో ఆమోదించగా కేవలం హుండీ కానుకల ఆదాయం 1,131కోట్ల రూపాయలు రావచ్చని అంచనా వేశారు. అయితే 933కోట్ల రూపాయలకే పరిమితమైంది. సుమారుగా వందకోట్ల రూపాయలు తగ్గింది. 2022-23 వార్షిక బడ్జెట్‌ను 3,096.40కోట్ల రూపాయలు అంచనాతో పద్దురూపొందించగా, ఇందులో కానుకల రూపంలో హుండీ ద్వారా వెయ్యికోట్లు ,వడ్డీల రూపంలో 668.51కోట్లు అంచనా వేశారు. అయితే కరోనా పూర్తిగానిర్వీర్యం కావడంతో పెరిగిన భక్తుల సంఖ్యకు తగ్గట్లు హుండీ కానుకల ఆదాయం, వడ్డీల రూపంలో ఆదాయం భారీగా సమకూరింది. దీంతో గత ఏడాది వార్షిక బడ్జెట్ సవరింపులతో 4,385కోట్లు రూపాయలు అధికంగా ఆదాయం లభించింది. ఇందులో హుండీ కానుకలు 600కోట్లు రూపాయలు అంచనాలకు అధికంగా చేకూరడంతో వడ్డీకాసుల వెంకన్న ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా నిలిచిపోయాడు. ఇక 2023-24 వార్షిక పద్దు అంచనాలను 4,411.68కోట్లరూపాయలతో ఆమోదించారు. ఈ అంచనాలను అధిగమించే సూచనలు లేకపోలేదనేది టిటిడి వర్గాల అభిప్రాయం.

# ఒకరు మృతి

మృతిడి తండ్రి నాగేశ్వరరావు పిర్యాదు మేరకు హత్య మరియ ఎస్‌సి, ఎస్‌టి అత్యచారాల నిరోధక చట్టంలోని వివిద సెక్షన్‌ల క్రింద దాడిచేసిన మద్దాయిలపై కేసు నమెదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్‌పి తెలిపారు. తుని ఏరియ హస్పిటల్‌లొ గాయపడి చికిత్స పోందుతున్న బాధితులతొ మాట్లాడి వారికి దైర్యంచెప్పి,ప్రభుత్వం పోలిసులు అండగా ఉంటుందని, సంఘటనకు భాద్యలైన ముద్యాయిలపై కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని, భాదితులకు భరోసాకల్పించారు. శృంగవృక్షం గ్రామాన్ని సందర్శించి,ఘటన జరిగినస్థలాన్ని సందర్శించి,బాదిత కుటుంబాలని పరామర్శించి, వారికి దైర్యంచెప్పారు. దాడి చేసిన వారిని త్వరలోనే పట్టుకుంటామాన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌పి (అడ్మిన్) పి.శ్రీనివాస్, ఎస్‌బి డిఎస్‌పి ఎం.అంబికాప్రసాద్,ఎస్సి ఎస్టిసెల్ డిఎస్‌పి బి అప్పారావు, తదితరులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

**23-3-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తె ఉత్తరాభాద్ర
విదియ రా.08-18; రేవతి సా.04-02
వర్జ్యం లేదు
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ఖర్చులు అధికం. అనుకున్న పనులు కాకపోవచ్చు. ఓర్పు అవసరం.

**మిథునం:** వృత్తి రంగంలో వున్నవారికి బాగుంటుంది. అధికారులను కలుస్తారు.

**కర్కాటకం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగులకు లాభదాయకంగా ఉంటుంది.

**సింహం:** గృహ లాభం. శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు.

**కన్య:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**తుల:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. సామాన్యంగా ఉంటుంది.

**మకరం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉన్నత పదవి లభిస్తుంది.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శివయ్య సన్నిధిలో ఉగాది సంబరాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కలశ పూజ నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,మార్చి 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో తెలుగుసంవత్సరాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పూల సొబగులు, విద్యుత్ దీపాలంకరణలతో ఆలయం దేదీప్యమానంగా మారింది. బెంగుళూరుకు చెందిన ప్రత్యేక పూల డెకరేషన్ కళాకారులచే ఆలయంలో ఏర్పాట్లు చేశారు. గత మూడేళ్ళుగా దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి స్వస్తి చెప్పారు. ఆలయాల్లో తెలుగుసంవత్సరాదిని ఘనంగా నిర్వహించాలని సంప్రదాయ కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఇఓ వికె సాగర్‌బాబుస్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ప్రత్యేక శ్రద్ధ వహించారు. తెలుగుసంవత్సరాది సందర్భంగా నాలుగుమాడావీధులతో పాటు అనుబంధ ఆలయాల్ని చక్కగా ముస్తాబు చేశారు. నాలుగు మాడావీధుల్లో తెలుగుతనం ఉట్టిపడే విధంగా నిత్యకళ్యాణం పచ్చతోరణంలా తీర్చి దిద్దారు. వీధుల్లో మామిడి తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసారు. తెలుగుతనాన్ని ఉట్టిపడే విధంగా తీర్చి దిద్దారు. ఆలయంలోని బిక్షాల గాలిగోపురం, శివయ్యగోపురం,స్థుపద మండపం, దక్షిణ గోపురం, కంచుగడప వద్ద ప్రత్యేక ఏర్పాట్లు ముస్తాబులు చేపట్టారు. ఊరంతా మామిడి తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసి తెలుగు సంవత్సరాది సంబరాలకు సంబంధించి చాటి చెప్పారు. ఇక గోపురాలపై విద్యుత్ దీపాలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా మారింది.


**ఆలయంలో పూజలు,అభిషేకాలు:**

యుగాది సందర్భంగా ఆలయంలో వేకువ జాము నుంచే సందడి చోటు చేసుకుంది. స్వామి వారి గర్భాలయం ఎదురుగా బంగారు ధ్వజస్థంభం ఆలయం వద్ద ప్రత్యేకంగా కలశం ఏర్పాటు చేసి పూజలు జరిపించారు. ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ సూచన మేరకు అలంకార గురుకుల్ రాజేష్, వరదా గురుకుల్ పర్యవేక్షణలో వేదపండితులు ఆర్చకులు పూజా కార్యక్రమాల్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో స్వామి అమ్మవార్లను సింహాసనం వాహనంలో ప్రతిష్టించి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. కన్నుల పండువగా సాగిన అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన భక్తులు కూడా అభిషేక సేవల్లో పాల్గొన్నారు.

తెలుగుసంవత్సరాది సంద ర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేసిన అధికారులు వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనం ఏర్పాటుచేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద యుగాదిపచ్చడి పంపిణిని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్ని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. ఇక సాయంత్రం స్వామి సన్నిధి వద్ద 'పంచాంగ శ్రవణం' కార్యక్రమా లను మారుతీ ప్రసాద్ శర్మ పఠించి వినిపించారు. ఈ కార్య క్రమాల్లో ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబు, ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తది తరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఉదయం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు,వారి తనయ బియ్యపు పవిత్రారెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీని వాసులు, సభ్యులు, పాల్గొన్నారు.ఏర్పాట్లను ఆలయ ఏసి ఎన్ మల్లి కార్జున ప్రసాద్,ఎఇఓ సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం, వెంకటముని, హరి యాదవ్, పిఆర్ఓ శ్రీనాధ్ పర్యవేక్షించారు.

# ఒకేచోట ఉష్ణకవచంలో 36 ఉపగ్రహాలు



హీట్‌షీల్డ్‌లో ఉపగ్రహాలను అమర్చిన శాస్త్రవేత్తలు

## ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగానికి నేడు లాంచ్ రిహార్సల్స్

## 26న షార్ నుంచి ప్రయోగానికి సిద్ధం

**శ్రీహరికోట (తడ), మార్చి 22 ప్రభాతవార్త:** భారత బాహుబలి రాకెట్ 36 ఉపగ్రహాలతో నింగికి చేరుకోవడానికి ఇస్రో శాస్త్రవేత్తలు అంతా సిద్ధం చేశారు. ఈ నెల 26న ఉదయం 9 గంటలకు షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. భూమికి 600 కిలోమీటర్ల దూరంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో యూకేకి చెందిన 36 ఉపగ్రహాల శ్రేణిని రాకెట్ విడిచిపెట్టేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేశారు. అమెరికాకు చెందిన వన్‌వెబ్ సంస్థ 582 ఉపగ్రహాలను అంతరిక్షంలోని వివిధ కక్ష్యలలో ప్రవేశపెట్టి ప్రపంచంలోని పలు దేశాలకు ఇంటర్నెట్ సేవలు అందించనుంది. ఇందులో భాగంగా మన దేశానికి చెందిన ఎన్ఎస్ఐఎల్‌తో ఒప్పందం కుదుర్చుకొని 72 ఉపగ్రహాలను ఇస్రో ద్వారా ప్రయోగించు కోవడానికి ఏర్పాట్లు చేసుకుంది. ఇందులో భాగంగా తొలి 36 ఉపగ్రహాలను గత ఏడాది అక్టోబర్ 23న ప్రయోగించగా, మరో 36 ఉపగ్రహాలను ఈ నెల 26న ప్రయోగిస్తున్నారు. యూకే ఈ ఒప్పందం కారణంగా ప్రపంచంలో వివిధ దేశాల అవసరాలు తీర్చడం, తద్వారా వాణిజ్య లాభాలను మెరుగుపరచు కోవడం లక్ష్యంగా పనిచేస్తోంది. ఆ దేశానికి చెందిన వన్‌వెబ్ సంస్థ ఇందులో ప్రధాన భాగస్వామి. దీనికి మన దేశానికి చెందిన కొన్ని సంస్థలు కూడా భాగస్వాములై ఉన్నాయి. భారతదేశంలో ఇటీవల రాకెట్ విజ్ఞానం అభివృద్ధి చెందడం, 5వేల కిలోల కన్నా ఎక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి పంపించుకునే సామర్థ్యం కలిగిన రాకెట్లు ఇక్కడ తయారవుతుండటం వల్ల వన్‌వెబ్ వంటి అతిపెద్ద సంస్థలు కూడా ఇస్రో వైపు మొగ్గుతున్నాయి. 72 ఉపగ్రహాల ప్రయోగానికి రూ.వెయ్యి కోట్లు ఇప్పటికే ఒప్పందం పూర్తి చేసుకున్న కారణంగా ప్రస్తుత రాకెట్ ప్రయోగం విజయవంతమైతే మరిన్ని ఉపగ్రహాలను కూడా ఇక్కడి నుంచి ప్రయోగించుకోవచ్చని స్పష్టమవుతోంది. ఇదిలావుంటే శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో వన్‌వెబ్ నిర్వాహకులు ఇస్రో శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లు చేస్తుండగా రాకెట్ ప్రయోగానికి 24 గంటల ముందు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. ఆలోగానే ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ స్వయంగా షార్‌కు వచ్చి రాకెట్ ప్రయోగాన్ని స్వయంగా వీక్షించనున్నారు.

# పదవులకే వన్నెతెచ్చిన మహనీయుడు స్వర్గీయ గొట్టిపాటి

## ఘనంగా గొట్టిపాటి 26 వ వర్థంతి కార్యక్రమాలు



**అద్దంకి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:** కొందరికి పదవులు అలంకారమవుతాయి.. కాని స్వర్గీయ మాజీ మంత్రి గొట్టిపాటి హను మంతరావు తన పదవులకే వన్నె తెచ్చిన మహనీయుడని వక్తలు కొనియాడారు. దివంగత గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్దంతి కార్యక్రమాలను బుధవారం గొట్టిపాటి స్వగ్రామమైన యద్దనపూడి, నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవలలో ఘనంగా నిర్వహించారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌తో పాటు హనుమంతరావు సోదరులు వెంకట సుబ్బయ్య, రాంబాబు, కమల కిషోర్(బాబి), గొట్టిపాటి భరత్‌లు వారి స్వగ్రామమైన యద్దన పూడిలోని వారి పొలంలోని దివంగత మాజీ మంత్రి తన పెదనాన్న గొట్టిపాటి హనుమంతరావుతోపాటు అక్కడే ఉన్న తన తండ్రి దివంగత గొట్టిపాటి శేషగిరిరావుల సమాదులకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం గ్రామంలోని గొట్టిపాటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జె.పంగులూరు, కొరిశపాడు మండలాల టీడీపీ నాయకులు రావూరిరమేష్, జాగర్లమూడిజయకృష్ణ, పంగులూరు మాజీ జడ్పీటీసీ కర్రి సుబ్బారావు, గొట్టిపాటి చౌదరి బాబు, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సమదేవుడు, గురబాబు, పంతులు శ్రీను, చెన్నుపాటి హరిబాబు, ఉన్నం రవి గొట్టిపాటి అభిమా నులు పాల్గొన్నారు.

**అద్దంకిలో....**

అద్దంకి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సర్గీయ గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో గొట్టిపాటి హనుమంతరావు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పిం చారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ దివంగత గొట్టిపాటి హనుమం తరావు ఆమాన్య రైతు కుటుంబంలో జన్మించి మార్టూరు భూ తనకా బ్యాంకు చైర్మన్‌గా, సంతమాగులూరు సమితి అధ్యక్షులుగా, శాసనసభ్యులుగా, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్‌గా, రాష్ట్ర పౌరసరఫ రాల శాఖా మాత్యులుగా పనిచేసి ఆయా పదవులకే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత గొట్టిపాటిదన్నారు. ఆయన స్ఫూర్తిగా పనిచేస్తున్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు అందరం అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు.

**సంతమాగులూరులో...**

దివంగత మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్ధంతి కార్యక్రమాలు సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం కూడలి లలో మండల తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూడలిలోని హనుమంతరావు కాంశ్య విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దివంగతనేత హనుమంతరావు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అవినీతి మచ్చ ఎరుగని మహానాయకుడు దివంగత గొట్టిపాటి హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి అల్పాహారం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, వినుకొండ నియోజకవర్గ పార్టీ పరిశీలకుగు దూపాటి ఏసోబు, తెలుగు రైతు నాయకులు తేలప్రోలు రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గాడిపర్తి వెంకట్రావు, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, బండివారిపాలెం మాజీ సర్పంచ్ పసుపులేటి కోటేశ్వరరావు, మురళి, కొప్పాక కొండలు, కొణికి శ్రీనివాస రావు, కామాను శ్రీనివాసరావు, అద్దంకి వెంకటేశ్వర్లు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

**బల్లికురవలో...**

సర్గీయ గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్దంతి కార్యక్రమాన్ని మండల కేంద్రమైన బల్లికురవ కూడలిలలో ఘనంగా జరిపారు. కూడలిలోని దివంగత గొట్టిపాటి హనుమంతరావు, దివంగత ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలకు టీడీపీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, టిడిపి కార్యకర్తలు, గొట్టిపాటి అభిమా నులు పాల్గొన్నారు.



శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం

# వేడుకగా ఉగాది ఆస్థానం

## నూతన పట్టువస్త్రాల్లో మెరిసిన వైకుంఠవాసుడు

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం 'శోభకృత్' నామ ఉగాది పర్వ దినం ఆస్థానం బుధవారం ఉదయం కలియుగ వైకుంఠవాసుడు ఆలయంలో వేడుకగా జరిగింది. ఉదయం శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి వారికి, విశ్వక్సేనులకు విశేష సమర్పణ చేశారు. విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగిం పుగా ఆలయంలోనికి ప్రవేశించారు. ఉత్స వర్లను బంగారువాకిలిలో గరుడాళ్వార్‌కు అభి ముఖంగా సర్వభూపాల వాహనంపై వేంచేపు చేశారు. మరో పీఠంపై సర్వసై నాధ్యక్షు డు విశ్వక్సేనులను వేంచేపు చేశారు. అనంతరం మూల విరాట్టు వెంకన్న కు, ఉత్సవమూర్తు లకు నూతన వస్త్రాలను ధరింప జే శారు. పంచాం గశ్రవణం జరి గింది. ఉగాది ఆస్థానం ముగి సింది. ఈ కార్య క్రమంలో పెద్ద జీ యర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి , టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బా రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదా భార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ ప్రధాన అర్చ కుడు వేణు గోపాల దీక్షిత ులు, ఎస్ఇ 2 జగదీ శ్వర్‌రెడ్డి అర్చ కు లు పాల్గొ న్నారు.

**ఆకట్టుకున్న ఫల పుష్ప ఆకృతులు:**

ఉగాది పర్వదినం సంద ర్భంగా ఆలయం వెలుపల ముందుభాగంలో, వాహన మండ పానికి చేరువలో టిటిడి ఉద్యానవన విభాగం ఏర్పాటుచేసిన ఫల, పుష్ప ఆకృతులు భక్తులను ఆకట్టుకున్నాయి, దశావ తారాలు, కొబ్బరిపూలతో అలంకరణలు, పద్మావతి శ్రీనివాసుల కల్యాణఘట్టం, లక్ష్మీదేవితో శ్రీనివా సులు, పౌరాణిక ఘట్టాలుఅద్భుతంగా తీర్చిదిద్దారు.

# రెండు లారీలు ఢీ

## డ్రైవర్, క్లీనర్ మృతి

**కోవూరు(నెల్లూరు), మార్చి22 ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు జాతీయ రహదారిపై బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చెన్నై నుంచి కార్టూన్స్ బాక్స్‌లతో బయలుదేరిన టీఎన్ 88 ఏ 3483 అనే నెంబర్ గల లారీ కావలి వైపు ప్రయాణిస్తుండగా అదే మార్గంలో చెన్నై నుంచి విజయవాడ వైపు ఐరన్ ఫ్రేమ్స్‌తో వెళ్తున్న కేఏ 01 ఏఎన్ 8849 అనే నెంబర్ గల ట్రాలీ రహదారిపై స్లో కావడంతో వెనుక నుంచి వస్తున్న కార్టూన్ లోడు లారీ వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో లరీ డ్రైవర్ రాజీవ్, క్లీనర్ శివకుమార్‌లు లారీలోనే ఇరుక్కుని ప్రాణాలు కోల్పోయారు. సమాచారం తెలుసుకున్న కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఎస్సై డి. వెంకటేశ్వరరావులు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు.లారీలో ఇరుక్కున్న రెండు మృతదేహాలను తీసేందుకు దాదాపు గంట పాటు పోలీసులు శ్రమించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# వడ్డీల రూపంలో పెరిగిన వెంకన్న ఆదాయం!

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకల రూపంలో సమర్పిస్తున్న హుండీ ఆదాయం, ఆ ఆదాయం బ్యాంకుల్లో డిపాజిట్ల ద్వారా సమకూరే వడ్డీలతో కలిపి స్వామివారి ఆదాయం గణనీయంగా రెట్టింపయ్యింది. తాజాగా 2023-24 వార్షిక బడ్జెట్ ఆమోదించిన వివరాలను బుధవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ,జెఇఒ సదాభార్గవితో కలసి మీడియాకు వెల్లడించారు. కోవిడ్‌కు ముందు ఏడాదికి 1,200కోట్లు రూపాయలు కానుకలుద్వారా లభించగా గత ఏడాది అనూహ్యంగా 1,500కోట్లు రూపాయలు చేకూరింది. బ్యాంకుల్లో ఉన్న టిటిడి డిపాజిట్లపై కూడా వడ్డీరేట్లు పెరిగాయి. టిటిడి చరిత్రలోనే తొలిసారిగా 4,411.68కోట్ల రూపాయల భారీ అంచనాలతో రికార్డుస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ పద్దులో రోజువారీగా హుండీకానుకల ద్వారానే దాదాపు 1,591 కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని అంచనావేశారు. ఇక వడ్డీరూపంలో వెయ్యికోట్లు రూపాయలు వరకు ఉంటుంది. ఈ బడ్జెట్ అంచనాలతో టిటిడిలో శ్రీలక్ష్మీశ్రీనివాస మాన్‌పవర్ సొసైటీ క్రింద సేవలందిస్తున్న ఉద్యోగులకు వేతనా లకు 1,532కోట్ల రూపాయలు వ్యయం చేస్తారు. స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో వసతుల కల్పన, వైద్యం,విద్యకు,ఇంజనీరింగ్ పనులకు,ధర్మప్రచారానికి నిధులు కేటాయించారు. తిరుపతిలో నిర్మాణమవుతున్న శ్రీనివాససేతుకు నిధులు విడుదలచేశారు. తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీనివాససేతు ఏప్రిల్ ఆఖరుకు పూర్తిచేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో ప్రారంభిస్తామన్నారు. అలిపిరి నుంచి వకుళ మాత ఆలయానికి రోడ్డు నిర్మాణానికి మంజూరు తెలిపారు. వేసవిలో రానున్న ఏప్రిల్,మే,జూన్ నెలలో భక్తుల రద్దీపెరిగే అవకాశం ఉన్నందున సామాన్యభక్తుల దర్శనాలకు ప్రాధాన్యతనిస్తామన్నారు. విఐపిల సిఫార్సులేఖలు బాగా తగ్గించాలని కోరారు. శ్రీవాణి టిక్కెట్లు కూడా 500కి తగ్గిస్తామన్నారు. విఐపిలు స్వయంగావస్తే దర్శనాలను కల్పిస్తామని, ప్రజాప్రతినిధులు కూడా సిఫార్సు లేఖలు తగ్గించాలని కోరారు.

## రానున్న మూడునెలలు సిఫార్సు లేఖలు తగ్గించండి: ఛైర్మన్

**-రూ.5.25కోట్లతో అదనపు లడ్డూకౌంటర్లు:**

తిరుమలలో భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూప్రసాదాల అదనపు కౌంటర్లు ఏర్పాటు అవసరమని గుర్తించామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎస్‌జిఎస్ ఆర్ట్సు కళాశాల ఎడమవైపు మూడో అంతస్తు నిర్మాణం, ల్యాబ్ ఆధునీ కరణ,గ్రంధాలయం, ఇండోర్ గేమ్స్ భవనాల నిర్మాణానికి 4.71కోట్లు ఖరారు చేశారు. ఏప్రిల్ 5వతేదీ కడప జిల్లా ఒంటిమిట్ట కోదండ రామాలయంలో కోదండరామ కల్యాణోత్సవం సందర్భంగ ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాలతలంబ్రాలు సమర్పిస్తారన్నారు. సామాన్యభక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు ప్రాధాన్యతనిస్తామని సుబ్బారెడ్డి తెలిపారు.

# కన్నుల పండువగా మల్లన్న రథోత్సవం



ఆలయ పురవీదుల్లో ఊరేగిన రథోత్సవం

## రమావాణీసేవిత రాజరాజేశ్వరి అలంకారం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి22,ప్రభాతవార్త:** శ్రీగిరిక్షేత్రంలో ఉగాది మహోత్సవముల సంద ర్భంగా నాల్గవవరోజైన బుధవారంనాడు శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు జరిపించబడ్డాయి.ఆ తరువాత ఉదయం గం.8.00 నుండి స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్టానాలు రుద్ర హోమం నిర్వహించబడ్డాయి.అదే విధంగా ఉదయం 9.00గంటల నుండి అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడ్డాయి.ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది. కాగా సాయంత్రం 5.30గంటలకు సాయంకాల పూజలు, జపానుష్టానములు జరిపించబడ్డాయి.

**కన్నుల పండువగా మల్లన్న రథోత్సవం**

ఉగాదిమహోత్సవాలలో భాగంగా బుదువారం సాయంకాలం రథోత్సవంలో సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా రథాంగపూజ, రథాంగహోమం,రథాంగబలి,కార్యక్రమాలు జరిపించబడ్డాయి. రథాంగబలిలో వసంతంతో నింపిన గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నరాశి)సాత్వికబలిగా సమర్పించబడ్డాయి. తరు వాత శ్రీస్వామిఅమ్మవార్ల రథంపైకి వేంచేబు చేయించి రథోత్సవం జరిపించబడింది.ఈ రథో త్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతా యని, కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడు తోంది. కాగా రథోత్సవం సందర్భంగా రథానికి విశేషంగా పుష్పాలంకరణ చేయడం జరిగింది. రథోత్సవంలో కోలాటం, చెక్కభజన, జానపద పగటి వేశాల ప్రదర్శన,కేరళ కథాకేళి,తప్పెట చిందు,కర్ణాటక జాంజ్, వీరగాసీ, కొమ్ము వాయిద్యం, కన్నడ జానపదడోలు, నందికోలు సేవ, మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

**రమావాణీసేవిత రాజరాజేశ్వరీ అలంకారం**

ఉగాది ఉత్సవాలల్లో చేయబడే శ్రీఅమ్మవారి అలంకారంలో భాగంగా బుదువారంనాడు అమ్మవారి ఉత్సవమూర్తికి రమావాణీ సేవిత రాజరాజేశ్వరీ అలంకారం,అలంకారమూర్తికి విశేషపూజలు జరిపించబడ్డాయి.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి పాశం, అంకుశం, పద్మం, చెరుకుగడను ధరించి దర్శనం ఇచ్చారు.ఈ దేవిని దర్శించడం వలన కోరికలు నెరవేరుతాయని, సమస్యలన్నీ తొలగిపోతాయని చెప్పబడుతోంది.

**AP CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Centre, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
NIT No.12/EE/2023/MAU61-USIOHB(OTH)/5/2023-HB Dated: 20.03.2023
**E PROCUREMENT TENDER NOTICE**
Name of Work : "Overhauling, Servicing and Testing to the LT ACB (make: L&T Omega/Schneider) and 33 KV VCB (make: ABB) Switchgear Protection Equipments associated with Panels installed at the Buildings-1 to 6 and Electrical Substations-1&2, AP Secretariat, IGC, Velagapudi. **Estimate cost: Rs. 6,36,610/-**. The bid can be downloaded on AP e-procurement portal from **23.03.2023 to 10.04.2023 up to 14.00 Hrs.** Due date for submission of Bid **10.04.2023 up to 15.00 Hrs,** Technical bid opening **10.04.2023 @16.00 Hrs.** For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA

Azadi Ka Amrit Mahotsav
पावरग्रिड POWERGRID
G20

1. "సదరన్ రీజియన్‌లో సెంట్రల్ సెక్టార్ సబ్ స్టేషన్స్ మరియు జనరేటింగ్ స్టేషన్స్ కొరకు ఫైబర్ ఆప్టిక్ కమ్యూనికేషన్ సిస్టమ్" క్రింద అసెట్-I: ఎలహంక-తుంకూర్ (73.412 కి.మీ) అసోసియేటెడ్ కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్స్‌తోసహా OPGW కమ్యూనికేషన్ లింక్ మరియు అసెట్-II: NCTPS (TNEB)-తొండియార్‌పేట (TNEB) (17.893 కి.మీ) అసోసియేటెడ్ కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్స్‌తోసహా OPGW కమ్యూనికేషన్ లింక్ కొరకు DOCO నుండి 31.03.2024 వరకు ట్రాన్స్‌మిషన్ టారిఫ్ నిర్ధారణకు CERC (కండక్ట్ ఆఫ్ బిజినెస్) రెగ్యులేషన్స్ 1999 యొక్క రెగ్యులేషన్-86 మరియు CERC (టారిఫ్ నియమ మరియు నిబంధనలు) రెగ్యులేషన్స్ 2019 క్రింద ఆమోదం.
2. పైన పేర్కొన్న ట్రాన్స్‌మిషన్ విధానంవల్ల లబ్ధిదారులు: (a) TANGEDCO (b) చాముండేశ్వరీ విద్యుత్ సరఫరా కార్పోరేషన్ లిమిటెడ్ (c) KSEBL (d) గోవా విద్యుత్ విభాగం (e) పుదుచ్చేరి యొక్క విద్యుత్ విభాగం (f) APEPDCL (g) APSPDCL (h) TSNPDCL (i) TSSPDCL (j) BESCOM (k) GESCOM (l) HESCOM (m) MESCOM (n)TANTRANSCO

టారిఫ్ వివరాలు:

| అసెట్ యొక్క పేరు | అసెట్-1 | అసెట్-2 |
| --- | --- | --- |
| షెడ్యూల్ DOCO (FR) | 28.11.2014 | |
| DOCO | 22.04.2020 (వాస్తవమైనది) | 30.06.2023 (ఊహించునది) |
| పూర్తిచేయు అంచనా ధర (రూ.లక్షలలో) | 537.79 | 84.40 |
| 2019-24 కాలానికి టారిఫ్ (రూ.లక్షలలో) | | |
| 2019-20 | 0.00 | 0.00 |
| 2020-21 | 97.41 | 0.00 |
| 2021-22 | 101.54 | 0.00 |
| 2022-23 | 98.93 | 0.00 |
| 2023-24 | 96.33 | 12.51 |

4. టారిఫ్‌ను నిశ్చయించుటకుగాను దరఖాస్తు ప్రతిని దరఖాస్తుదారు **www.powergrid.in** వద్ద పరిశీలించుటకుగాను పోస్టు చేయబడినది.
5. టారిఫ్ ప్రతిపాదనల నిశ్చయంపై లబ్ధిదారుడితో పాటుగా ఏదేని వ్యక్తికి ఒకవేళ ఏవేని సలహాలు మరియు అభ్యంతరములు ఉన్నట్లయితే సెక్రెటరీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, 3 & 4వ అంతస్తు, చంద్రలోక్ బిల్డింగ్, జన్‌పథ్, న్యూఢిల్లీ-110001 (లేదా కమిషన్ యొక్క కార్యాలయము ఎక్కడైనా ఉన్నట్లయితే) వారికి దరఖాస్తుదారు చిరునామా లేదా దాని యొక్క కార్పొరేట్ కార్యాలయ చిరునామాను పేర్కొంటూ ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపుగా పంపవలెను.

ప్రదేశం: గుర్‌గావ్
తేది: 20.03.2023
సం/-
చీఫ్ GM (కమర్షియల్)

PG/CC/NOTICE-54/Advt-85/2022-23/BASIC4

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
కార్పొరేట్ కార్యాలయం: "సౌధామిని", ప్లాట్ నం.2, సెక్టార్-29, గుర్‌గావ్, హర్యానా-122001
రిజిస్టర్డ్ కార్యాలయం: B-9, కుతబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, కట్వారియా సరాయ్, న్యూఢిల్లీ-110016
వెబ్‌సైట్: www.powergrid.in, CIN: L40101DL1989GO1038121
మహారత్న, PSU

వార్త

ప్రారంభంలో ప్రతీకారం తృప్తిగా, తీయగా ఉంటుంది. ముందుకెళ్లే కొద్దీ అది వగరుగా, చేదుగా విషతుల్యమవుతుంది.

-మిల్టన్

# మద్యాన్ని అరికట్టే మార్గమే లేదా?

ధర్మాధర్మాలు తెలియనివి కావు. ఒకటి వంటపట్టడం లేదు, మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్టుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ఎన్ని లక్షల కుటుంబాలు ఈ మద్యం రక్కసికోరల్లో చిక్కుకుని చితికి పోతున్నాయో పాలకులకు తెలియంది కాదు. అయినా పాలకులు ఈ వ్యాపారాలను వదలిపెట్టలేకపోతున్నారు. ఈపార్టీ ఆపార్టీ అని కాదు ఏ పార్టీ అధికారంలోకి వచ్చి నా ఈ మద్యం వ్యాపారం ఆగడం లేదు. అంతకంతకూ పెరిగిపోతున్న మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలుఘోరాలకు ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు మద్యమే ప్రధాన కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవజాతిని పట్టిపీడిస్తున్న రక్కసిని పారద్రోలేందుకు గతంలో కూడా ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. జాతికి మహాత్ముడు అందించిన అమృత సందేశం ఈ మహ్మామారిని కూకటివేళ్లతో పెకిలించివేయాలనేదే. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా మహాత్ముని వర్ధంతి ఎంతో అట్టహాసంగా చేసుకునే పాలకులు మద్యాన్ని ప్రోత్సహించి పోషిస్తున్నారంటే ఏమనుకోవాలి? సంపాదనకు ఎన్నో మార్గాలుంటాయి. వ్యక్తులకు కానీ, సంస్థలకు కానీ అందులోనూ ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలకు మరింత కీలకబాధ్యత ఉంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం ఆరోగ్యం కోసం అభ్యున్నతి కోసం వేలాదికోట్ల రూపాయలు డబ్బు ఖర్చుపెడుతూ మరోపక్క మద్యం సేవించి ఆరోగ్యం పాడు చేసుకునే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి? ఇదంతా ఒక ఎత్తు అయితే మద్యం మత్తులో జరుగుతున్న నేరాలు ఘోరాలు అన్నీ ఇన్నీ కావు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతం పైగా మద్యం మత్తులో ఉన్న వారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కానీ, ఆ తర్వాత హైదరాబాద్ శివార్లో జరిగిన దిశ అత్యాచార, హత్యకేసులో కానీ నిందితులు మత్తులో తూలుతున్నవారే. మొన్న హైదరాబాద్ శివార్లో తోటి స్నేహితుడిని ఒక యువతి కోసం దారుణంగా అత్యంతకిరాతకంగా చంపిన కేసులో కూడా నిందితుడు మద్యం మత్తులోనే ఉన్నాడు. చంపడమే కాదు అవయవాలు కోసేశాడు. గుండెబయటికి తీశాడు. ఇంత దారుణానికి కర్కశంగా మద్యం మత్తు తోడైందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. అంతకు ముందు మద్యం మత్తులో సొంత కూతురుపైనే అత్యాచారానికి పాల్పడిన ఒక కర్కోటక తండ్రికి న్యాయస్థానం ఇరవైఏళ్లు కారాగార శిక్ష విధించింది. ఇలా ఒకటి కాదు రెండు కాదు నిత్యం ఎక్కడో ఒక చోట జరుగుతూనే వున్నాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే ప్రమాదాల విషయం చెప్పనక్కర్లేదు. దేశవ్యాప్తంగా ఇటు రాష్ట్రాల్లో కాని జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యం మత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్యం పుణ్యం ఎరుగని అమాయకులను బలితీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిత్తుపెడుతున్నారు. హైదరాబాద్ నగర, దాని పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రమాదాలను పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బాధిత కుటుంబాలు ఏళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరు ఎన్ని సంతాపాలు తెలిపినా ఎన్ని ఓదార్పుమాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగి రావు. వారి గర్భశోకాన్ని తీర్చలేం. ఆమధ్య హైదరాబాద్‌లో పగలంతా పనితో అలసిపోయి రోడ్డుపక్కనే ఉన్న తన చిన్న షాపులో నిద్రిస్తున్న యువకుడిని తాగిన మత్తులో కారును నడిపి పొట్టన పెట్టుకున్నాడు మరో యువకుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలి దుఃఖం మాటల్లో తీర్చగలమా? ఇక ఇంటిముందు కూర్చుని ముచ్చటించుకుంటున్న ఒక కుటుం బంపై వాహనం దూసుకెళ్లి నలుగుర్ని పొట్టన పెట్టుకున్న సంఘటన కడప జిల్లాలో జరిగింది. ఇక మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నవారిపై పోలీసులు కేసులు పెట్టి జరిమానా కట్టించి, శిక్షలు వేయిస్తున్నా అవేమీ ఆగడం లేదు. మొన్ననే నాల్గోసారి పట్టుబడిన వ్యక్తికి న్యాయస్థానం రెండునెలల జైలుశిక్ష కూడా విధించింది. ఇక మద్యం తాగడం వల్ల ఎన్ని లక్షలమంది అనారోగ్యం పాలవుతున్నారో పాలకులకు తెలియంది కాదు. ఇన్ని అనర్థాలకు కారణమైన ఈ మద్యాన్ని పారద్రోలేందుకు పాలకుల మనసు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపాన నిషేధం అమలులో ఆచరణలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, ప్రధానంగా పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగురాష్ట్రాల్లో నిషేధిస్తే ఆశించిన ప్రయోజనాలు నెరవే రవనేది ఒక వాదన. అది వాస్తవమే కావచ్చు. అక్కడ నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రానికి ఈ మద్యాన్ని తరలించవచ్చు. ఎక్కడో ఒక చోట మొదలు కావాలి. ఆ ప్రారంభం తెలుగురాష్ట్రాల్లో ఎందుకు కాకూడదో ఆలోచించాలి. మద్యపాన నిషేధం మొట్టమొదటిసారి అమల్లోకి వచ్చినప్పుడు అప్పుడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో 16 ఆంధ్రాజిల్లాల్లో విజయవంతంగా నిషేధాన్ని అమలు చేశారు. మద్యపానం వల్ల ఎదురయ్యే కష్టనష్టాల గురించి వివరించేందుకు పెద్ద ప్రయత్నమే చేశారు. మద్యం రక్కసికి తావులేదనే పరిస్థితిని తీసుకొచ్చారు. ఆ తర్వాత మద్యనిషేధం ఎన్నికల నినాదంగా మిగిలిపోయింది. దశలవారీగా తగ్గిస్తామని వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చిన పెద్దలే అంచలంచెలుగా విస్తరిస్తున్నారు. జూదం, వ్యభిచారం, మత్తుపదార్థాలు, లాటరీలాంటి ప్రభుత్వ ఆదాయ వనరులు కారాదని రాజ్యాంగంలోని 47వ నిబంధన స్పష్టం చేస్తున్నది. అటు రాజ్యాంగాన్ని కాని ఇటు ప్రజారోగ్యాన్ని పట్టించుకోకుండా ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాదాయమే పరమార్థంగా పాలకులు వ్యవహరించడం అత్యంత బాధాకరం.

అతి తక్కువగా అధికారం చెలాయించేది ఉత్తమ ప్రభుత్వం. అతి ఎక్కువ వసతులు సమకూర్చేది అత్యుత్తమ ప్రభుత్వం.



వాల్ట్ విట్‌మన్

ప్రతి వ్యక్తి కన్నీటిని తుడవటమే ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## దౌర్జన్యాలకు స్వస్తి పలకాలి

ఎక్కడైనా, ఎప్పుడైనా హింసను ప్రోత్సహించే రాజకీయాలు ఎల్లకాలం సాగవని గతంలో జరిగిన కొన్ని సంఘటనలు నిరూపించాయి. చరిత్రలో ఎంతోమంది హింసామార్గాన్ని అవలంబించి, కొంతకాలంపాటు ఎదురులేకుండా తమపలుకుబడిని పెంచుకున్నా, చివరికి ఘోర పరాజయం పాలుకావడం ఎన్నో చోట్ల మనకు కనిపిస్తుంది. దౌర్జన్యాలకు పాల్పడుతూ హింసను ప్రోత్సహించే వారివల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతారు. స్వల్పకాలిక ప్రయోజనాలకోసం రాజకీయవాదులుఆడే నాటకం ఎంత దారుణంగా ఉంటుందో స్పష్టమవుతుంది. వీరివల్ల దేశానికి కలిగే నష్టం అపారమైనది. ఇప్పటికైనా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హింసారాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ నాయకులు తమ నాయకత్వ లక్షణాలను, రాజకీయ చాతుర్యాన్ని హింసామార్గంవైపు కాకుండా అహింసాపద్ధతుల వైపు మళ్లిస్తే దేశం బాగుంటుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## సర్టిఫికెట్‌లో సవరణలు

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు, వివిధ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. వారి సర్టిఫికెట్లలో కొన్నిచోట్ల ఇంటిపేరు, అభ్యర్థి పేరు, ముందు, వెనకాల పేర్లు, ఇంటి పేర్లుగా ఉన్నాయి. వాటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా సవరించాలి. లేదా ఏదైనా న్యాయవాది నుండి అఫిడవిట్‌లో వివరాలు రాసుకుంటే సరిపోయే విధంగా ప్రభుత్వం ఒక జీవో జారీ చేయాలి. దరఖాస్తుదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

-రాపాక రవీందర్, జనగం

## సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడంప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడం, ట్రాఫిక్‌సిగ్నల్ వద్దకూడా ఫోన్ మాట్లాడినా జరిమానా విధించకపోవడం. కారు ప్రయాణం చేసే వారు గంటల తరబడి ఫోన్ మాట్లాడుతూ మృత్యువాత పడిన సంఘటనలు కోకొల్లలు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు కూడా అధికంగా ఫోన్ మాట్లాడుతూ బస్‌లను తోలుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-కె. సతీష్‌రెడ్డి, జడలపేట, భూపాలపల్లిజిల్లా

## ఆత్మవిమర్శ చేసుకోవాలి

ఎప్పటిలానే ఈసారి కూడా లోక్‌సభ సమావేశాలు పక్కదారి పడుతున్నాయి. సమావేశాలను ఇలా పక్కదారి పట్టించడానికి చట్టసభ సభ్యులకి ఏదో ఒక పనికిమాలిన అంశం దొరుకుతూనే ఉంటుంది. ఆ అంశం ప్రజలకు అసలు ఉపయోగపడేదై ఉండదు. ఈదఫా లండన్‌లో రాహుల్‌గాంధీ అన్నమాట. ఆ మాటను పట్టుకుని అధికార బిజెపి సభ్యులు చాలా గొడవ చేస్తున్నారు. ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారు. అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రతిపక్ష పార్టీని విమర్శిస్తున్నారు. తమవైపు చూస్తున్న మూడువేళ్లను గమనించకుండా ఎదుటివారివైపు వేలును చూపుతున్నారు. వివాదస్పద వ్యాఖ్యలు చేయడంలో బిజెపి నాయకులకి మించిన వారు మరో పార్టీలో లేరని అందరికి తెలుసు.

-మిథునం, హైదరాబాద్

## అటకెక్కిన ఆసరా?

రాష్ట్రాభివృద్ధి, వై.ఎస్.ఆర్ ఆసరా పథకం కింద 2019కు ముందు స్వయం సహాయక బృందాలు తీసుకున్న రుణాలను నాలుగు వాయిదాలలో చెల్లిస్తామని ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. అయినా అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం ఇవ్వలేదు. ఇప్పటివరకు రెండు దఫాలు మాత్రమే ఇచ్చారు. మూడవ వాయిదా గడచిన జనవరి మాసంలో చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి మాట తప్పరని మహిళలంతా ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. కనీసం రానున్న మార్చి మాసంలో చెల్లించినా మహిళలకుఎంతో ఉపశమనం కలుగుతుంది. ముఖ్యమంత్రి చెల్లింపులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలి.

-జి.కృష్ణా, ఏలూరుజిల్లా

## చట్టాలు అమలవుతున్నాయా?

ఉద్యోగుల వేతనాల చెల్లింపులకు చట్టం చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు. అయితే అసలు చట్టాలు సరిగా అమలు అవుతున్నాయా? న్యాయస్థానం తీర్పులే అమలు కాని దుస్థితి ఉంది. గతంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది? వేల కోట్ల రూపాయల అప్పు తీసుకువస్తున్నా వేతనాల చెల్లింపులు సక్రమంగా జరగడం లేదంటే అది పాలకుల లోపం కానీ చట్టాల లోపం కాదు. బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటేనే పాలన సజావుగా సాగుతుంది. రెండుచేతులతో ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చామని నర్మగర్భంగా చెప్పిన ఉద్యోగ నేతలు ఓసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. దురాశ దుఃఖానికి చేటు అనేది ఉద్యోగుల విషయంలో మరోసారి రుజువైంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభావాన్ని కోల్పోతున్న అంతర్జాతీయ సంస్థలు!

*సుమారు 85 శాతం వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారతదేశం మూడవ వంతు జనాభా కలిగి 75 శాతం వ్యాపార సామర్థ్యం కలిగిన ఈ జి-20 దేశాలకు నాయకత్వం వహిస్తున్న నేటి భారతదేశం కొన్ని విషయాల్లో నిర్ణయాత్మక శక్తిగా మారుతుందని భావిద్దాం. వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ అనే నినాదంతో తలకెత్తుకున్న భారతదేశం ప్రపంచ భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. ప్రస్తుతం ప్రపంచాన్ని పీడిస్తున్న పేదరికం, పర్యావరణ సమస్యలు, ఆకలి కేకలు, ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, ఆర్థిక మాంద్యం, సైనికపోరు, ఆధిపత్య ధోరణి, నిరుద్యోగం, నీటికొరత, అడవులు నరికివేత, ప్రకృతి వనరుల దోపిడీ, వివిధ కాలుష్యాలు, కుల,మత, జాతి, లింగ,భాషా, ప్రాంతీయ అసమానతలు వంటి సమస్యలపై మంచి అవగాహనతో శాశ్వత ప్రాతిపదికన మంచి నిర్ణయాలుతీసుకోవడం ద్వారా తమ సామర్థ్యాన్ని, సారధ్యాన్ని ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేటట్లు చేయాలి.*



ఐ.ప్రసాదరావు

మనదేశంలో రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు అయిన ఎలక్షన్ కమిషన్, కొన్ని స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలు ఈ.డి, సిబిఐ, ఇన్‌కంటాక్స్ వంటివి ఇటీవల కాలంలో అధికార పార్టీ ప్రభుత్వాల కనుసన్నల్లో నడుస్తూ, ప్రతిపక్ష పార్టీలు, నేతలను టార్గెట్ చేస్తూ దాడులు చేయడం ద్వారా తమ ప్రభావాన్ని, ప్రమాణాలు కోల్పోతూ జవాబుదారీతనం లేనట్లు, దేశ ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోతూ పారదర్శకతకు పాతరవేస్తున్న వేళ అందరూ అవాక్కు అవుతున్నారు. ఇటువంటి పరిస్థితే అంతర్జాతీయ సంస్థలు అయిన ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్, వరల్డ్ బ్యాంక్, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్, యూ.ఎన్.సి.సి.సి. యునెస్కో వంటివి కూడా అభివృద్ధి చెందిన దేశాల అదుపు ఆజ్ఞలతో నడుస్తూ ఇతర దేశాలకు అన్యాయం చేస్తూ, సరైన సమయంలో సరైన న్యాయం చేయడంలో విఫలమవుతూ విమర్శల పాలవుతున్నవేళ, ఇకనైనా తమ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని కోరుకుందాం. కొన్ని విషయాలు పరిశీలిస్తే ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రపంచాన్ని వణికించిన (ఇంకా చెప్పాలంటే) ఇంకా వణికిస్తున్న 'కరోనా వైరస్' ఎలా ఎక్కడ ఉద్భవించింది అనే విషయం డబ్ల్యూహెచ్‌ఓ నేటికీ తేల్చలేకపోవడం తాజా ఉదాహరణ. సహజంగా కరోనా వైరస్ పుట్టిందా, లేక కృత్రిమంగా సృష్టించిందా అని తేల్చలేకపోవడం నిజంగా నేటికీ అందరినీ వేధిస్తున్న ప్రశ్న. ఇదే అదనుగా భావించిన అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డబ్ల్యూహెచ్‌ఓకు నిధులు తగ్గించడంతో నిధుల లేమితో అనేక దేశాల్లో చేపట్టవలసిన ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు నిలిచిపోయాయి. చైనా కూడా కరోనా విషయంలో సరైన సమాచారం అందివ్వకపోవడం శోచనీయం. ముఖ్యంగా పేద దేశాలు ఆఫ్రికా దేశాల ప్రజలకు ఎంతో నష్టం వాటిల్లిందో చెప్పలేని స్థితి. మన భారతదేశమే గుడ్డిలో మెల్లలా అనేక దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించింది. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక సహకారంతో నడిచే ఇటువంటి అంతర్జాతీయ సంస్థల పరిస్థితి నేడు దిక్కతోచని స్థితిలో ఉంటున్నాయి. దీంతో వీటి లక్ష్యాలు గాలిలో దీపంలా ఉంటుంది. ఇక ప్రపంచ పర్యావరణాన్ని చూసే సంస్థ అయిన యు.ఎన్.సి.సి.సి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం 'కాప్' సదస్సు నిర్వహిస్తూ ఆయా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు నేటికీ ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు అమలు చేయడం లేదు. 2012లో కార్బన్ ఉద్గారాలు తగ్గించాలి అని తీసుకున్న క్యోటో ప్రోటోకాల్ నిర్ణయం నేటికీ అమలు జరగడం లేదు. గతంలో ఇరాక్, వియత్నాం, క్యూబా, లిబియా, అఫ్ఘనిస్థాన్, ఇతర కొన్ని గల్ఫ్‌దేశాలపై అమెరికా దాడులు, పెత్తందారీ విధానాన్నిఐక్యరాజ్య సమితి కట్టడి చేయలేకపోయింది. ఇకతాజాగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని అరికట్టడంలోకూడా నేటికీ ఐక్యరాజ్య సమితి సరైన చర్యలు చేపట్టలేకపోయింది. దీంతో ఈ




సంస్థపైనా ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుంది. ప్రపంచ కార్మిక సంస్థ కూడా వివిధ దేశాల్లో కార్మికులకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలపై నోరు మెదపకుండా ఉంటుంది. పని ప్రదేశాల్లో సరైన సౌకర్యాలు లేకపోయినా, సరైన వేతనాలు ఇవ్వకపోయినా మహిళలు, బాలికలపై దాడులు జరుగుతున్నా, పనిగంటలు పెంచుతూ యాజమాన్యాం శ్రమదోపిడీ చేస్తున్నా, నియమ నిబంధనలు పాటించకున్నా ఐ.యల్.ఓ తగు రీతిలో స్పందించకపోవడంతో ఈ సంస్థ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక ఐ.ఎమ్.ఎఫ్, వరల్డ్ బ్యాంక్ అభివృద్ధి చెందిన దేశాలు చెప్పినట్లు వారి చెప్పుచేతల్లో ఉన్న దేశాలకు ఆర్థిక సహకారం అందించేటట్లు చేస్తున్నారు. అధిక వడ్డీలు విధిస్తూ పేద, మధ్యతరగతి దేశాలకు రుణాలు అందించుట జరుగుతుంది. దీంతో ఆ దేశాలు అన్నీ జీవితాంతం వారి కనుసన్నల్లో నడిచే పరిస్థితి. శ్రీలంక, అఫ్ఘానిస్థాన్, పాక్ దేశాలు తాజా ఉదాహరణలు. ప్రపంచ దేశాలన్నీ ప్రజలు అందరూ సమానంగా అభివృద్ధిసాధించాలి అనే లక్ష్యం కోసం పనిచేసే ఈ అంతర్జాతీయ సంస్థల ఆశయాలు అన్నీ అడియాశలు అవుతున్నాయి. దీని అంతటికి ప్రధాన కారణం ఈ అంతర్జాతీయ సంస్థలు అన్నీ నేటికీ ప్రపంచంలో అభివృద్ధి చెందిన ఐదు లేదా ఆరు దేశాలు ఇచ్చే ఆర్థిక సహకారం మీదనే ఆధారపడి ఉండుట. ఈ సంస్థల ప్రధాన కార్యాలయాలు అన్నీ యూరప్, అమెరికా దేశాల్లో ఉండటమే. దాదాపు అన్ని అర్హతలు ఉన్నా భారత్‌కు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వకపోవడం గమనార్హం. ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న మన భారతదేశం తాజాగా జి-20 ప్రధాన బాధ్యతలు చేపట్టింది. సుమారు 85 శాతం వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారతదేశం మూడవ వంతు జనాభా కలిగి 75 శాతం వ్యాపార సామర్థ్యం కలిగిన ఈ జి-20 దేశాలకు నాయకత్వం వహిస్తున్న నేటి భారతదేశం కొన్ని విషయాల్లో నిర్ణయాత్మక శక్తిగా మారుతుందని భావిద్దాం. వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ అనే నినాదంతో తలకెత్తుకున్న భారతదేశం ప్రపంచ భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. ప్రస్తుతం ప్రపంచాన్ని పీడిస్తున్న పేదరికం, పర్యావరణ సమస్యలు, ఆకలి కేకలు, ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, ఆర్థిక మాంద్యం, సైనికపోరు, ఆధిపత్య ధోరణి, నిరుద్యోగం, నీటికొరత, అడవులు నరికివేత, ప్రకృతి వనరుల దోపిడీ, వివిధ కాలుష్యాలు, కుల, మత, జాతి, లింగ,భాషా, ప్రాంతీయ అసమానతలు వంటి సమస్యలపై మంచి అవగాహనతో శాశ్వత ప్రాతిపదికన మంచి నిర్ణయాలుతీసుకోవడం ద్వారా తమ సామర్థ్యాన్ని, సారధ్యాన్ని ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేటట్లు చేయాలి. ఇప్పటికే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపుదిద్దుకుంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముఖ్యంగా అంతరిక్ష పరిశోధనలలో, ఫార్మారంగంలో, సాఫ్ట్‌వేర్ రంగంలో ముందుకు సాగుతున్నది. అయితే కొన్ని అంతర్గత లోపాలు మత పరమైన అంశాలు, అణచివేత ధోరణులు సవరించుకుంటూ, ప్రపంచ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయడంలో జి-20 సారథ్యంలో మంచి నిర్ణయాలు తీసుకుని అంతర్జాతీయ సంస్థలకు, దేశాలకు దీటుగా భారత్ ఉంటుందని ఆశిద్దాం. జి-20 సారథ్యం ద్వారా ప్రపంచ ప్రజలకు నూతన జవసత్వాలు ఇద్దాం. విశ్వగురు అనే ఆశయం నెరవేరుతుందని అని భావిద్దాం. ●

# నీటిపాలవుతున్న రైతన్న కష్టం

వెంగల రణధీర్

దేశానికి అన్నం పెట్టే వ్యక్తి రైతు. రైతులు వ్యవసాయ చేయనిది విశ్వవ్యాప్తంగా నివసిస్తున్న ఏ జీవి కూడా తన మనుగడను సాగించలేదు. కానీ ప్రస్తుతం రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసి మామిడి, వరి, మిర్చి, మొక్కజొన్న, అరటి, జీడి మామిడి, ఇతర పంటలన్నీ సర్వనాశనమైపోయాయి. చేతికి అందివస్తుందన్న పంట ఈదుర గాలులతో మామిడి చెట్లకు ఉన్న కాయలు అన్నీ రాలిపోయాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా తట్టుకొని భూమిని నమ్ముకుని జాతికి తిండి పెట్టే రైతన్నలకు ఈ అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బతీసాయి. అప్పు చేసి సాగు చేసే రైతన్నలు మనోధైర్యం కోల్పోయి ప్రాణత్యాగం చేసుకునేటువంటి దుర్భర పరిస్థితులు తెరమీదకు వస్తున్నాయి. పెట్టుబడులు భారీగా పెరిగి కనీస మద్దతు ధర లేకపోయినా ఒకవైపు ఎరువులు పురుగుమందుల ధరలు అధికంగా ఉండటం, మరొకవైపు గిట్టుబాటు ధరలు లేకపోవడం, ఈ రెండు పోను ఆరుగాలం కష్టపడి చెమటోడ్చిన పంట అకాల వర్షంతో నష్టపోతే రైతులు పడేబాధ అంతాఇంతా కాదు. గత నాలుగు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానల వలన చేతుకొచ్చిన పంటలు పూర్తిగా నేలకొరిగాయి. పంటలు నీటిలో కలిసి ముద్దాయ్యాయి. దీంతో రైతులు లబోదిబోమని సంబంధిత పంట పొలాల వద్దనే ఉక్కిరిబిక్కిరిగా ఏడ్చిన రైతులు వేలమంది ఉన్నారు. ఆ పరిస్థితిని చూసి అక్కడిక్కడే ప్రాణాలు వదిలిన రైతులు కూడా చాలా మందే ఉన్నారు. పెద్దలు చెప్పిన మాట పాటించక, ఆర్థిక స్తోమత లేక చదవకుండా తీవ్ర ఇబ్బందులు




ఎదుర్కొంటున్నామని, మా బిడ్డలు ఇలాంటి కష్టాలను అనుభవించవద్దని ఆరుగాలం కష్టపడి పనిచేసి పిల్లల చదువులకు ఇంకా కొన్నిరోజులలో ఫీజులు కట్టే తల్లిదండ్రుల కష్టం నీరుగారిపోయిందని రైతులు వాపోతున్నారు. పిల్లల చదువుల కోసం మళ్లీ ఆ తల్లిదండ్రులు అధికవడ్డీకి అప్పులు తెచ్చి అప్పులపాలు కావాల్సిన పరిస్థితి దాపురించింది. మానవులకు అనుకోకుండా ఏమైనా సంఘటనలు ప్రమాదాలు జరిగితే ఇన్సూరెన్స్ ఉంటుంది. అలాగే పంటలకు కూడా ఇన్సూరెన్స్ ఉంటుంది. భారతదేశ విషయానికొస్తే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ఉండేది. దేశంలో కొన్నిరాష్ట్రాల్లో ప్రస్తుతం కూడా కొనసాగుతుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకం అమలు కాకపోవడం మూలంగా చాలా మంది రైతులు అకాల వర్షాలు,వడగండ్ల వానలు, ఇతర చీడపీడల వలన కలిగేటువంటి నష్టాలను నష్టపరిహారం రూపంలో లబ్ధినిచేకూర్చ లేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలు ఉన్నప్పటికీ ప్రైవేట్ సంస్థలను రైతులు నమ్మలేని స్థితిలో ఉన్నారు. కావున రైతులను ఆదుకునే పథకాలు అమలు చేయాలి. నష్టపోయిన రైతాంగ పంటలవివరాలను వ్యవసాయ,రెవెన్యూశాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించి ఆత్మహత్యలను తగ్గించాలి. ముఖ్యంగా చెప్పాలంటే రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర ఉండి, అనుకూలమైన వాతావరణ పరిస్థితులుంటే రైతు లాంటి రాజు ఈ ప్రపంచంలో ఎవరూలేరు. రైతు అనేపదాన్ని రాజకీయాల కోసం ఇతర ఏ ప్రయోజనాల కోసం వాడుకోకుండా రైతుల శ్రేయస్సు కోసం ఉపయోగపడే పనులను చేయాలి. ●

# అనూహ్య విజయంతో కొత్త సమస్యలు!

కైలసాని శివప్రసాద్

ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో అధికార వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి పాలవడం గమనార్హం. ఈ పరిణామంతో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీపై పట్టభద్రులలో ఉన్న వ్యతిరేకత తేటతెల్లమైంది. ఈమూడు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అనూహ్యంగా ఘనవిజయం సాధించడం చర్చనీయాంశం. తమకు లభించిన ఈ అనూహ్య విజయంతో తెలుగుదేశం పార్టీశ్రేణుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. టి.డి.పి.కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. తెలుగుదేశం పార్టీ సాధించిన ఈ విజయం వెనుక ఉన్న వాస్తవ పరిస్థితులు, భవిష్యత్తులోతమ పార్టీకి ఎదురయ్యే సమస్యలు తలచుకుంటే టి.డి.పి.కార్యకర్తలతో పాటూ తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తుందనేది నిర్వివాదాంశం. ఈ ఎన్నికల్లో మూడు పట్టభద్రుల నియోజకవర్గాల్లో 7,16,664 ఓట్లుపోలవ్వగా వీటిలో 6,63,782 మాత్రమే చెల్లిన ఓట్లుగా పరిగణింపబడ్డాయి. ఈ ఓట్లలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ఉత్తరాంధ్ర నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు 43.89 శాతంతో 82,967 ఓట్లు, వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ 29.49 శాతంతో 55,751 ఓట్లు, పి.డి.ఎఫ్ అభ్యర్థి రమాప్రభ 18.59 శాతంతో 35.153 ఓట్లు, బి.జె.పి అభ్యర్థి మాధవ్ 5.75 శాతంతో 10.885 ఓట్లు సాధించారు. ఈ నియోజకవర్గం నుంచి టి.డి.పి. అభ్యర్థి తన సమీప వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థికంటే 27,216 (14.40శాతం) మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. చిత్తూరు పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన తూర్పు రాయలసీమ నియోజక వర్గంలో టి.డి.పి.అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ 45.30శాతంతో 1,12,514 ఓట్లు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి 34.32శాతం ఓట్లతో 85.212 ఓట్లు, పి.డి.ఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి 15.30శాతంతో 38.001 ఓట్లు, బిజెపి అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి విజయం సాధించడం గమనార్హం. వై.యస్.ఆర్. కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం నుంచి వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి నాగరాజు 8.28 శాతంతో 18.758 ఓట్లు, బిజెపి అభ్యర్థి రాఘవేంద్రరావు 3.27శాతం ఓట్లతో 7.412 ఓట్లు మొదటి ప్రాధాన్యతలో సాధించారు. మొదటి ప్రాధాన్యతలో వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థికి కేవలం 1820ఓట్ల ఆధికత్యమాత్రమే లభించింది. ఏ అభ్యర్థికి విజయానికి అవసరం అయిన మెజార్టీ మొదటి ప్రాధాన్యత ఓట్లలో రాకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లను లెక్కించడం జరిగింది. 7,543 రెండవ ప్రాధాన్యత ఓట్లలో టిడిపి అభ్యర్థి సంచలన విజయం నమోదుచేశారు. 2024 ఎన్నికలకు కేవలం సంవత్సరం వ్యవధిగా ఉన్న ఈ సమయంలో లభించిన ఈ విజయం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటూ దాని అధినేత నారాచంద్రబాబు నాయుడు ఖచ్చితంగా ఆనందించాల్సిన అంశమేఅనడంలో ఎటువంటి సందేహంలేదు. అదే సమయంలో ఈ విజయంతో ముడిపడిన అనేక అంశాలను పరిశీలిస్తే చంద్రబాబునాయుడు అదే 2024ఎన్నికల సమయంలో పెను సవాళ్లు ఎదుర్కోవాల్సివస్తుందని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఉత్తరాంధ్ర, తూర్పు,పశ్చినరాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గాలలో తెలుగుదేశంపార్టీ అభ్యర్థులు 43.63శాతంతో 2,89,630 ఓట్లు పొందగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 35.70 శాతంతో 2,36972 ఓట్లు పొందారు. ఈ మూడు నియోజక వర్గాలలో వై.యస్.ఆర్.సి.పికి చెందిన అభ్యర్థులకంటే తెలుగు



దేశం పార్టీ అభ్యర్థులు కేవలం 7.98శాతంతో 52.658 ఓట్లు మాత్రమే అధికంగా పొందారు. అదేవిధంగా ఆ ఓట్లన్నీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు కాదు అనికూడా ఖచ్చితంగా చెప్పవచ్చు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రస్తుత తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, మండలస్థాయి నాయకులలో కార్పొరేట్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు అధికభాగం ఉన్నారు. సహజంగా వీరిలో ఎక్కువశాతం ఏపార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుని వారి వ్యాపారాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరాటకంగా చేసుకుంటుంటారు. దానికి ప్రతిఫలంగా వీరు ఆ అయిదు సంవత్సరాలలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, ఇటువంటి మండలి ఎన్నికల్లో లోపాయికారీగా అధికార పార్టీకి సహకరిస్తుంటారు. సాధారణ ఎన్నికల సమయంలో మాత్రమే వీరు పార్టీ విజయానికి చిత్తశుద్ధితో కృషి చేస్తూ ఉంటారు. అదేవిధంగా చిత్తూరు,కడప, అనంతపురం జిల్లాలలోని అధినేత చంద్రబాబు నాయుడు స్వీయ సామాజిక వర్గానికి చెందిన పట్టభద్రులు కూడా వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థుల నుండి ఓటుకునోటు తీసుకున్నట్లు అనేక వార్తలు షికారు చేస్తున్నాయి. అదే నిజంఅయితే వారు ఎవరికి ఓట్లు వేసి ఉంటారో వారేచెప్పాలి. కనుక తెలుగు దేశం పార్టీకి వేసిన ఓట్లు అన్నీ తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులనే అనడానికి ఆస్కారం లేదు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి, వై.యస్.ఆర్.సి.పిపార్టీకి వచ్చిన స్వల్ప ఓట్ల వ్యత్యాసాన్ని పరిశీలిస్తే పట్టభద్రులలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపైతీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉన్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ పరిణామాలు ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే జనసైనికుల వల్లే తెలుగుదేశం పార్టీకి ఈ విజయం సాధ్యమైనట్లు స్పష్టంగా తెలుస్తోంది. జనసేనపార్టీ తొంభైశాతం పైగా పట్టభద్రులైన యువతతో నిండి ఉందనేది నిర్వివాదాంశం. పవన్‌కళ్యాణ్ మీద ఈగ వాలన్వికుండా ప్రత్యర్థులపై మాటల తూటాలు పేలుస్తుంటారు. ఒకరకంగా వీరిని పవన్‌కళ్యాణ్ చుట్టూ వలయంలా ఉన్న భౌతిక దాడులు చేయని మిలిటెంట్లతో పోల్చవచ్చు. నిత్యం జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా జనసేనాని రాజకీయాలు చేస్తారనేది జగమెరిగిన సత్యం. ఈ పరిణామంతో రాష్ట్రంలో జనసేన, వై.యస్.ఆర్.సి.పికి వ్యతిరేకంగా ఓటు వేయమని జనసేనాని ఒకసభలో జనసైనికులకు ఇటీవల పిలుపు ఇవ్వడం జరిగింది. జనసేనాని పిలుపుమేరకు జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న వ్యతిరేకతతో జనసైనికుల ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కసితో నూటికి నూరుశాతం తెలుగుదేశం పార్టీకి ఓట్లువేసినట్లు తెలుస్తుంది. జనసేనబలం ఊహకందని విధంగా గతంలోకంటే రెట్టింపుఅయ్యింది. ఈ పరిస్థితులలో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలంటే జనసేనపార్టీ మద్దతు ఖచ్చితంగా అవసరం. జనసేనాని తెలుగుదేశంతో కలిసిపోటీ చేయాలంటే పవన్‌కళ్యాణ్‌కు కొద్దికాలమైన ముఖ్యమంత్రి పదవి టి.డి.పి. కేటాయించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి పదవి కేటాయించకుండా నామమాత్ర సీట్ల కేటాయింపుతో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేసేందుకు జనసేనాని ముఖ్యమంత్రిగా చూడాలని ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జనసైనికులు ఒప్పుకునే ప్రసక్తే ఉండదు. అదేవిధంగా తమ కులస్తుని ముఖ్యమంత్రి చేయాలని జనసేనానికి మద్దతు తెలుపుతున్న కాపు కులస్తులు కూడా తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేసేందుకు ససేమిరా అనే పరిస్థితి నెలకొంది. చంద్రబాబు నాయుడు జాతీయ రాజకీయాలకు పోయి పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలని ఇటీవల కాపుకులానికిచెందిన అగ్రనేత హరిరామజోగయ్య వ్యూహాత్మకంగా ఇటీవల ఒక సభలో ప్రకటించడమే దీనికి నిదర్శనం. జనసేనాని టిడిపి పార్టీతో కలిసి పోటీ చేసేందుకు బిజెపి తీవ్రంగా వ్యతిరేకించే పరిస్థితి అధికంగా ఉంది. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోతే 2029 ఎన్నికలనాటికి తెలుగుదేశం పార్టీని బలహీనపర్చి తమపార్టీని తెలంగాణలో అధికారానికి చేరువ చేయవచ్చని బిజెపి అగ్రనేతలు వ్యూహం పన్నినట్లు అనేకరకాల వార్తలు ప్రజలలో బలంగా నానుతున్నాయి. ఒకవేళ తమ ఆలోచనకు వ్యతిరేకంగా జనసేనపార్టీ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేస్తే ఆ ఎన్నికల్లో నరేంద్రమోడీ, అమీత్‌షా ద్వయం జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి గద్దెనెక్కించేందుకు తమ శక్తియుక్తులు ఉపయోగిస్తారనడంలో ఎటువంటి సందేహంలేదు. చంద్రబాబు నాయుడు ఇటువంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొని ఏ విధంగా 2024 ఎన్నికల్ల రాణిస్తారో వేచి చూడవలసిందే. ●



విజయవాడ వార్త



# ప్రజలకు అంతా మంచి జరగాలి

## -శ్రీ శోభకృత్ నామ ఉగాది వేడుకల్లో సిఎం జగన్

**తాడేపల్లి (గుంటూరు), మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి పౌరుడికి, స్నేహితుడికి, ప్రతి అవ్వాతాతలకు ఈ ఉగాది సందర్భంగా రాబోయే ఏడాది అంతా మంచి జరగాలని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు.. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో శ్రీ శోభకృత్ నామ ఉగాది వేడుకలను ఘనంగా జరిపారు. తిరుమల తిరుపతి దేవస్తానం నమూనాలో ఉగాది వేడుకల వేదికను ఏర్పాటుచేశారు..పల్లె సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిభింబించేలా ఉగాది వేడుకలు ప్రాంగణం అలరించింది.. సిఎంజగన్, భారతి దంపతులు వేడుకలకు హాజరయ్యారు. సంప్రదాయ పంచకట్టులో సిఎం జగన్ హాజరయ్యారు.. ఉగాది వేడులకు హాజరైన సిఎం దంపతులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి వై.శ్రీలక్ష్మి, సాంస్కృతిక పర్యాటకశాఖ స్పెషల్ సిఎస్ రజత్ భార్గవ, దేవాదాయశాఖ కార్యదర్శి హరి జవహర్‌లాల్ ఇతర అధికారులు ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా వేదిక వద్ద శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో సిఎం దంపతులు పూజలుచేశారు. అనంతం సిఎం దంపతులను తిరుమల తిరుపతి దేవస్థాం, దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం వేదపండితులు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం సిఎం జగన్ పంచాంగాన్ని ఆవిష్కరించారు. పంచాంగకర్త కప్పగంటి సుబ్బరాయ సోమయాజులు పంచాంగాన్ని చదివి విన్పించారు. మంత్రులు కొట్టు సత్యనారాయణ, రోజా, ఆదిమూలపు సురేష్,జోగి రమేష్, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకల్లో పాల్గొన్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, భారతి దంపతులు

# పొరపాట్లకు తావులేకుండా అంబేద్కర్ విగ్రహ నిర్మాణం

## - అధికారులకు మున్సిపల్ శాఖ స్పెషల్ సిఎస్ శ్రీలక్ష్మి ఆదేశం

### వివరాలను వెల్లడించిన కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్,మార్చి 22,ప్రభాతవార్త: ఇది అద్భుతమైన ప్రాజెక్ట్ అని ఎక్కడా ఎటువంటి పొరపాట్లు లేకుండా అంబేద్కర్ విగ్రహ నిర్మాణం జరగాలని మున్సిపల్ శాఖ స్పెషల్ సిఎస్ శ్రీలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె స్వరాజ్య మైదానంలో ఎంతో అద్భుతంగా నిర్మాణం జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర అధికారులతో కలిసి పరీక్షించారు. విగ్రహానికి సంబంధించిన డిజైన్లను ఢిల్లీ నుండి వచ్చిన స్మృతివనం నిర్మాణ డిజైనర్స్‌ను పరిశీలించిన ఆమె డిజైనర్స్‌కి ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్మాణ పనులు జరగాలని ఆదేశించారు. కారిడార్ మొత్తంలో గ్రానైట్ పుట్‌పాత్,ల్యాండ్ స్కెప్,కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని కూడ ఆమె పరిశీలించారు. అన్ని బాగాలు కలిపి జాగ్రత్తగా విగ్రహ నిర్మాణం చేయాలని ఆదేశించారు. అనుకున్న సమయానికి అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆమె ఆదేశించారు. నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆమెకు వివరించారు. ప్రధాన విగ్రహంతో పాటు మిగిలిన పనులు సైతం సమయంలోపు పూర్తి చేయాలని



కాంట్రాక్టర్లను ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సూచనలు చేసినట్లు ఆమె వివరించారు. విగ్రహం క్రింద ఒక రెస్టారెంట్,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్,మినీ థియేటర్, ఎగ్జిబిషన్, మ్యూజికల్ ఫౌంటేన్ కొత్తగా వస్తున్నాయన్నారు. ఆమెతో పాటు సిఆర్‌డిఏ,మున్సిపల్,ఏపీ ఐఐసి అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

# శిథిలావస్థలో తమ్మిలేరు వంతెన!

చాట్రాయి,మార్చి22,ప్రభాతవార్త: చాట్రాయి మండలంలోని మంకొల్లు నుండి చీపురుగూడెం వెళ్లేందుకు నిర్మించిన వంతెన శిధిలావస్థకు చేరింది. తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు గోనెల వాగు వద్ద ఈ వంతెన షుమారు యాభై సంవత్సరాల క్రితం నిర్మాణం చేశారు. దీనిపై నిత్యం వ్యవసాయ భూములకు వెళ్లే రైతులతో పాటు ఇతర వ్యాపారులు కూడా రద్దీగా తిరుగుతూ ఉంటారు. ఈ వంతెనపై నుండి చీపురుగూడెం,మర్రిబందం, గౌరీనగర్,మంగపేట పలు గ్రామాలకు ప్రయాణం



చేయాల్సి ఉంది. అంతేకాకుండా కోటపాడు, చిన్నంపేట వెళ్లే వారు కూడా చింతలపూడి నుండి ఈ వంతెన మీదే ప్రయాణం చేయాల్సి ఉంది. ఇప్పటికే వంతెన రెయిలింగ్ విరిగిపోగా మిగిలినది కూడా కూలేందుకు సిద్ధంగా ఉంది. దీనిపై గ్రామస్తులు పలుమార్లు ఉన్నతాదికారులకు తెలియచెప్పినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నూతన వంతెన నిర్మించండి మహాప్రభో..**

కూలేందుకు సిద్దంగా ఉండటంతో పాటు ఇరుకుగా ఉండటం వల్ల రాకపోకలకు నానా ఇబ్బందులు పడుతున్నామని వెంటనే పాలకులు స్పందించి వంతెన నిర్మాణం చేయాలని ఆ గ్రామానికి తెలుగుదేశం పార్టీ నాయకులు చీకటి చెన్నారావు కోరుతున్నారు.

**వ్యవసాయ పనులకు వెళ్లాలంటే భయంగా ఉంది..**

వ్యవసాయపనులకు ట్రాక్టర్లపై, ఇతర వాహనాలపై వెళ్లేందుకు చాలా భయంగా ఉందని వెంటనే నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు బొట్టు రామచంద్రరావు కోరారు.

**ప్రతిపాదనలు పంపాం: డిఇఇ**

వంతెన నూతనంగా నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపామని మంజూరు రాగానే పనులు మొదలు పెడతామని తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు డి.ఇ.ఇ. అప్పారావు చెప్పారు.

# ప్రతిఒక్కరి జీవితం సంతోషంగా సాగాలి : మల్లాది విష్ణు



విజయవాడ(గవర్నర్‌పేట),మార్చి 22,ప్రభాతవార్త: శోభకృత సంప్రదాయ ఉగాది పర్వదినం నుండి ప్రతి ఒక్కరి జీవితం శోభాయమానంగా సాగాలని సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం లెనిన్ సెంటర్ లోని ఓం శ్రీ షిర్డి నాగసాయిబాబా-నాగమానసాదేవి మందిరంలో మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి అధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు,అభిషేకాలు హారతులను నిర్వహించారు. అక్కడకు విచ్చేసిన శాసనసభ్యులు మల్లాది విష్ణు నాగసాయిబాబా,నాగమానసాదేవి అమ్మవారికి సుధాస్వామి అధ్వర్యంలో వివిధ రకాల పూటలో అభిషేకాలను నిర్వహించారు. కనకమేడల భరత్‌భూషణ్-శివపార్వతి దంపతులు బహూకరించిన వెండి అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు. భక్తులు బత్తిన శ్రీకాంత్,వెంకట దుర్గ ఏర్పాటు చేసిన అన్న సమారాధనను ఈ సందర్భంగా శాసనసభ్యులు మల్లాది,మందిర వ్యవస్థాపకులు సుధాస్వామిలు తమ చేతుల మీదుగా ప్రారంభించారు. అమ్మవారి శూలం,నాగాభరణం కల్గి ఉన్న భక్తులు గాజులు,నిమ్మకాయలు శూలానికి అలంకరించి మందిరానికి తరలివచ్చారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో శోభకృత్ నామ ఉగాది శోభ



గుంటూరు కల్చరల్, మార్చి 22, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉదయం 5గంటల నుండే విశేష అలంకరణలో స్వామివారి దర్శనం ప్రారంభమైంది.విశేషంగా పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకొని ఉగాది పచ్చడితోపాటు విశేష ప్రసాదాలను స్వీకరించారు.స్థానిక అరండల్‌పేట శ్రీఅష్టలక్ష్మీ మందిరంలో ఉగాది సందర భంగా ప్రధాన అర్చకులు మర్రిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీచక్ర మేరుకు పంచామృత అభిషేకాలు,వేదం పారాయణం ,వేదమంత్రాల నడుమ విశేషంగా నిర్వహించారు.



# కోడిపందాల స్థావరంపై పోలీసుల మెరుపుదాడి

ఎ కొండూరు, మార్చి 22, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో ఉగాది పండుగ పూట కోడి పందాల రాయుళ్లు బుధవారం గుట్టుచప్పుడు కాకుండా ఒక మామిడి తోటలో మెగా కాక్‌ఫైట్ భారీ ఎత్తున కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు ఎ కొండూరు ఎస్సై రాజులపాటి అంకారావు తన సిబ్బందితో మెరుపుదాడి జరిపి 8 మంది పందెంరాయుళ్లను అరెస్టు చేసి 2 కార్లు 5 బైక్‌లతో పాటు రూ.1550లు



నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మెగా కాక్‌పిట్(భారీ ఎత్తున కోడి పందాల) శిబిరంపై ఎస్సై ఆర్ అంకారావు, సిబ్బందితో ఎంతో చాకచక్యంగా మెరుపుదాడి జరిపి కోడిపందెం రాయుళ్లను అరెస్ట్ చేయడం పట్ల తిరువూరు ఎసిపి మారగాని రమేష్, సిఐ రుద్రరాజు భీమరాజులను ప్రశంసించారు.

**- కోడి పందాలను అనుమతి లేదు :**

మండలంలో కోడి పందాలకు ఎక్కడా అనుమతులు లేవని, ఎక్కడా అనుమతులు లేవని, ఒకవేళ ఎవరైనా పోలీసుల అనుమతి ఉందని తప్పుడు సమాచారం ఇచ్చి కోడిపందాలు నిర్వహించే వారిపై ప్రోత్సహించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆర్.అంకారావు నిర్వాహకులను, జూదరులను పందెం రాయుళ్లను హెచ్చరించారు.

# చట్టవ్యతిరేక శక్తులపై పిడియాక్ట్ నమోదు చేస్తాం



ఎ కొండూరు, మార్చి 22, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం పరిధిలోని గ్రామాల్లో ఎటువంటి అసాంఘీక కార్యక్రమాలను సంఘ వ్యతిరేక చర్యలకు, చట్టవ్యతిరేకమైన చర్యలకు చట్టవ్యతిరేకమైన కోడిపందాలు, మట్టి మాఫియా, ఇసుక మాఫియా అక్రమమధ్యం, క్రికెట్ బెట్టింగ్ ఐపిఎల్ బెట్టింగ్స్‌కు పాల్పడిన విఘాతాలు కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజులపాటి అంకారావు బుధవారం ప్రెస్‌మీట్‌లో తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు, చట్టం ఉల్లంఘించిన వారిపై పిడి యాక్ట నమోదు చేయడం జరుగుతుందని, కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ అపోహలకు గురిచేస్తున్నారని, అటువంటి అపోహలను నమ్మవద్దని, కోడిపందాలు, జూదాలకు పాల్పడి విలువైన జీవితాలను పాడు చేసుకోవద్దని, మీ కుటుంబం మీపై ఆధారపడి ఉందని, కోడి పందాలకు, జూదాలకు, ఐపిఎల్ బెట్టింగ్, పేకాటకు ఎటువంటి అనుమతి లేదని దీనికి విరుద్ధంగా వ్యవహారించే సంఘ వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని, ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని గీతదాటితే ఖబడ్దార్ అంటూ ఎస్సై అంకారావు హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# 'రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం'

చాట్రాయి,మార్చి22,ప్రభాతవార్త: రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపే సమయం ఆసన్నమైందని తెలుగుదేశం పార్టీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధికాం ప్రతినిధి మందపాటి బసవారెడ్డి అన్నారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా నడుస్తున్న జగనో మ్రహన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు.రైతులకు మాయమాటలు చెప్పి 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రైతు సంక్షేమంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేసినా దీనికి సంబందించిన పైకాన్ని మాత్రం నెలల తరుబడి జమచేయకపోవటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్న మూడు వేల కోట్ల కోసమే రైతుల మోటార్లుకు మీటర్లు పెట్టెందుకు సిద్ధమవుతున్నారని దీనిని రైతులు ఉరితాడుగా భావిస్తున్నారని అన్నారు. రైతులకు వ్యతిరేకంగా పాలన చేస్తే రాష్ట్రం నుండి తరిమి కొడతారని రైతు ఆగ్రహన్ని చవిచూడాలంటే మీటర్లు బిగించేందుకు సన్నద్ధం కావాలని చెప్పారు. రైతు తిరగబడితే ప్రభుత్వాలు కూలిపోతాయని ఆ పరిస్దితి ప్రస్తుతం రాష్ట్రంలో ఉందని ఆయన వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్లో పూర్తిగా వైసిపి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ఆయన చెప్పారు.మీటర్లు బిగించే ప్రక్రియను విరమించుకోకుంటే ఉద్యమం ఉధృతంగా చేసి ప్రభుత్వానికి తగిన సమయంలో బుద్ధి చెపుతామని ఆయన అన్నారు. మీటర్లు బిగించటంలేదని ఇంకా ఉత్తర్వులు రాలేదని ఉన్నతాదికారులు చెప్తున్నారని ఇప్పటికే సబ్ స్టేషన్‌కు ఎందుకు వచ్చాయని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా చాట్రాయి మండలం మెట్టప్రాంతం కావటంతో బోర్లుతోనే వ్యవసాయం చేయాలని అందువల్ల మీటర్లు పెడితే రైతులు నష్టపోతారని బిల్లులు కడితే తిరిగి రైతు ఖాతాలోకి వేస్తామని చెప్తున్నారని అది జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో లేదని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎలికా వేంకటేశ్వరరావు, కంచర్ల హనుమంతు,కంపసాటి చెన్నారావు పాల్గొన్నారు.

# దేవాదాయ భూములను కబ్జా కానివ్వం: మహమ్మద్ నసీర్



గుంటూరు, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి: ఉగాది పండుగ సందర్భంఆ పాతగుంటూరు శివాలయంలో తెదేపా నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా తెదేపా కన్వీనర్ గాలి సతీష్ ఆధ్వర్యంలో వేద పండితులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈసందర్భంగా నసీర్ మాట్లా డారు. నగర ప్రజలకు ప్రత్యేకమైన ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయాల ప్రతిష్టను పెంపొం దించేలా ఆలయ భూములు పరిరక్షణే ధ్యేయంగా తనకు అవకాశం ఇచ్చి ప్రజలు ఆశీర్వదిస్తే ముందుకు వెళ్తానని అన్నారు. స్వార్ధంకోసం అధికార మదంతోరాజకీయాలను ఆలయాల్లోకి తెచ్చి భూముల అక్రమణలు చేస్తూ ఆలయ ప్రతిష్టను దిగజార్చుతున్న వారి భరతం పట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.. కార్యక్రమంలో ఎల్లవుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాస్, కోనూరు సతీష్, కొండేపి శేఖర్, జస్వంత్, సూరే శ్రీను, రజని తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రోద్బలంతోనే అసెంబ్లీలో దాడి

**-పిజెఆర్ సుధాకర్‌బాబుకు రక్షణ కల్పించాలి- వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య**

**పొన్నూరు, మార్చి 22,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రోద్బలంతోనే అసెంబ్లీలో వైకాపా ఎమ్మెల్యే పిజెఆర్ సుధాకర్‌బాబుపై దాడి జరిగిందని, ఇలాంటి చర్యలకు టిడిపి ఎమ్మెల్యేలు పాల్పడడం సిగ్గుచేటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య అన్నారు. స్థానికంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి ఎమ్మెల్యేలు సుధాకర్‌బాబుపై దాడి చేసి వైకాపా ఎమ్మెల్యేలే టిడిపి ఎమ్మెల్యేలపై దాడి చేశారంటూ అబద్దాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో సుధాకర్‌బాబుపై ఎలాంటి దాడులు జరగకుండా పోలీసు భద్రత కల్పించాలని కోరారు. దళితులంటే చంద్రబాబునాయుడికి పడదని, దళితుల ద్రోహిని చెప్పారు. ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని కోరుకొంటారా..?అని గతంలో చంద్రబాబునాయుడు



వ్యాఖ్యలు చేసి తన నైజాన్ని బయటపెట్టారన్నారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ చింతలపూడి మురళీకృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నాటి నుండి టిడిపి సభ్యులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆక్షేపణీయంగా ఉందన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం పట్ల టిడిపి సభ్యులు వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు. గతంలో చంద్రబాబునాయుడు బీసీల తోకలు కత్తిరిస్తానని వ్యాఖ్యానం చేయడాన్ని బట్టి బాబుకు బీసీలపై ఉన్న ప్రేమ ఏమిటో అర్థమైందన్నారు. ఇప్పటికైనా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీలకు న్యాయం చేసిన జగన్మోహనరెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసేందుకు కృషి చేయాలని కోరారు. క్యాబినెట్‌లో కానీ, నామినేటెడ్ పదవుల్లో కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రాధాన్యత ఇచ్చిన ఘనత ఒక్క వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ షేక్ సుఫియా మాట్లాడుతూ ముస్లింలకు సముచిత స్థానం కల్పించిన ఘనత వైకాపా నేతృత్వంలోని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ, ఇతర పదవుల్లో ముస్లింలకు సముచితస్థానం కల్పించారన్నారు. అదే విధంగా పొన్నూరు మునిసిపాలిటీ ఛైర్మన్ పదవిని కూడా గతంలో ఎవరూ ముస్లింలకు ఇవ్వలేదని, ప్రకటించలేదన్నారు. 2014ఎన్నికల్లో మున్సిపల్ ఛైర్మన్ పదవిని ముస్లింలకు అప్పటి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ ప్రకటించి ముస్లింల పట్ల వైకాపాకు ఉన్న చిత్తశుద్దిని రుజువు చేశారన్నారు. అయితే దురదృష్టవశాత్తు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఫ్లోర్ లీడర్ పదవిని ముస్లింలకు ఇచ్చిన ఘనత వైకాపాకే దక్కుతుందన్నారు. టిడిపికి ఎస్సీలు, బీసీలు అంటే పడదన్నారు. ఎస్సీలంటే టిడిపికి పడదని, అందుకు నిదర్శనం నాడు ఎస్సీ మహిళా ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ నల్లమోతు రూత్‌రాణిపై అవిశ్వాసం పెట్టి ఇబ్బంది పెట్టిన సందర్భమేనన్నారు. ఇప్పటికైనా అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసే సత్తా ఒక్క వైకాపా అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డికి మాత్రమే ఉందని, రాబోయే 2024ఎన్నికల్లో కూడా మళ్ళీ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజానీకం ఉవ్విళ్ళూరుతున్నారన్నారు. సమావేశంలో మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు, జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా, నాయకులు షేక్ సుల్తాన్, నాగళ్ళ శ్రీనివాస్, మొద్దు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందిర అభివృద్ధికి సహకరించండి

**- శ్రీ షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్ ఎఆర్‌కెఎస్టీ సాయి**

**పొన్నూరు, మార్చి 22,ప్రభాతవార్త:** శ్రీ షిరిడి సాయిబాబా మందిర అభివృద్ధికి దాతలు సహకరించాలని శ్రీ షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్ ఎఆర్‌కెఎస్టీ సాయి కోరారు. స్థానిక మందిరంలో మందిర నిర్మాణం, అనంతరం బాబా ప్రతిష్టామహోత్సవాలకు, ఆ తర్వాత జరిగిన



అభివృద్దిలో కీలక పాత్ర వహించిన దాతలకు బుధవారం సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ సాయి మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయి బాబా మందిర అభివృద్ధికి ఎంతో మంది కృషి చేశారన్నారు. బాబా మందిరంలో జరిగే వివిధ ఉత్సవాలకు, కార్యక్రమాలకు కూడా దాతలు ముందుకు రావాలని కోరారు. మందిరం ఏర్పాటు అయ్యాక దాతలను సత్కరించడం ఇదే తొలిసారి అని చెప్పారు. బాబా మందిరం నిర్మాణానికి స్వర్గీయ ఆలపాటి చలపతిరావు ముందుకు రావడం స్థలాన్ని ఇవ్వడంతో చక చకా మందిర నిర్మాణం పూర్తి అయిందని చెప్పారు. గతంలో మందిరాభివృద్ధికి సహకరించిన దాతలను సత్కరించాలనే ఉద్దేశంతోనే తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్థలదాత ఆలపాటి శ్రీనివాసరావు దంపతులు, శాశ్విత ధర్మకర్త కాకరపర్తి హనుమంతరావు దంపతులతో పాటు మరికొంత మందిని స్వామివారి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. వేదపండితులతో వేదాశీర్వచనం చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# శ్రమిస్తే ఫలితం మీ సొంతం


**- డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు**

**పొన్నూరు, మార్చి 22,ప్రభాతవార్త:** విద్యార్థులు శ్రమిస్తే ఫలితాలను సొంతం చేసుకోవచ్చని ఎన్ఎన్‌టి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు అన్నారు. స్థానిక సాయినగర్ స్కూల్‌లలో జరిగిన ఫేర్‌వెల్ అండ్ థ్యాంక్స్ గివింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన కోసం కష్టపడి, ఇష్టపడి చదవాలన్నారు. లక్ష్యాలను నిర్ధేశించుకొని, వాటిని చేరుకొన్నప్పుడే జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని చెప్పారు. పదవ తరగతి పూర్తి అయ్యాక మంచి, ఇష్టమైన కోర్సులను ఎంచుకొని వాటిలో సత్ఫలితాలను సాధించాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, కృషి ఉన్నటువంటి విద్యార్థులు రాణిస్తారన్నారు. చదువుతో పాటు లోక జ్ఞానాన్ని, సామాజాభి ప్రాయాలను కూడా తెలుసుకొన్నప్పుడే జీవితంలో ఏ విధంగా మసలుకోవాలో తెలుస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల అభిరుచులకు అనుగుణంగా విద్యనభ్యసించే విధంగా చూడాలన్నారు. ఏ రంగంలో రాణిస్తారో ఆ రంగంలో విద్యార్థికి అవకాశం కల్పించాలన్నారు. విద్యార్థులు సామాజిక బాధ్యతను, సమాజసేవను కూడా అలవరచుకోవాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులచే నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కొలిపర్తి బాపారత్నం, పాఠశాల ఇన్‌చార్జి వెలనాటి రామదాసు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొల్లిపర మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు

**గ్రామం సుభిక్షంగా ఉండాలంటూ దేవాలయాల్లో పూజలు**

**కొల్లిపర,మార్చి 22 ప్రభాతవార్త:** ఉగాది వేడుకలు మండల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.భక్తులు పలు దేవాలయాల్లో స్వామివార్లకు పలు అభిషేకాలు,అర్చనలు,పూజలు నిర్వహించారు.గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలంటూ పూజలు చేసారు.శ్రీషిరి డీసాయిబాబా ఆలయంలో అర్చకులు కొల్లిపర కుమారస్వామి ఉగాది వేడుకల్లో



పాల్గొని పంచాగ శ్రవణం చేసారు.అనంతరం పండితులు ఉగాది పచ్చడిని భక్తులకు ప్రసాదంగా అందజేసారు.శ్రీంగా పార్వతీ సమేత శ్రీముక్వేశ్వరస్వామి ఆలయంలో పండితులు కొల్లిపర కుటుంబరావు పంచాంగ శ్రవణం చేసారు.పంచాంగం పుస్తకాలను పంపిణీ చేసారు.శ్రీదేవి,భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయం అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు పంచాంగ శ్రవణం చేసారు.ఈ ఏడాది శోభకృత్ నామ సంవత్సరం కాబట్టి సంవత్సరమంతా బాగుంటుందని తెలియజేసారు.వ్యాపారస్తులు,రైతులు పంచాంగ శ్రవణానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఇట కోటిరెడ్డి,వైసీపీ నేత వంగా బూషిరెడ్డి,కొల్లిపర ఆవ్యవైశ్య సంఘం అధ్యక్షులు అన్నవరపు రమేష్,చుండూరు వెంకటరత్నం,చిలుకూరి వెంకటేశ్వరశర్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# నీటిని కాపాడుకుంటేనే భవిష్యత్

**- సైంటిస్ట్ డాక్టర్ ఎస్.శ్రీధర్**

**పొన్నూరు, మార్చి 22,ప్రభాతవార్త:** కంటికి కనిపించని భూగర్భ జలాన్ని పది కాలాలపాటు కాపడుకుంటేనే మానవ జాతికి భవిష్యత్ ఉంటుందని సీఎస్ఐఆర్(ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ) ఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్.శ్రీధర్ పేర్కొన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ ఫోరమ్, డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డిపార్టుమెండ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వరల్డ్ వాటర్ డేను పురస్కరించుకొని



వాటర్ ప్యూరిఫికేషన్ అండ్ వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ త్రూ ఇన్నోవేటివ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అనే అంశంపై జాతీయస్థాయి సింపోసిజమ్ ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యాక్సలరేటింగ్ చేంజ్ టు సాల్వ్ ద వాటర్ అండ్ సానిటేషన్ క్రైసిస్ అనే ఇతివృత్తంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైంటిస్ట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదిత జలానికి ప్రత్యామ్నాయం లేదన్నారు. ఈ అమూల్యమైన సహజ వనరును పరిక్షించుకొంటూ పొదుపుగా సమర్ధవంతంగా వాడుకుంటేనే జల సంక్షోభాలను ఎదుర్కోగలమన్నారు. వర్షాలు తగ్గిపోవడం వల్ల భూగర్భ జలాలపై ఒత్తిడి అధికమై తాగునీటికి కటకట ఏర్పడుతుందన్నారు. కురిసిన వర్షంలో అధికశాతం వృథాగా పోవడం, నిల్వ చేసుకోవడానికి తగిన సదుపాయాలు లేకపోవడం, వర్షాలు అన్ని చోట్ల సమానంగా కురకవపోవడం కూడా కారణమన్నారు. ప్రస్తుత నీటి లభ్యత, వర్షపాతాల పరిస్థితులను బట్టి చూస్తే భవిష్యత్లఓ తీవ్ర కొరత ఎదురు కావడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. ఇప్పటి నుంచైనా వర్షపు నీటిని ఒడిసిపట్టాలని, భూగర్భం నుంచి తీసుకునే నీటికి రెట్టింపు జలాన్ని నేలలోకి ఇంకించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. దీని కోసం ఇంకుడు గుంతలు, బోరు రీచార్జ్ ఛాంబర్లు, పంట కుంటల నిర్మాణాన్ని ప్రోత్సహించాలన్నారు. పట్టణాలు, నగరాల్లో వర్షం నీటిని నిల్వ చేసే భూగర్భ ట్యాంకుల నిర్మాణం తప్పనిసరి చేయాలన్నారు. వివిధ రకాల టెక్నాలజీ పద్దతులను వినియోగించి వరద నీటిని శుద్ధి చేసి తాగునీరుగా మార్చే పద్ధతులను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ ఫోరమ్, డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, స్కూల్ ఆప్ అప్లైడ్ సైన్స్ అండ్‌హ్యూమానిటీస్ డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శంకరమఠంలో ఘనంగా ఉగాది వేడుకలు

**పొన్నూరు, మార్చి 22,ప్రభాతవార్త:** బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో బ్రాహ్మణ బజారులో వేంచేసియున్న శ్రీ శంకర



మఠంలో శోభకృతునామ సంవత్సర, ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. గణపవరపు రామశాస్త్రి పంచాగశ్రవణం చేశారు. రాశి ఫలాలను, ఆదాయ వ్యయాలను విపులీకరించారు. ఈ సంవత్సరం ఫలితాలు ఏ విధంగా ఉండబోతున్నాయి. వర్షాల పరిస్థితి ఏంటి.. ఏ పంటలు ఎక్కువగా సాగుచేసే అవకాశం ఉంది, రాజకీయాలకు సంబంధించిన విశేషాలను వివరించారు. అనంతరం బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో రూపొందించిన తెలుగు సంవత్సరాది క్యాలెండర్‌ను అధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేశిరాజు శ్రీనివాసరావు, డిబిజి తిలక్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కౌలు రైతు ఆత్మహత్య

**పొన్నూరు, మార్చి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్లలూరు గ్రామానికి చెందిన కౌలు రైతు సూదా యోగానందం(53) పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకొన్నాడు. వ్యవసాయంలో చేసిన అప్పులు తీర్చేందుకు మార్గం కనపడకపోవడంతో ఆత్మహత్య చేసుకొన్నట్లు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు చెప్తున్నారు. గిట్టుబాటు ధరలు లేకపోవడం, పంట సక్రమంగా దిగుబడి రాకపోవడం, వీటన్నింటికి మించి కౌలు ధరలు, వ్యవసాయంలో ఖర్చులు అధికం కావడం కారణాలుగా చెప్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయం చేసే రైతులకు ఊతమివ్వాలని, లేని పరిస్థితుల్లో రాబోయే రోజుల్లో వ్యవసాయం చేసే వారే ఉండరని చెప్తున్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రభుత్వాలు స్పందించాల్సి ఉంది. మృతునికి భార్య, ముగ్గురు కుమారులున్నారు.

# రహీం సాహెబ్‌కు ఉగాది సత్కారం

**పొన్నూరు, మార్చి 22,ప్రభాతవార్త:** పొన్నూరు ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న షేక్ రహీంసాహెబ్‌కు ఉగాది సత్కారం జరిగింది. విజయవాడలో నవ్యాంధ్ర రచయితల సంఘం, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ కవితా దినోత్సవం, ఉగాది ఉత్సవాల సందర్భంగా సత్కరించారు. రహీంసాహెబ్ కవి, రచయిత, గాయకుడిగా చేస్తున్న సేవలను



గుర్తించిన సంస్థలు రహీం సాహెబ్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాస్ట్రో గజల్ శ్రీనివాస్, నవ మల్లెతీగ సాహిత్య మాసపత్రిక సంపాదకులు కలిమిశ్రీ, ప్రముఖ సాహితీవేత్త బండికల్లు జమదగ్ని, తదితరులు ఉన్నారు. సత్కారం పొందిన రహీంసాహెబ్‌ను ఆర్టీసి డిపో మేనేజర్ తోట శ్రీనివాస్, ఆర్టీసి నాయకులు కరీముల్లా, శ్రీనివాసరెడ్డి, ఎఐబేగ్ తదితరులున్నారు.

# తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ఉగాది

**- ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షిత అయ్యంగార్**

**పొన్నూరు, మార్చి 22,ప్రభాతవార్త:** తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేది ఉగాది అని ప్రధాన అర్చకులు శ్రీనివాసుల శ్రీనివాస దీక్షిత అయ్యంగార్ అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కాషాయ జెండాలను చేతబూని గ్రామంలోని పురవీధుల్లో సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ శోభకృత్‌నామ సంవత్సరం ప్రతి ఒక్కరికి ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, అష్టైశ్వర్యాలను పంచాలని,



పాడి పంటలు పుష్కలంగా పండి ఆర్థిక పరిపుష్టితో ప్రతి ఇల్లు తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వరికూటి సుధాకర్, తొలుపులూరి తులసి, వెంకట రామారావు, పొట్టి నాగరాజు, యలవర్తి శ్రీనివాసరావు, మద్ది సుదర్శన్, రాంబాబు, కోట సుబ్బారావు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భాషలో..భావంలో ప్రజలకు సాహిత్యాన్ని చేరువ చేసిన ఘనత వేమనదే

**ప్రముఖ వేమన సాహిత్య ప్రచారకులు మహేష్**

**కొల్లిపర,మార్చి 22 ప్రభాతవార్త:** భాషలో..భావంలో ప్రజలకు సాహిత్యాన్ని చేరువ చేసిన ఘనత వేమనదేనని ప్రముఖ వేమన సాహిత్య ప్రచారకులు మహేష్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని మున్నంగి వేమన మఠంలో ఉగాది వేడుకలు సందర్భ:గా విద్యార్థులకు వేమన పద్య పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంత కాలం వేమన పద్యాలు ప్రజల నాలుకపై నిలిచే ఉంటాయన్నారు.తెలుగుజాతికి



ప్రాతఃస్మరనీయుడు వేమన అన్నారు.అనంతరం వేమన పద్యాలు పోటీల్లో గెలుపొందిన విద్యార్ధులకు గ్రామ పెద్దలు బహుమతులు అందజేసారు.కార్యక్రమంలో వేమన పీఠం అద్యక్షుడు కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి,వివేకానంద చైతన్య వేదిక కన్వినర్ రంగసాయి,ఆధ్యాత్మికవేత్త సీతారామయ్య,విశ్వశాంతి హైస్కూల్ ప్రిన్సిపాల్ మాధురి,వేమన పీఠం ప్రతినిధులు బొంతు కిరణ్‌రెడ్డి,శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి చికిత్స ఆర్థికసాయం

**-జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జీ చల్లపల్లి శ్రీనివాసరావు**

**మంగళగిరి, మార్చి 22, ప్రభాతవార్త :**

మంగళగిరి రత్నాలచెరువు ప్రాంతానికి చెందిన దుర్గారావు తన పాపకు ఈ మధ్యకొత్తగా వచ్చిన వైరస్ సోకి నిమోనియాగా మారి ఊపిరితిత్తులు నిమ్ము చేరడం జరిగింది.పాపకు అత్యవసరంగా వైద్యం అందించడానికి కనీసం 7నుంచి 8లక్షల వరకు ఖరుచ అవుతుందని విజయవాడ రెయిన్‌బో హాస్పటల్ డాక్టర్స్ తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ



రాష్ట్ర చేనేత వికాస విభాగం ఛైర్మన్,మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు దృష్టికి రావడంతో హాస్పటల్లో చికిత్స పొందుతున్న పాపను మంగళవారం రాత్రి హాస్పటల్‌కి వెళ్ళి జనసేన పార్టీ తరుపున పాప చికిత్స నిమిత్తం ఆర్థికసాయం అందించారు.ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు ఆ పాప కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ పాప చికిత్స నిమిత్తం ఎటువంటి సహాయం అవసరం అయినా జనసేన పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా పాప చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందించిన జనసేన పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,జన సైనికులకు,వీరమహిళలకు చిల్లపల్లి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

# 14వ రోజు కాంగ్రెస్ పాదయాత్రలు

**తాడేపల్లి, మార్చి 22, ప్రభాతవార్త :**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా విధానాలకు వ్యతిరేకంగా ఏఐసిసి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ సలీం ఆధ్వర్యంలో బుధవారం మంగళగిరి మండలంలో 14వ రోజు




కాంగ్రెస్ పాదయాత్రలు నిర్వహించారు.మండలం లోని రామచంద్రాపురం,నూతక్కి, చిన్నవడ్లపూడి,పెదవడ్లపూడి,ఆత్మకూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్రలు నిర్వహించి ఆయా గ్రామాల్లోని ప్రజలకు కరపత్రాలు అందజేశారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రేమినిశెట్టి హనుమంతరావు,కె.కృష్ణారావు చౌదరి,నాయకులు పఠాన్ సుభాని,దేశబోయిన శ్రీనివాసరావు,తాతా ఉమామహేశ్వరరావు,యేళ్ళ గోపయ్య,ఆకుల హనుమంతరావు,గోలి సాంబశివరావు,యేళ్ళ రత్నగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సర్దార్ భగత్‌సింగ్ 92వ వర్ధంతి సభ

**గుంటూరు కల్చరల్, మార్చి 22, ప్రభాతవార్త :**

మార్చి 23 సర్దార్ భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్‌లను ఉరితీసిన రోజని ఆరోజున స్థానిక కొత్తపేటలోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద ఆ విప్లవ వీరులకు నివాళులర్పించే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని అవగాహన సంస్థ తెలియజేసు ్తంది.గురువారం ఉదయం 9.30గంటలకు కొత్తపేటలోని సర్ధార్ భగత్‌సింగ్ బొమ్మవద్ద ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేశామని వీరోచితమైన పోరాటాలు నిర్వహించి భారతయువతకు ఆదర్శంగా నిలిచిన సర్దార్ భగత్‌సింగ్ తదితరులను నివాళులరి ్పంచి వారి వీరోచిత చరిత్రను స్మరించుకుందామని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.క్షమాభిక్ష కోరితే ఉరిశిక్ష రద్దుచేస్తామని అధికారులు చెప్పినా క్షమాభిక్ష దరఖాస్తుపై సంతకం చేయని గొప్ప వ్యక్తి భగత్‌సింగ్ అతిచిన్న వయస్సులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన ఆముగ్గురు వీరులను స్మరించుకుందాం రండి అంటూ అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.

# శోభకృత్‌లో రాష్ట్రం మరింత శోభాయమానం

**గుంటూరు కలెక్టరేట్, మార్చి 22, ప్రభాతవార్త :**

పేరుకు తగినట్లే శ్రీ శోభకృత్ నామ సంవత్సరం రాష్ట్రాన్ని మరింత సమగ్రాభివృద్ధితో శోభాయమానంగా,సస్యశ్యామలంగా తీర్చిదిద్దాలని అందుకోసం అహరి ్నశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు తగినంత శక్తి ని ప్రసాదించాలని మనసూ ్ఫర్తిగా కోరుకుంటూ ..రాష్ట్ర ప్రజలందరికీ శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ నోరి నరసింహమూర్తి చేసిన పంచాంగ శ్రవణం అందర్ని ఆకట్టుకుంది.రాష్ట్ర ప్రజలకు అంతా మంచే జరగాలని,అన్నీ శుభాలే కలగాలని సమృద్ధిగా వానలు



కురవాలని పంటలు బాగా పండాలని..రైతులకు మేలు కలగాలని,సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని..ఇంటింటా అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలు,ఆనందాలు నిండాలని ఎమ్మెల్సీ అపి ్పరెడ్డి మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ మన సంస్కృతి,సాంప్రదాయాలను గుర్తుచేస్తూ వచ్చిన ఉగాది పండు గ అందరి జీవితాల్లో ఎనలేని ఆనందం,ఐశ్వర్యం తీసుకురావాలని కోరుకున్నారు.శోభకృత నామ ఉగాది ప్రతి ఒక్కరికీ విజయాలను అందించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు.ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ వసంత ఆగమనంతో శోభకృత్ సకల సుఖాలను చేకూర్చి అందరికీ అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించి,ఆరోగ్య మన:శ్శాంతులను సిద్ధింపచేయాలని ఆశించారు.ఈ ఉగాది అందరికి ఉప్పొంగే ఉత్సాహాలను,చిగురించే సంతోషాలను విరబూసే వసంతాలను అందించాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తంచేశారు.ఉగాది వేడుకల్లో డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు,షేక్ సజీల,మిర్చియార్డు ఛైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి,రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు,జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్,గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్,దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్,పార్టీ నేతలు బందా రవీంద్రనాద్,గులాం రసూల్,ఈచంపాటి వెంకటకృష్ణ,విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య,జిల్లా అధ్యక్షుడు వినోద్,కార్పొరేటర్లు,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు,డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు అభినందనీయం



**రెంటచింతల, మార్చి 22 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు ఎంతో అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. మండలంలోని పాలువాయిలో జైభీమ్ అభ్యుదయ కమిటి ఆధ్వర్యాన నూతనంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయనన్న దృష్ట్యా బుధవారం భూమిపూజ నిర్వహించారు. కమిటిలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాముఖ్యతను ఇస్తున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. అనంతరం శాస్త్రోక్తంగా భూమిపూజ జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందలపు విజయలక్ష్మి తనయుడు హనిమిరెడ్డి, మాజీ ఎంపీపీ శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ తెలుకుట్ల కోటిరెడ్డి, సీపీఐఎంఎల్ నేత పాటిబండ్ల కోటేశ్వరరావు, వట్టి రామిరెడ్డి, భీమవరపు శ్రీనివాసరావు, గొడుగు అయ్యప్ప, కమిటి అధ్యక్షుడు దాసరి బుజ్జి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి నేనావత్ బాబునాయక్, గౌరవ సలహాదారులు భగవాన్ దాసు, చిన లోకయ్య, భాగ్యరాజు దితరులు పాల్గొన్నారు.

# సిరి సంపదలతో తులతూగాలి



**రెంటచింతల, మార్చి 22 ప్రభాతవార్త:** శోభకృత తెలుగు సంవత్సరాధిలో ప్రతి ఒక్కరూ సిరి సంపదలతో తులతూడాలని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి ఆకాంక్షించారు. బుధవారం స్థానిక చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, భక్తులు పాల్గొన్నారు.

# వాడవాడలా ఉగాది సంబరాలు



**మాచర్ల, మార్చి 22 ప్రభాతవార్త:** శోభకృత తెలుగు సంవత్సరాది ఉగాది అందరికీ శుభ ఫలితాలనివ్వాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. ప్రజలు వేకువజామునే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు స్వామి వార్లకు ప్రత్యేక పూజలు జరిపి ఉగాది పచ్చడిని భక్తులకు అందజేశారు. ఈ యేడాది పాడి పంటలతో తులతూగాలని ఆకాంక్షించారు. సాయంత్రం వేళ ఆలయాల్లో తెలుగు సంవత్సరాధిని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం గావించారు. పట్టణంలోని శ్రీకోదండ రామాలయంలో స్వామి వారిని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు.

# ఓటర్లు ఆధార్ లింక్‌ను చేయించుకోవాలి



**కారంపూడి, మార్చి 22 ప్రభాతవార్త:** ఓటు మన ప్రాథమిక హక్కే కాదు.. సామాన్యుడి ఆయుధమని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ బుధవారం అన్నారు. ఓటర్లు ఆధార్ లింక్‌ను తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. గ్రామాల్లో బూత్ లెవల్ ఆఫీసర్లు అందుబాటులో ఉన్నారని, ఓటర్లు ఆధార్ లింక్ చేయించుకోవాలన్నారు. ఈనెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఆధార్ లింక్ చేయించుకోకపోతే ఓటు హక్కును పొందలేరన్నారు. ఓటును జాగ్రత్త చేసుకోవడం మన హక్కు, బాధ్యతని అన్నారు. ఇప్పటికే ఆధార్ లింక్ చేయించుకున్న ఓటర్లను పరిశీలిస్తున్నామని తెలిపారు.

# విద్యార్థులకు కిట్లు పంపిణీ



**కారంపూడి, మార్చి 22 ప్రభాతవార్త:** ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని సత్యసాయి మండపంలో బాలవికాస్ స్కూల్ పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్ల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి సభ్యుడు వెచ్చా వరలక్ష్మణరావు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయని, విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మేపల్లి నాగేశ్వరరావు, ఎస్పీఆర్ కృష్ణ, రిటైర్డ్ పోస్టు మాష్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది పర్వదినం



**కారంపూడి, మార్చి 22 ప్రభాతవార్త:** తెలుగు సంవత్సరాధి ఉగాది పండుగను మండలంలోని గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో తెలుగుతనం ఉట్టిపడేలా సాంప్రదాయ బద్ధంగా పండుగ జరిపారు. శోభకృత నామ సంవత్సరంలో ఐశ్వర్యాలు, భోగభాగ్యాలతో ఉండాల ని పూజలు చేశారు. వర్షాలు సమృద్ధి గా పడి పంటలు పండి రైతులు సంతోషంగా ఉండాలని, తెలుగు ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సంస్కృతి సంప్రదాయాలు కలకాలం ఉండాలని కోరుకున్నారు. ప్రతి ఇంటా ఉగాది పచ్చడి రుచులతో పండుగ జరుపుకున్నారు. మండలంలోని దేవాలయాల్లో ఉగాది పంచాగాన్ని అర్చకులు చదివి వినిపించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# త్రికోటేశ్వరస్వామి ఆలయానికి గ్రీన్‌జోన్‌వారి ఐఎస్ఓ సర్టిఫికేట్



**నరసరావుపేట టౌన్, మార్చి 22 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖశైవ క్షేత్రమైన త్రికోటేశ్వరస్వామి ఆలయానికి గ్రీన్‌జోన్‌వారి ఐఎస్ఓసర్టిఫికేట్ లభించింది. ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయ ఇవో వేమూరి గోపి జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, మంత్రి అంబాటిరాంబాబు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిల నుండి సర్టిఫికేట్‌ను బుధవారం స్వీకరించారు. అనంతరం ఆలయ ఇవో వేమూరి గోపి మాట్లాడారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు నిర్వహించామని తెలిపారు. తిరునాళ్లకు సెంట్రల్ లైటింగ్, ప్రభల వద్దకు వెళ్లే బ్రిడ్జి నిర్మాణం, ఎల్లమంద వద్ద హైలెవల్ బ్రిడ్జి వంటివి అందుబాటులోకి తీసుకుని రావటం జరిగిందన్నారు. పాత కోటయ్య స్వామి వద్దకు 2000వేల మెట్లు నిర్మాణం చేస్తున్నట్లు, ఎమ్మెల్యే తన స్వంత నిధులు రూ.5లక్షలను ఇందుకు అందించారని తెలిపారు. ఇప్పటికేమెట్ల నిర్మాణం కొరకు కోటి రూపాయాలు వస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రీన్‌జోన్‌వారు ఐఎస్ఓ సర్టిఫికేట్‌ను త్రికోటేశ్వరుని ఆలయానికి రావాటంసంతోషమని, స్వామివారి దీవెనలు ఎల్లపుడూ ప్రజలకు ఉంటాయని ఈ సందర్భంగా ఇవో వేమూరి గోపి తెలిపారు.

# టిడిపివి రాజకీయ ఉనికి కోసం నీచమైన డ్రామాలు



**నరసరావుపేట, మార్చి 22 ప్రభాతవార్త :** తమ రాజకీయ ఉనికి కోసం నీచమైన డ్రామాలు ఆడుతున్నారని టిడిపి నాయకులపై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. బుధవారం టిడిపి నాయకులు అవినీతి పై బహిరంగ చర్చ జరపాలని కోటప్పకొండకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని చేసిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి స్పందించి మాట్లాడారు. తెలుగువారి నూతన సంవత్సరం రోజున ఇటువంటి పిచ్చి ప్రేలాపనలు, సవాళ్ల టిడిపి నాయకులు చేయటం హాస్యస్పదంగా ఉందన్నారు. తనకు ఆదిష్టానం వద్ద నుండి సీటు వస్తుందో రాదో తెలియని వారు అవినీతి అంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలక ముందు స్పష్టంగా బహిరంగా చర్చపై ముందుకు రావాలని సవాల్ చేసామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గుర్తు చేసారు. తాజాగా తమ పార్టీ నాయకులు మంగళవారం అధికారులకు, ప్రజలకు పండుగ రోజున ఇటువంటివి వద్దని ఖచ్చితమైన తేదిని, వేదికను ప్రకటించాలని టిడిపి నాయకులకు సవాల్ విసిరారని తెలిపారు. శెలువు రోజు ఎట్లాగు పోలీస్‌లు తమను అరెస్ట్ చేస్తారని తెలిసి సానుభూతిని పొందే నాటకం ఆడారన్నారు. పార్టీలో బలమైన సామాజికవర్గం, సరైన నాయకులు, కార్యకర్తలు తన వెంట లేక పోవటంతో వారు చేస్తున్న కార్యక్రమాలు స్పందన లేక పోవటంతో ఆధిష్టానం దృష్టిలో పడేందుకు ఇటువంటి విన్యాసాలు ప్రదర్శిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు.

# తెలుగువారి సాంప్రదాయ వేడుకలు పుస్తకావిష్కరణ

**నరసరావుపేట, మార్చి 22 ప్రభాతవార్త :** తెలుగువారి సాంప్రదాయ వేడుకల పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉగాది



వేడుకలలో పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, మంత్రి అంబాటి రాంబాబు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులు అవిష్కరిం చారు. కల్పవల్లి సేవాట్రస్ట్ అధ్యక్షులు వెల్లంపల్లి కేశవరావు ఆధ్వర్యంలో అతిధులకు పుస్తకాలు అందించారు. నిర్వహకులను జిల్లా అధికారులు అభినందించారు. కార్యక్రమంలో చేగు వెంకటేశ్వరరావుతో పాటు జిల్లా ఉన్నతాధికారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, మార్చి 22 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న మహంకాళి అమ్మవారి ఆలయంలోబుధవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన పంచాగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలకు అంతా మంచి జరగాలని కోరుకున్నారు. ఉగాది పర్వదినంతెలుగువారికి ఎంతో ప్రత్యేకమన్నారు. తీపి, చేదు, కారం, వగరు షడ్రుచుల సమ్మేళనం అని తెలిపారు. ప్రజలకు కష్టలు తొలిగి, అంతామంచి జరగాలని అకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి అశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరుకున్నారు. వారి వెంట ఆలయ ఇవో టి సుధాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు ఆలయ పూర్వ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అడవి పేరంటాళ్ళమ్మతల్లి తిరునాళ్ళ





**శావల్యాపురం, మార్చి22, ప్రభాతవార్త:** మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో అడవి పేరంటాళ్ళమ్మతల్లి తిరునాళ్ళ ఘనంగా నిర్వహించారు. జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పాడి పంటలతో రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.

మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో అడవి పేరంటాళ్ళమ్మతల్లి తిరునాళ్ళ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకాలు తొలగిపోవాలని, అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఆయనతో పాటు పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో అడవి పేరంటాళ్ళమ్మతల్లి తిరునాళ్ళ ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరునాళ్ళ సందర్భంగా అమ్మవారిని దరి ్శంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.

# ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు



**వినుకొండ, మార్చి22, ప్రభాతవార్త:** ప్రథమ ఆంధ్ర పాలకులు శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు వినుకొండ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ సమీపంలోని కుమ్మరపాలెం గ్రామంలోని శాలివాహన చక్రవర్తి విగ్రహానికి పల్నాడు జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులు పారెళ్ళ రమేష్ ఆధ్వర్యంలో శాలివాహన సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా చక్రవర్తి కీర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా పారెళ్ళ రమేష్ మాట్లాడుతూ శక పురుషులు, ప్రథమ ఆంధ్ర పాలకులు శాలివాహన చక్రవర్తి జయంతి, ఉగాది పండుగ ఒకే రోజు రావడం ఆనందంగా ఉందన్నారు. శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ, మండలాల్లో, పట్టణాల్లోనూ ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. శాలివాహన సంఘం సభ్యులకు, ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలివాహన సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం శాలివాహన సంఘం అధ్యక్షులు గొట్టం గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి మద్దికుంట ఆదినారాయణ, కోశాధికారి పారెళ ్ళ లక్ష్మయ్య, శాలివాహన సంఘం నాయకులు చాత రాజుపల్లి నాగేశ్వరరావు, గురజాల వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని శాలివాహన నగర్ సమీపంలో శాలివాహన చక్రవర్తి పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# ఘనంగా ఉగాది వేడుకలు





**దాచేపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:** దాచేపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆలయాలలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు పంచాగ శ్రవణం నిర్వహించారు.తెల్లవారు జామునుండి అన్ని దేవాలయాలు తెలుగు నూతన సంవత్సరం మొదటి రోజున ప్రత్యేక పూజలు చేయడానికి క్యూ లైన్లలో నిల్చున్న భక్తులతో కిటకిటలాడాయి.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఏలాంటి ఆంక్షలు లేకపోవడంతో ఈ సంవత్సరం పండుగను సరదాగా,ఉల్లాసంగా జరుపుకున్నారు.స్దానిక శ్రీరంగనాయకస్వామివారి దేవాలయంలోఆర్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో లక్ష్మీ ప్రసాద్,నరసింహారావు,మల్లెమారపు నాగేశ్వరావు, మనోజ్,శ్రీకాంత్,పిచ్చయ్య,బొడ్డు నరసింహారావు తదితరులు తెలుగు సంవత్సరాది నూతన క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఉగాది పండుగ సందర్భంగా తమ ఇళ్ళను అలంకరిస్తూ సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక వంటకాలు చేసుకొన్నారు.స్దానిక బొద్రాయి సెంటర్‌లో వేచేసియున్న శ్రీసీతారామాలయంలో కోసూరి రవికుమార ఆచార్యులచే పంచాంగ శ్రవణం నిర్వహించారు.12 రాశుల వారి ఆదాయ వ్యయాలు,రాజపూజయం అవమానాలు 2023 సంవత్సరంలో జరుగనున్న విషయాలను క్లుప్తంగా వివరించడం జరిగింది.అనంతరం ఉగాది పచ్చడిని దేవాలయ ధర్మాదయశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసారు.ఈ కార్యాక్రమంలో నగరపంచాయితీ ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య,అధిక సంఖ్యలో రైతులు పాల్గోన్నారు.సాయంత్రం బోద్రాయి సెంటర్‌లో ఫ్రెండ ్స ట్రూ సర్వీస్ ఫౌంగేషన్ ఆధ్వర్యలో సాంస్క్రృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

# ఏఎంరెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆటల పోటీలు



**నరసరావుపేట టౌన్, మార్చి 22 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి విద్యాసంస్దల ఆధ్వర్యంలో బుధవారం ఏఎమ్ఆర్ స్పోర్ట్స్ మీట్ 2కె23 ఆటల పోటీలు నిర్వహించారు. ఇంజనీరింగ్ కళాశాల ఫెస్ట్‌లో భాగంగా వాలీబాల్, కబాడ్డీ పోటీలను డిప్లొమో, ఫార్మశీ కళాశాలల మధ్య జరిగాయి. ఇంజనీరింగ్ విభాగం వారికి క్రికెట్ పోటీలు ప్రారంభమ య్యాయి. తొలుత పోటీలను ఏఎన్‌యు మాజీ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఆంజనేయరెడ్డి, విద్యాసంస్దల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరిశాంతి ప్రారంభించారు. కాగా కబడ్డీలో ఫైనల్‌కు ప్రియదర్శిని కళాశాల జట్టు, సెయింట్‌ఆన్స్ కళాశాల జట్టులు చేరాయి. వాలీబాల్‌లో బాపట్ల డిప్లొమో కళాశాల జట్టు విజేతగా నిలిచాయి. విజేతాలను విద్యాసంస్దల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరిశాంతి అభినందించారు.

# బహిరంగ చర్చపై అధికార పార్టీ పారిపోయింది

**-చదలవాడ అరవిందబాబు అరెస్ట్ -టిడిపి కార్యాలయంలో పోలీస్‌లకు, కార్యకర్తలకు మధ్య తోపులాట**

**నరసరావుపేట, మార్చి 22 ప్రభాతవార్త :** బహిరంగచర్చకు రావాలని తమ సవాల్‌కు అధికారపార్టీ పారిపోయిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం ఆయన తన అరెస్ట్ అనంతరం మాట్లాడారు. వైకాపా అవినీతిని తాను ఆధారాలతో నిరూపిస్తానని తెలిపి, కోటప్పకొండలో బహిరంగచర్చకు రావాలని సవాల్ చేయటం జరిగిందన్నారు. అయితే పోలీస్‌శాఖను అడ్డం పెట్టుకుని చర్చ జరగకుండా అడ్డుకున్నారని, అరెస్ట్ చేసారని ఆయన తెలిపారు. ప్రజలు రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఖచ్చితంగా వైకాపాకు బుద్ధి చెప్పుతారని డాక్టర్ అరవిందబాబు హెచ్చరించారు. కాగా పార్టీ నాయకులు ఉదయం నుండి తమ పార్టీ నాయకులను పోలీస్‌లు అడ్డుకున్నారని అన్నారు. చర్చకు కోటప్పకొండకు రావాలని తమ నాయకుడు సవాల్ చేసిన వారు రాలేదన్నారు. ముందుగా అడ్డుకున్నారని తెలిపారు. కోటప్పకొండకు తమ నాయకులు చర్చకోసం వెళ్లిన వైకాపా వారు రాలేదన్నారు. సవాళ్ల పై వారికి చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. ప్రజల నుండి వారు దోచుకున్న వాటిని నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించాలని డిమాండ్ చేసారు. కాగా ఉదయం టిడిపి కార్యాలయం వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. డాక్టర్ అరవిందబాబును పోలీస్‌లు అరెస్ట్ చేసారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయం నుండి బైటకు రాకుండా అడ్డుకున్నారు. కాగా తమ నాయకుని అరెస్ట్ చేసి ఎక్కడకు తీసుకుని వెళ్లారో తెలియలేదని, ఆయన వ్యక్తిగత సిబ్బందిని రానివ్వలేదని తెలిపారు. సాయంత్రం ఆయనను తిరిగి వారి ఇంటిలో పోలీస్‌లు దించి వెళ్లారని ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు వివరించారు. కార్యక్రమంలో నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి తదితరులతో పాటు పార్టీ లీగల్‌సెల్, మైనార్టీ, బిసి విభాగాల నాయకులు పాల్గొన్నారు.



**టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవిందబాబును అరెస్ట్ చేస్తున్న పోలీస్‌లు, టిడిపి కార్యాలయంలో పోలీస్‌లు, పార్టీ నాయకులు మధ్య తోపులాట దృశ్యాలు.**

# ఉగాది ప్రజలకు మంచిని అందించాలి

: నాగోతు శౌరయ్య



**నరసరావుపేట టౌన్, మార్చి 22 ప్రభాతవార్త :** తెలుగువారి నూతన సంవత్సరం ప్రజలందరికి మంచిని అందించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు పండి రైతులు సంతోషంగా ఉండాలని అకాంక్షించారు. అదే విధంగా రాష్ట్రంలో జరుగుతున్న ప్రజావ్యతిరేక పాలన పోవాలని తిరిగి నారా చంద్రబాబునాయుడు సిఎంగా రావాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను మాజీ సిఎం చంద్రబాబు మాత్రమే పరిష్కారించగలరని తెలిపారు. సమర్ధవంతమైన ముఖ్యమంత్రి వస్తేనే రాష్ట్రఅభివృద్ధి ఒక వైపు, ప్రజల సంక్షేమం మరో వైపు అందుతుందని టిడిపి జిల్లా ఉపాధ్యాక్షులు నాగోతు శౌరయ్య స్పష్టం చేసారు.

# వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం



విక్టరీ వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం సైంధవ్.. టాలెంటెడ్ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. కొద్ది రోజుల క్రితం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది... ఉగాదిని పురస్కరించుకుని మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. రెగ్యులర్ షూటింగ్ ను గురువారం నుంచి ప్రారంభించనున్నట్టు తెలిపారు. సినిమా టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. సైంధవ్ భారీ బడ్జెట్‌తో భారీస్థాయిలో రూపొందుతోంది.. వెంకటేష్ కెరీర్‌లో ఇది అత్యంత కాస్ట్లీ సినిమా.. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. దక్షిణాది అన్ని భాషలతోపాటు హిందీలో ఈచిత్రం విడుదలకానుంది.

# తుదిదశలో కళ్యాణ్‌రామ్ 'డెవిల్'



డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీస్, క్యారెక్టర్లను ఎంచుకుంటూ హీరోగా ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్న నందమూరి కళ్యాణ్‌రామ్ తాజా చిత్రం డెవిల్.. దేవాన్ష్ నామా సమర్పణలో అభిషేక్ పిక్చర్స్ బ్యార్‌పై నవీన్ మేడారం దర్శకత్వంలో అభిషేక్ నామా ఈ పీరియాడిక్ డ్రామాను నిర్మిస్తున్నారు.. ఉగాది సంద్భంగా అభిమానులకు, ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలుపుతూ యూనిట్ పోస్టర్‌ను విడుదల చేసింది.. పోస్టర్‌ను గమనిస్తే అందులో కళ్యాణ్ రామ్ డిఫరెంట్ గెటప్‌లో ఉన్నారు.. ఒక చేతిలో పదునైన ఆయుధం పట్టుకుని ఉన్నారు.. మరోచేతిలో గన్‌తో షూట్ చేస్తున్నారు.. ఆయన యాక్షన్ మోడ్‌లోని ఇన్‌టెన్స్ లుక్‌ను చూస్తుంటే డెవిల్ మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించబో తోందని తెలుస్తోంది. చిత్ర నిర్మాత అభిషేక్ నామా మాట్లాడుతూ, ఇప్పటి వరకు టచ్ చేయని కథతో కొత్తపాయింట్‌తో మా బ్యానర్‌లో పీరియాడిక్ మూవీగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు.. కళ్యాణ్‌రామ్‌గారు ఈచిత్రంతో మరోసారి సర్‌ప్రైజ్ ఇస్తారన్నారు.. సినిమా షూటింగ్ పనులు తుదిదశకు చేరుకున్నాయని, త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామన్నారు..

# 'అల్లరి' నరేష్ కొత్త చిత్రం ప్రారంభం

అల్లరి నరేష్ తన జనరేషన్ హీరోలతో కామెడీకింగ్..అయితే ఇటీవల కాలంలో భిన్నమైన పంథాను అనుసరించి తాను కామెడీతోపాటు ఇంటెన్స్ పాత్రలు కూడ చేయగలనని నిరూపించుకున్నారు.. ఉగాది పండుగ సందర్భంగా అభిమానులకు శుభవార్త అందించారు. ఆయన చేయబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు కొత్తదర్శకుడు మల్లి అంకం దర్శకత్వం వహిస్తుండగా, చిలకా ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నెం2గా రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. జాతిరత్నాలు ఫేమ్ ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. నరేష్, ఫారియాల కలయికలో వస్తున్న మొదటి సినిమా ఇది..



ఇందులో యూనిక్ పాయింట్‌తోపాటు కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. ఉగాది రోజుల ఈ ప్రాజెక్టు లాంచింగ్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యంగ్ డైరెక్టర్, నటుడు తరుణ్ భాస్కర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రముఖ నిర్మాత సురేష్‌బాబు క్లాప్ ఇచ్చారు. తొలి సన్నివేశానికి నాగ్‌అశ్విన్ గౌరవ దర్శకత్వం వహించారు. కార్యక్రమంలో జెమినీ కిరణ్, శరత్ మరార్ స్క్రిప్టును అందించారు. అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఇది కూడ మంచి కామెడీ ఎంటర్‌టైనర్ అని తెలిపారు. ప్రేక్షకులు నా నుంచి కోరుకునే ఫన్ ఫ్యామిలీ ఎమోషన్ డ్రామా అన్నారు. అన్నిఅంశాలుంటాయన్నారు. ఏప్రిల్ 10 నుంచి షెడ్యూల్ స్టార్ట్ అవుతుందన్నారు. ఫారియా, దర్శకుడు మల్లి, అబ్బూరి రవి మాట్లాడారు.

## 'మెగాపవర్' చిత్రం విశేషాలు



మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఆశీస్సులతో సత్య ఆర్ట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా మెగాపవర్ చిత్రం ఉగాది సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రారంభించారు. శ్రీకల్యాణ్, శశి జంటగా నటిస్తున్నారు. ఈచిత్రానికి గేదెల రవిచంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. అడబాల నాగబాబు, సాయి నిర్మల, ఇల్లా అభిషేక్, సత్యమూర్తి గేదెల నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు..తొలి సన్నివేశానికి నటుడు రఘుబాబు క్లాప్ ఇచ్చారు. కిరణ్ అబ్బవరం కెమెరా స్విచ్చాన్ చేశారు.. పృధ్వీరాజ్ గౌరవ దర్శకత్వం వహించారు.



## శ్రీవిష్ణు 'సామజవరగమన'

శ్రీవిష్ణు హీరోగా వివాహ భోజనంబు ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం సామజ వరగమన.. అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు..శ్రీవిష్ణుకు జోడీగా రెబా మోనికా జాన్ నటిస్తోంది.. ఉగాది పురస్కరించుకుని ఓ ప్రకటన చేశారు. మే 18న వేసవి కానుకగా ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.. శ్రీవిష్ణు కుటుంబంలో అందరూ ఆడవాళ్లతో కలిసి కన్పించారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గ రాబోతోంది. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.



# ఆగస్టు 11న రాబోతున్న 'భోళాశంకర్'

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ మేకర్ మెహర్ రమష్ క్రేజీ ప్రాజెక్టు భోళాశంకర్. ఈ మెగా యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఉగాది పండుగ సందర్భంగా మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ ఏడాది ఆగస్టు 11న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఈమేరకు పోస్టర్‌ను విడుదల చేశారు.. మెగా స్టార్ చిరంజీవి గ్రీన్ కుర్తా, షేడ్స్‌తో హ్యాండ్సమ్‌గా ఉన్నారు.. రాయల్ చైర్‌లో కూర్చున్న కీర్తిసురేష్, తమన్నా ట్రెడిషనల్ వేర్‌లో పండగ కళ ఉట్టిపడేలా అందంగా కన్పించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోష నల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. యాక్టర్ సుశాంత్ ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు..

# 'అన్నీ మంచి శకునములే'

సంతోష్ శోభన్, మాళవిక నాయర్, రాజేంద్రప్రసాద్, గౌతమి, రావు రమేష్, నరేష్ వికె తదితరులు నటిస్తున్న చిత్రం అన్నీ మంచి శకునములే.. బివి నందినిరెడ్డి, స్వప్న సినిమా, క్రేజీకాంబినేషన్‌లో రాబోతోంది.. సంతోష్ శోభన్, నందినిరెడ్డి గత చిత్రం ఓ బేబీ బ్లాక్ బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే.. కాగా ఈచిత్రం టీజర్‌కు మంచి నస్పందన వచ్చింది.. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. బుధవారం టైటిల్ ట్రాక్ లాంచింగ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. ఈ పాటను కార్తీక్ ఆలపించారు.. నిర్మాత అశ్వనీదత్‌తోపాటు డైరెక్టర్ నందిని



రెడ్డి, సంతోష్ శోభన్, మాళవిక నాయర్, రాజేంద్రప్రసాద్, నరేష్ గౌతమి, వాసుకి, తదితరులు సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. అశ్వనీదత్ మాట్లాడుతూ, ఈచిత్రం టైటిల్ సరిగ్గా నాకే వర్తిసునదన్నారు. స్వప్న సినిమా బ్యానర్‌పై మొదటి సినిమాగా స్టూడెంట్ నెం1 చేశానని అన్నారు. కొంత గ్యాప్ తర్వాత స్వప్న, ప్రియాంక అమెరికా వెళ్లివచ్చారని ఆ తర్వాత ఈ బ్యానర్ బాధ్యతలను ఇచ్చానన్నారు.. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రెండు కుటుంబాల మధ్య అద్భుతమైన కథ అన్నారు. నరేష్ నాకు తమ్ముడు లాంటి వాడని అన్నారు. తనతో కలిసి నటించటం మంచి అనుభూతి అన్నారు. ఈచిత్రాన్ని ఈ సమ్మర్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా మే 18న విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

# రాయ్‌లక్ష్మి 'జనతాబార్'



రాయ్‌లక్ష్మి ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం జనతాబార్.. రమణ మొగిలి దర్శకుడు.. ఆశ్వర్థనారాయణ సమర్పణలో రోచి శ్రీ మూవీస్ సంస్థ పతాకంపై రమణ మొగిలి, తిరుపతి రెడ్డి బీరం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుం టోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను, మోషన్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు పరశురామ్ ఉగాది రోజున విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. కమర్షియల్ విలువలతో పాటు ఓ బర్నింగ్ ఇష్యూను డీల్ చేఉస్తూ రూపొందిన ఈచిత్రం విజయవంతం కావాలన్నారు. రాయ్‌లక్ష్మి కెరీర్‌లో ఇదొక డిఫరెంట్ మూవీ అన్నారు. ఆమె పాత్ర చిత్రానికి హైలెట్‌గా ఉంటుందన్నారు.. స్పోర్ట్స్‌ను కెరీర్‌పరంగా ఎంచుకున్న మహిళలపై ఆ స్పోర్ట్స్ ఉన్నతాధికారులు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేస్తున్న సెక్సువల్ హరాస్‌మెంట్‌కు చరమగీతం పాడటానికి పోరాడిన ఓ మహిళ కథ అన్నారు.. పూర్తి కమర్షియల్ అంశాలతోపాటు సమాజానికి చక్కటి సందేశాన్ని జోడించి రూపొందించటం జరిగిందన్నారు. తప్పకుండా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. బాలీవుడ్ నటుడు శక్తికపూర్ ఈచిత్రం ద్వారా తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగు పెడుతున్నారని అన్నారు.

## 'పరారీ' సాంగ్

శ్రీ శంకర్ ఆర్ట్స్ బ్యానర్‌లో గాలి ప్రత్యూష సమర్పణలో యోగి శ్వర్, అతిధి జంటగా , సాయి శివాజీ దర్శకత్వంలో జివివి గిరి నిర్మించిన చిత్రం పరారీ.. ఈచిత్రం లోని ఏమో ఏమో పాటను ప్రముఖ నటి విజయ శాంతి విడుదల చేశారు.. యోగేశ్వర్ తొలి చిత్రమైనా డాన్స్ బాగా చేశాడని అన్నారు. మార్చి 30న గ్రాండ్‌గా రిలీజ్ అవుతుం దన్నారు.. కార్యక్రమం లో సంగీత దర్శకుడు మహిత్ నారా యణ్, హీరో యోగిశ్వర్, నిర్మాత జివివి గిరి తదితరులు మాట్లాడారు.




# పుత్తడి బొమ్మ.. కోవెల కొమ్మ...

అనుష్కశెట్టి, నవీన్ పోలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం మిస్ శెట్టి, మిస్టర్ పోలి శెట్టి.. మహేష్ కుమార్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందిస్తున్నారు.. ఉగాది పండుగ సందర్భంగా ఈచిత్రం నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. రధన్ సంగీతం అందించారు.. అనంత్‌శ్రీరామ్ రాశారు. మానసి ఆలపించారు. పుత్తడి బొమ్మ కోవెల కొమ్మ.. అంటూ హీరోయిన్ క్యారెక్టర్‌ను తెలియజేసేలా ఉంది. ఈ వేసవి బరిలో తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



# 'రావణాసుర' నుంచి 'డిక్కా డిష్యూం'

రవితేజ తాజా చిత్రం రావణాసుర.. థ్రిల్లింగ్ ఎక్సయిటింగ్ టీజర్‌తో క్యూరి యాసిటీని పెంచింది. టీజర్ రవితేజను డిఫరెంట్ షేడ్స్‌లో ప్రెజెంట్ చేసింది.. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందు తోంది. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలోని పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఉగాది పండుగ సందర్భంగా ఈచిత్రం నుంచి మాస్ పార్టీ సాంగ్.. డిక్కా డిష్యూం.. పాటను విడుదల చేశారు. విన్నవెంటనే హై ఎనర్జీ ఇచ్చేలా మాస్ డ్యాన్సింగ్ పార్టీ నెంబర్‌గా రూపొందించారు.. రవితేజ మాస్ మూమెంట్స్ అదరి పోయేలా ఉన్నాయి. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానంపై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్‌గా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# నితిన్, రష్మిక మందన్న జంటగా కొత్త చిత్రం

విఎన్ఆర్‌టి, వెంకీ కుడుముల, నితిన్, రష్మిక మందన్న ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వచ్చిన భీష్మ భారీ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఉగాది సంరద్భంగా ఇదే కాంబినేషన్‌లో కొత్త చిత్రం ఒక ఫన్నీవీడియో ద్వారా అనౌన్స్ చేశారు.. వీడియోలో నితిన్, రష్మిక మందన్న, సంగీత దర్శకుడు జివి ప్రకాష్ దర్శకుడి కోసం ఎదురుచూస్తున్నారు. వెంకీ కుడుముల వచ్చి లేట్ అయ్యిందా? అని అడుగుతారు.. ముగ్గురు కలిసి బాగా అని చెప్పారు. స్క్రిప్టు కూడ బాగా వచ్చిందని వెంకీ చెప్పారు. భీష్మలాగా ఈచిత్రం కూడ వినోదాత్మకంగా ఉంటుందా అని అనగానే, ఇది వేరేగా ఉంటుందని చెప్పటం ఆసక్తికరంగా ఉంది.. మైత్రీ మూవీ మేకర్స్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించనుంది.. మైత్రీ మూవీస్ ఈ ప్రాజెక్టులో చేరటంతో సినిమా స్కిల్ పెరిగిదంది.. అంతేకాదు క్రేజీ పాపులారిటీ సంపాదించుకుంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రానికి నిర్మాతలు.. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని పేర్కొన్నారు.



# 'రుద్రుడు' పాట విడుదల

నటుడు, కొరియోగ్రాఫర్, దర్శకుడు రాఘవ లారెన్స్ హీరోగా కతిరేశన్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం రుద్రుడు.. పాన్‌ఇండియా విడుదలకు రెడీ అయ్యింది.. ప్రస్తుతం మేకర్స్ ప్రమోషన్స్ జోరును పెంచారు.. ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ఈచిత్రం నుంచి భగ భగ రగలరా.. పాటను విడుదల చేశారు. జీవి ప్రకాష్ కుమార్ ఈ పాటను రుద్రుడు టైటిల్ పాత్రకు జస్టిఫికేషన్‌గా చాలా పవర్‌ఫుల్ గా కంపోజ్ చేశారు.. రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. లారెన్స్‌కు జోడీగా ప్రియా భవానీ శంకర్ హీరో యిన్‌గా నటిస్తోంది. శరత్‌కుమార్ కీలక పాత్రలో కన్పించనున్నారు.. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ ఎల్‌ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కతి రేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. స్టార్ నిర్మాత ఠాగూర్ మధు పిక్సెల్ స్టూడియోస్ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన థియేట్రికల్ రైట్స్‌ను దక్కించుకుంది.. ఏప్రిల్ 14న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.




# బ్రిటన్ దౌత్యకార్యాలయం ముందు బారికేడ్లు తొలగింపు

**న్యూఢిల్లీ, మార్చి 22:** లండన్‌లోని భారత రాయభార కార్యాలయంపైఖలిస్తాన్ మద్దతుదారుల దాడిపై తీవ్ర నిరసన తెలిపిన భారత్ భారత్‌లోని బ్రిటన్ దౌత్యకార్యాలయం ముందు ఉన్న బారికేడ్లను, సెక్యూరిటీని తొలగించింది. అయితే ఈ సమాచారం అందుకున్న కొందరు ఆందోళనకారులు బ్రిటన్ రాయబార కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు వస్తున్నట్లు తెలియడంతో ఢిల్లీపోలీసులు భారీ ఎత్తున పోలీసులను మొహరింపచేసారు. పోలీస్ అధికారులు, లైజన్ అధికారులు,పెట్రోల్ అధికారులు బ్రిటన్ దౌత్యకార్యాలయం ముందు గస్తీతిరుగుతూ కనిపించారు. బ్రిటిష్ హైకమిషనర్ ఎలెక్స్ ఎల్లిస్ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. లండన్‌లో అత్యంత రద్దీకలిగిన ప్రాంతంలోని భారత రాయబార కార్యాలయంపై ఖలిస్తాన్ మద్దతుదారులు దాడులుచేసి భారత జెండాను అపవిత్రంచేసిన సంఘటనపై భారత్ తీవ్రనిరసన వ్యక్తంచేసింది. అంతేకాకుండా ఢిల్లీలోని బ్రిటన్ రాయబారిని పిలిపించి తమ నిరసనను తెలియజేసింది. కేవలం భద్రతా వైఫల్యం వల్లనే ఈ దాడులు జరిగాయని భారత్ తన ఆందోళనను వ్యక్తంచేసింది. దీనితో బ్రిటన్‌లోని రాయబార కార్యాలయం ముందు భారీఎత్తున బందోబస్తును కూడా ఏర్పాటుచేసారు. ఈ సంఘటన జరిగిన వెనువెంటనే భారత్‌లోని రాయబార కార్యాలయం ముందున్న బారికేడ్లను తొలగించారు. ట్రాఫిక్‌లో పాదచారుల కదలికలకు ఇబ్బందిగా ఉన్నందున వీటిని తొలగించినట్లు అధికారులు తెలిపారు. దౌత్యకార్యాలయం ముందు భద్రత పటిష్టంగా ఉందని, అయితే పాత్‌వేలపై పెట్టిన బారికేడ్లు తొలగించామని ఢిల్లీపోలీసులు తెలిపారు. వీటిపై బ్రిటన్ హైకమిషన్‌ప్రతినిధి స్పందిస్తూ సెక్యూరిటీ అంశాల్లో తాము వ్యాఖ్యలుచేయబోమని అన్నారు.

# రూ.78,800 కోట్లతో ఢిల్లీ బడ్జెట్

## గత యేడాది కంటే అధికం



**న్యూఢిల్లీ, మార్చి 22:** కేంద్రంతో నెలకొన్న ప్రతిష్టంభన తర్వాత ఢిల్లీలోని ఆమ్ ఆద్మీప్రభుత్వం 78,800 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించింది. 2023:24 సంవత్సరానికిగాను బడ్జెట్ గత ఏడాది 69వేల కోట్లుకాగా ఈసారి మరింతపెరిగింది. చ2022:23 సంవత్సరానికిగాను 75,800గా నిలిచింది. తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తొమ్మిది కొత్త స్కీమ్‌లను కూడా ప్రవేశపెడుతున్నట్లు కేజ్రీవాల్‌ప్రభుత్వంప్రకటించింది. జి20 సన్నాహకాలతోపాటు ఈ తొమ్మిది పథకాలు కూడా ఇపుడు ఢిల్లీ బడ్జెట్‌లోకీలకం అవుతున్నాయి. ఆర్థిక మంత్రి కైలాస్‌గెహ్లాత్ బడ్జెట్‌నుప్రవేశపెట్టారు. ఇప్పటివకూ డిప్యూటి ముఖ్యమంత్రిగా ఉన్న మనీష్ సిసోడియాను సిబిఐ అరెస్టుచేయడంతో ఆయన మంత్రిపదవులకు రాజీనామాచేసారు. దీనితో ప్రస్తుత ఆర్థికమంత్రి గెహ్లాత్ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. ఆధునిక ఢిల్లీకోసం 19,466 కోట్లు రోడ్లు అప్‌గ్రేడేషన్‌కోసం ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. వచ్చేపదేళ్లలో 1400 కిలోమీటర్ల రోడ్లను ఆధునీకరిస్తామని మంత్రి వివరించారు. 2023:24 సంవత్సరంలో వివిధ మౌలికవనరుల ప్రాజెక్టులకోసం 2034 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. స్థానిక సంస్థలకు 8241 కోట్లు ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్‌కు అన్నివిధాలా సాయం అందిస్తామని, ముందు పర్వతం ఎత్తున గార్బెనిజి తొలగించేందుకు పూర్తిగా వనరులుకేటాయిస్తున్నట్లు తెలిపారు. అన్ని కాలనీలను మొత్తం సీవర్ నెట్‌వర్క్‌కు అనుసంధానంచేస్తామని, మురుగుశుద్ధి ప్లాంట్ల సామర్థ్యం పెంచి యమున నదిలోకి వ్యర్థజలాలను పంపిస్తామన్నారు. రోడ్‌నెట్‌వర్క్ అభివృద్ధి 26 ఫ్లై ఓవర్లు, మూడు డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్లు డిఎంఆర్‌సి సౌజన్యంతోపూర్తిచేస్తామన్నారు. 1600కిపైగా ఈబస్సులు,విద్యుత్ బస్సు డిపోలు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఐఎస్‌బిటిలు, యమున శుద్ధి, వంటిపథకాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మొత్తం 26 ఫ్లై ఓవర్ల ప్రాజెక్టుల్లో పది ప్రాజెక్టులు నిర్మాణదశలో ఉన్నాయని, మరో 11 ప్రాజెక్టులప్లాన్‌లను యుటిటిఐపిఇసికి క్లియరెన్స్‌కోసం పంపించామన్నారు. భారీ ప్రాజెక్టులు చేపడుతున్నప్పటికీ కేంద్రం కేవలం కంటితుడుపుగా 325 కోట్లు ఢిల్లీకి కేటాయించిందని, కేంద్ర పన్నుల వాటాగా మాత్రమే అందించిందన్నారు. విద్యకోసం 16,575 కోట్లు, ఆరోగ్యంకోసం 9742కోట్లు, మౌలికవనరుల ప్రాజెక్టులకు 2034కోట్లు, రవాణారంగానికి 9333 కోట్లు, ప్రజాభద్రత్వరవాణాకు 3500 కోట్లు, రోడ్ల ఆధునీకరణకు 19,466 కోట్లు, ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఈ ఏడాది కూడా కొనసాగిస్తారు. తొమ్మిది కొత్త ఆసుపత్రుల నిర్మాణం, 14వేలనుంచి 30 వేలకు ఆసుపత్రుల్లో పడకలపెంపు, 29 కొత్తఫ్లైఓవర్లు, 100కుపైగా మహిళా మొహల్లా క్లినిక్కులు, 350 ఢిల్లీప్రభుత్వ స్కూళ్లకు 20 కంప్యూటర్ల చొప్పున కేటాయింపు, మొత్తం టీచర్లు, ప్రిన్సిపాళ్లు, వైస్‌ప్రిన్సిపాళ్లకు ట్యాబ్‌ల అందచేత, యమునశుద్ధికి ఆరుసూత్రాల కార్యాచరణ, నీటికొరత ఉన్న ప్రాంతాల్లో వెయ్యిఇకపైగా ఆర్‌ప్లాంట్ల ఏర్పాటు వంటివ ఇఉన్నాయి. 2025నాటికి వార్షిక విద్యుత్ వినియోగంలో 25శాతం సోలార్‌పవర్‌తో భర్తీచేసుకోవడం వంటివి ఉన్నాయి. విద్యుత్‌శాఖకు 3348 కోట్లు, మంచినీటిసరఫరా, పారిశుధ్యానికి 6342 కోట్లు కేటాయించినట్లు కైలాస్ గెహ్లోత్ తెలిపారు.

# తమ బిడ్డను కొట్టాడని టీచర్‌పై తల్లితండ్రుల దాడి

**ట్యూటికోరన్, మార్చి 22:** తమ కుమారుడిని కొట్టాడని ఒక టీచర్‌పై విద్యార్థి తల్లితండ్రులు దాడికి పాల్పడిన ఘటన తమిళనాడులో జరిగింది. ట్యూటికోరన్‌జిల్లా ఎట్టాయ్‌పురం సమీపంలోని కీజా నంబిపురం హిందూ ప్రైమరీ ప్రభుత్వ ఎయిడెడ్ స్కూలు టీచర్ ఆర్‌భరత్‌పై విద్యార్థి తల్లితండ్రులు దాడిచేసిన విడియోప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. మూడు నిమిషాల నడివి ఉన్న విడియోలో తమ కుమారుడిని కొట్టారని తరగతి గదిలో టీచర్‌తో భార్యాభర్తలు వాగ్వాదానికి దిగడం కనిపిస్తుంది. పిల్లల్ని కొట్టడం చట్టవిరుద్ధమనీ ఆ హక్కు మీకు ఎవరిచ్చారు. నిన్ను నాచెప్పుతీసుకుని కొడతాను అని విద్యార్థి తండ్రి సెల్వీ గట్టిగా మాట్లాడటం, తోటిపిల్లలుచూస్తుండగానే ఉపాధ్యాయుడిని తరగతి గదిలో పరుగెత్తించి ఆమెభర్త శివలింగం రాయితో కొట్టడం విడియోలో రికార్డయింది. భరత్‌పై దాడిచేయడంతో మరో ఉపాధ్యాయుడు సాయం కోసం కేకలు వేసారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేయడంతో కేసునమోదుచేసి దర్యాప్తుచేపట్టారు. విద్యార్థి తల్లితండ్రులతోపాటు తాత మునుసామిని కూడా అదుపులోకి తీసుకున్నారు. దాడి, నేరపూరిత బెదిరింపులు, కుట్ర, ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం వంటి సెక్షన్లకింద కేసునమోదుచేసినట్లు ట్యూయికోరన్ ఎస్పీ ఎల్‌బాలాజీ శరవణన్ తెలిపారు. క్లాసులో పాఠాలు సక్రమంగా వినకపోవడం, ఇతర పిల్లలతో గొడవపడు తుండటంతో సీటుమారాలని ఏడేళ్ల చిన్నారిని టీచర్‌కోరినట్లు అధికారులు చెపుతున్నారు. సీటు మారుతున్న సమయంలో ఆమె పడిపోయిందని పోలీసులు తెలిపారు. అయితే తర్వాత ఇంటికివెళ్లిన చిన్నారి టీచర్ తనను కొట్టిందని తాత మునుసామికి ఫిర్యాదుచేసింది. హిందూ ప్రైమరీ స్కూలులో మొత్తం 21 మంది చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. పాఠవాలలో వీరపట్టికి చెందిన గురువామ్మాళ్ 53 హెడ్‌మాస్టర్‌గా ఉన్నారని, భరత్ ఉపాధ్యాఉడిగా పని చేస్తున్నారన్నారు. భరత్‌ను శివలింగం వెంబడించి కొడుతుంటే సెల్వీ చెప్పుతో ఇష్టమొచ్చినట్లు ఆతడిపై దాడిచేసిందన్నారు.



# గల్లంతయిన 1.40 లక్షలఫోన్ అప్పగించిన రైల్వే కూలీ

**ముంబయి. మార్చి 22:** అమితాబ్‌బచ్చన్‌కు మేకప్ అసిస్టెంట్‌గాపనిచేసే ఉద్యోగి పోగొట్టుకున్న ఐఫోన్ తనకు దొరికినా నిజాయితీగా పోలీసుల సాయంతో అప్పగించిన రైల్వేకూలీ ఉదంతం ఇది. దాదర్‌స్టేషన్‌లో దశరత్ దౌండ్ అనే కూలీ రోజుకు 300 మాత్రమే సంపాదించుకుంటాడు. మూడు దశాబ్దాలుగా అక్కడే పనిచేస్తున్నాడు. సోమవారం ఒక అత్యంత ఖరీదైన ఫోన్ స్టేషన్ సీటింగ్‌ప్రాంతంలో పడి ఉండటాన్ని గుర్తించిన దౌవుండ్ ముందు తీసుకోలేదు. ఆ తర్వాత అందరినీ వాకబుచేసిన జిఆర్‌పి పోలీసులకు అప్పగించాడు. పోలీస్ అధికారులు తర్వాత ఆ హ్యాండ్‌సెట్ 1.4 లక్షల విలువైనదని, దీపక్‌సావంత్ అనే అమితాబ్ బచ్చన్ మేకప్ ఆర్టిస్టుకు చెందినదని తెలుసుకున్నారు. సావంత్ కుటుంబం ఆతనికి వెయ్యిరూపాయలు బహుమానం కూడా ఇచ్చింది. సహజంగానే విలువైన ఫోన్లు లభిస్తే ఎవ్వరికీతెలియకుండా జాగ్రత్తగా నొక్కేయడం రివాజు. కానీ వయసులో పెద్దవాడయిన దశరథ్ తన నిజాయితీని చాటుకున్నాడు. పోలీసులకు అప్పగించిన తర్వాత ప్లాట్‌ఫామ్‌పైనే నిద్రిస్తున్న ఆతడిని కొంతసేపటి తర్వాత పోలీసులు పిలిచి యజమాని దొరికాడని స్టేషన్‌కు తీసుకెళ్లారు. దీపక్ సావంత్ ఎంతో గౌరవంతో ఆతడిని మర్యాదపూర్వకంగా పలకరించి పోలీసుల సమక్షంలోనే ఆతడికి నగదు రివార్డును అందచేసాడు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 1133, మృతి నలుగురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,98,118

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1133 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,98,118కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,60,279 మంది కోలుకోగా 7026 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,813కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,40,145కి చేరగా,79,90,227 మంది వరకు కోలుకున్నారు.1,48,429మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,679కి చేరింది.అందులో 67,59,161మంది కోలుకున్నారు.71,597మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,637కి చేరింది.అందులో 40,34,695 మంది కోలుకున్నారు.40,318మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,756కి చేరింది.అందులో 35,57,265 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# 45 నిమిషాలు గురుద్వారాలో.. దుస్తులు మార్చుకుని అక్కడి నుండే పరారైన అమృత్‌పాల్

**చండీగఢ్, మార్చి 22:** పరారీలో ఉన్న ఖలిస్థానీ సానుభూతిపరుడు అమృత్‌పాల్‌సింగ్ శనివారం 45 నిమిషాలు ఓ గురుద్వారాలో గడిపినట్లు సమాచారం. నంగల్ అంబియన్ గురుద్వారాకు చెందిన గ్రంథి, ఆయన భార్య మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం అమృత్‌పాల్ శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు గురుద్వారాలకు చేరుకున్నాడు. 1.45 గంటల వరకు మా దగ్గరే ఉన్నాడు. సాయంత్రం నాలుగు గంటల వరకు అతడి కోసం పోలీసుల వెతుకుతున్నట్లు మాకు తెలియదు. అమృత్‌పాల్ నలుగురు సహచరులతో అక్కడికి వచ్చాడు. వారేదైనా గొడవ సృష్టించడానికి వచ్చారని భావించాం. తాము ఒక ప్రోగ్రామ్‌కు వెళుతున్నామని, తమకు కొన్ని దుస్తులు కావాలని అడిగారు. మాకు ఆశ్చర్యమనిపించినా, మా కుమారుడి దుస్తులు ఇచ్చాం. తర్వాత మా ఫోన్ అడిగి తీసుకున్నారు. వారు వెళ్లడానికి ముందు దానిని తిరిగి ఇచ్చేశారు. అలాగే వారు ధరించిన నీలం, కాషాయం రంగు తల పాగాను తీసేసి, వేరే తలపాగాలను ధరించారు అని వారు తెలిపారు. అమృత్‌పాల్ కోసం శనివారం పంజాబ్ పోలీసులు పక్కా వ్యూహంతో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినప్పటికీ అతడు తప్పించుకున్న విషయం తెలిసిందే. పోలీసులు వచ్చినట్లు సమాచారం అందగానే తాను ప్రయాణిస్తున్న మెర్సిడెస్ వాహనాన్ని అమృత్‌పాల్ అక్కడే వదిలేసి బ్రెజా కారులో వేరే మార్గంలో ఉడాయించాడు. అతడు పరారైన దృశ్యాలు జలంధర్‌లోని టోల్‌ప్లాజా వద్ద రికార్డయ్యాయి. అమృత్‌పాల్ పరారయ్యేందుకు సహకరించిన నలుగురిని పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు. రూపు మార్చుకుని, నల్లని కళ్ల ద్దాలు ధరించి ఓ బైకు వెనుక కూర్చొని తప్పించుకున్నట్లు తెలిపారు.





# సరిహద్దుల్లో చైనా చొరబాటును ముందే హెచ్చరించిన అమెరికా

**న్యూఢిల్లీ, మార్చి 22:** భారత సరిహద్దుల్లో చైనా చొరబాటు ప్రయత్నాలపై గత ఏడాదే అమెరికా భారత్‌ను అప్రమత్తంచేసిందని అందువల్లనే భారత్ దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టిందన్న అంశంపై అమెరికా మీడియాలో వార్తలు వెల్లువలా వచ్చాయి. శ్వేతసౌథం ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేఖ వెంబడి ఇరుదేశాల సైనికులమధ్య గత ఏడాది డిసెంబరునెలల్లో ఘర్షణ చోటుచేసుకోగా రెండుదేశాలకు చెందినపలువురు సైనికులు గాయపడ్డారు. తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్‌త్సే వద్ద గత ఏడాది డిసెంబరు 9న జరిగిన ఘర్షణ వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి.భారత్‌తోపోలిస్తే చైనా సైనికులు చాలా ఎక్కువమంది ఈఘర్షణలో గాయపడినట్లు తేలింది. సరిహద్దువద్దచైనా సైన్యం చొరబాటుకు సిద్ధంగా ఉందంటూ దేశ మిలిటరీ ముందుగానేభారత్‌కు సమాచారం ఇచ్చిందని అమెరికా మీడియా కథనం ఇపుడు సంచలనంగా మారింది. భారత్ అమెరికా సైన్యాలమధ్య సహకార విజయానికి ఇదొక నిదర్శనంగా రక్షణరంగ నిపుణులు చెపుతున్నారు. అమెరికా తొలిసారిగా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ చొరబాటుకు ముందు చైనా స్థావరాలు, బలగాలపై భారతీయ మిత్రులకు వివరాలను అందించింది. అరుణా చల్‌ప్రదేశ్‌ప్రాంతంలో ఎన్ కౌంటర్ గురించి గతంలో నివేదించని యుఎస్ ఇంటెలిజెన్స్ సమీక్షపై తెలిసిన విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సమాచారంలో చర్య తీసుకోదగిన శాటిలైట్ ఫోటోలు ఉన్నాయి. అమెరికా ఇంతకు ముందు భారత సైన్యంతో పంచుకున్న వాటికంటే మరింత వివరంగా పంపిణీచేసినట్లు భారత్ ఇంటెలిజెన్స్ కూడా అంగీకరిస్తోంది.

# నా భార్యను దోమలు కుడుతున్నాయ్ సాయం చేయండి

## ఆసుపత్రిలో చేరిన భార్యకోసం పోలీసులకు భర్త ట్వీట్

**చందౌసి(యుపి),మార్చి 22:** గర్భవతి అయిన తన భార్య ప్రసవంకోసం చందౌసీలోని ఆసుపత్రిలోచేర్పించానని, అయితే అక్కడ దోమలు ఎక్కువ కుడుతున్నాయని, సాయంచేయాలంటూ యుపి పోలీసులను ట్వీట్‌చేసిన భర్తకు పోలీసులు సముచితరీతిలో స్పందించారు. అసద్‌ఖాన్ అనే వ్యక్తి తన భార్యను హరిప్రకాష్ నర్సింగ్ హోమ్‌లో ప్రసవం కోసం చేర్పించాడు. పురిటి నొప్పులు ఓపక్క బాధ ఎడుతుంటే మరోపక్క దోమలు కుడుతున్నాయని ఆతడు ఆందోళన చెందాడు. రాత్రి 2.45 గంటలు కావడంతో వెంటనే ఆతడికి ఆలోచన వచ్చి యూపి పోలీసులకు ట్వీట్ చేసాడు. 112కు కాల్‌చేసి తన బాదను వెళ్లబోసుకున్నాడు. యుపి పోలీసులకు తన ట్వీట్‌లో తనభార్య లిటిల్ ఏంజెల్‌కు జన్మనిచ్చిందని, ఆమెకు నొప్పులతో పాటు ఇపుడు విపరీతంగా దోమలు కుడుతున్నాయంటూ ట్వీట్‌చేసాడు. కొంతమేర తనకు మార్టీన్ కాయిల్ సాయంచేయాలని కోరుతూ ట్వీట్‌చేసాడు. రాజ్‌మొహల్లా ప్రాంతానికి చెందిన అసద్ యుపి పోలీసులు స్పందించిన తీరుకు కృతజ్ఞతలు తెలిపాడు. ట్వీట్‌చూసిన పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఆతనికి వెంటనే మస్కిటో కాయిల్‌ను అందచేసారు. తాను ట్వీట్‌చేసిన పది15 నిమిషాలకే యుపి పోలీసులు స్పందించి తన ఆసుపత్రికి వచ్చిమరీ కాయిల్ అందించారని, యుపి పోలీసులు, సంభాల్‌పోలీసులు, 112పోలీసుల సాయాన్ని మరిచిపోలేనంటూ అసద్‌ఖాన్‌మరో ట్వీట్‌చేసాడు.



# 'ఏదైనా జరగొచ్చు' ఐసిసిని హెచ్చరించిన రష్యా

**క్యీవ్, మార్చి 22:** రష్యా భద్రతా మండలి డిప్యూటీ చైర్మన్ డిమిత్రి మెద్వెదేవ్ అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి)కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఐసిసి ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై అరెస్ట్ వారెంట్ జారీచేసిన నేపథ్యంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పుతిన్ విధేయుడైన మెద్వెదేవ్ టెలిగ్రామ్‌లో పెద్ద మనుషులు, ప్రతి ఒక్కరూ దేవునికి, క్షిపణి దాడులకు జవాబుదారీగా ఉంటారు. ఉత్తర సముద్రంలో రష్యన్ యుద్ధనౌక నుంచి రాబోయే హైపర్‌సోనిక్ ఓనిక్‌లు హేగ్‌లోని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపై క్షిపణి పడవచ్చు. ఐసిసి న్యాయమూర్తులు ఆకాశం వైపు ఓ కన్నేసి ఉంచాలని వార్నింగ్ ఇచ్చారు. ఐసిఐసిఐ కోర్టును దయనీయమైన అంతర్జాతీయ సంస్థ అని పేర్కొన్నాడు. గత యేడాది ఫిబ్రవరిలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి పిల్లలను చట్టవిరుద్ధంగా బహిష్కరించడం, ఉక్రెయిన్ భూభాగం నుంచి రష్యన్ ఫెడరేషన్‌కు ప్రజలను చట్టవిరుద్ధంగా బదలీ చేయడం వంటి అనుమానాలపై పుతిన్‌ను అరెస్టు చేయాలని ఐసిసి పిలుపునిచ్చింది. గత యేడాది కాలంగా ఉక్రెయిన్ మీద రష్యా యుద్ధం ప్రకటించిన విషయం విదితమే. అయితే యుద్ధం ముసుగులో పలు నేరాలు జరుగుతున్నాయని వాటికి పుతిన్ కారణమని ఐసిసి ఆరోపించింది. అయితే ఉక్రెయిన్‌లో ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడలేదని రష్యా ఐసిసి ఆరోపణలను ఖండించింది. ఇదిలా ఉండగా, ఈ అరెస్టు వారెంట్‌పై రష్యా ప్రభుత్వం ఐసిసి అధికార పరిధిని అంగీకరించేది లేదని స్పష్టం చేసింది. మరోవైపు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీచేయడంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమర్థించారు.





# తాజ్ చూపించి తల్లి కోరిక తీర్చిన తనయుడు!

**న్యూఢిల్లీ, మార్చి 22:** ప్రపంచానికి ప్రేమకుల చిహ్నమే కావచ్చు. గుజరాత్ రాష్ట్రంలోని కచ్ జిల్లా ముంద్రా ప్రాంతవాసి మహ్మద్ ఇబ్రహీంకు మాత్రం అమ్మ జాపకాల గుర్తుగా మిగిలిపోతుంది. 32 ఏళ్లుగా మంచానికే పరిమితమైన రజియా 85 తాజ్‌మహల్‌ను చూడాలన్న తన చిరకాల వాంఛను కుమారుడి ముందు వెలిబుచ్చింది. నడవలేని స్థితిలో ఉన్న ఆమెను ఇబ్రహీం దంపతులు ఆగ్రాకు తీసుకువచ్చారు. ఇందుకోసం దాదాపు 1,200 కిలోమీటర్లు రోజంతా ప్రయాణం చేశారు. తల్లిని స్ట్రెచర్‌పైనే తిప్పుతూ తాజ్‌మహల్ మొత్తం చూపించారు. నిస్తేజంగా పడున్న రజియా ఆ పాలరాతి నిర్మాణాన్ని చూసి ఓ చిరునవ్వు నవ్వారు. తన తల్లి కోరిక తీర్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఇబ్రహీం తెలిపారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఇబ్రహీం దంపతులు మంచి పని చేశారని పలువురి నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

# బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు 8మంది మృతి, 15 మందికి తీవ్రగాయాలు

**కాంచీపురం, మార్చి 22:** తమిళనాడులోని కాంచీపురం జిల్లాలో ఘోరప్రమాదం చోటుచేసుకుంది. బాణాసంచా తయారీ యూనిట్‌లోపేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు దుర్మరణం పాలయ్యారు. మరో 15 మంది గాయపడ్డారు. వీరిలో పలువురిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పేలుడు ధాటికి సమీపంలో ఉన్న నాలుగు పూరిళ్లు ధ్వంసం అయ్యాయి. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో 35 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందగానే పోలీసులు, ఫైర్‌సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఫైరింజన్లతో మంటలను ఆర్పేందుకు యత్నిస్తున్నారు. పేలుడు ధాటికి భవనం కుప్పకూలింది. శిధిలాల్లో చిక్కుకున్నవారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తమిళనాడు ఫైర్ సర్వీసెస్ డిజిపి అభాష్‌కుమార్ తెలిపారు.
కాంచీపురంనుంచి సుమారు పది కిలోమీటర్ల దూరంలో వజ్టోట్టంవద్ద ఉంది. యూనిట్‌కు సరైన లైసెన్సులు కూడా ఉన్నాయని అధికారులు చెపుతున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ రెండో ర్యాంకు స్థాయి అధికారి హతం!



**ఇస్లామాబాద్, మార్చి 22:** పాకిస్థాన్‌కు చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐలో రెండో అత్యున్నత అధికారిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఐఎస్ఐలో బ్రిగేడియర్ హోదాలో పనిచేస్తున్న ముస్తఫా కమాల్ బార్కీ ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు ఇంటర్ సర్వీస్ పబ్లిక్ రిలేషన్స్ పేర్కొంది. ఈ ఎన్‌కౌంటర్ దక్షిణ వజీరిస్థాన్‌లోని అంగూర్ అడ్డలో చోటు చేసుకొన్నట్లు తెలిపింది. ఈ ఎన్‌కౌంటర్‌ను ముస్తఫా లీడ్ చేస్తుండగా తూటాలు తగిలినట్లు వెల్లడించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ముస్తఫా కౌంటర్ ఇంటెలిజెన్స్ వింగ్‌కు నాయకత్వం వహిస్తున్నట్లు పాక్ పేర్కొంది. ముస్తఫా క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారి కాదు. ఆయన ప్రయాణానికి సంబంధించిన కచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఉగ్రవాదులకు లీకైంది. దీంతో వారు ఆయన్ను చుట్టుముట్టడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. తెహ్రీక్ ఇ తాలిబన్లపై పాకిస్థాన్ చేస్తున్న పోరాటంలో ఇదో పెద్ద ఎదురుదెబ్బ. ముస్తఫా మృతికి పాక్ విదేశీ వ్యవహారాల మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ సంతాపం తెలిపారు. ఉగ్రవాదులు భారీ మూల్యం చెల్లిస్తారన్నారు. మరోవైపు పాక్ ప్రతిపక్ష నేత ఇమ్రాన్‌ఖాన్ కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో పోలీసులు, రక్షణ దళాలను లక్ష్యంగా చేసుకొని ఉగ్రదాడులు గణనీయంగా పెరిగిపోయాయి. ఇటీవల పెషావర్‌లోని మసీద్‌లో జరిగిన బాంబు పేలుడులో దాదాపు 100 మంది పోలీసులు మృతి చెందారు.

# ఆధార్‌తో ఓటర్ ఐడీ లింక్ గడువు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 22:** దేశంలో ఎన్నికల అక్రమాల నియంత్రణకు గుర్తింపు కార్డుగా ఉన్న ఆధార్ కార్డు ఐడీని ఓటర్ కార్డుతో అనుసంధానం చేసేందుకు కేంద్రం విధించిన గడువు ఈ నెలాఖరుతో పూర్తవుతోంది. దీంతో బుధవారం మరోసారి ఈ గడువును పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఆధార్-ఓటర్ ఐడీ అనుసంధానంలో ఎదురవుతున్న ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం గడువు పెంపు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆఆర్ కార్డుతో లింక్ చేసేందుకు విధించిన గడువు ఈ నెలాఖరుతో పూర్తికానున్న నేపథ్యంలో కేంద్ర న్యాయశాఖ తాజాగా మరో యేడాది పాటు ఈ గడువు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. దీని ప్రకారం ఈ గడువు 2023 ఏప్రిల్ 1 నుంచి వచ్చే యేడాది మార్చి 31 వరకూ పెంచింది. దీంతో మరో యేడాది పాటు ఆధార్‌ఇఓటరు కార్డు లింక్ చేసుకునేందుకు జనానికి అవకాశం దొరికింది. దేశవ్యాప్తంగా ఆధార్ కార్డుల ఐడీతో ఓటరు కార్డు ఐడీతో అనుసంధానించేందుకు వీలుగా కేంద్రం జనం నుంచి వివరాలు సేకరిస్తోంది.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ భయాందోళనలు

## 68.27 కోట్లకుపెరిగిన కరోనాకేసులు 68.21 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 22:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ ఉధృతం అవుతున్నాయి. భారత్‌లోనే కాకుండా ఇతర దేశాల్లోకూడా కొత్తకేసులు పెరుగుతుండటంతో ఉపవేరియంట్లప్రభావంగానే వైద్యరంగ నిపుణులు భావిస్తున్నారు. బుధవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.21 లక్షలమందిచనిపోయారు. మరో 40,108 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.57 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.02 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.73 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.26 లక్షలమందిచనిపోయారు. మరో 6472 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.30 కోట్లవరకూ ఉంటే మరో 23.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా 12.54కోట్లకుపైగా నమోదుకాగా 16.18 లక్షల మరణాలు సంభవించాయి. మరో 7330 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.08 కోట్లకుపైగా నమోదుకాగా 29.15 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,525 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.82 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.52 లక్షలమంది చనిపోయారు. మరో 10,178 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,20,149 మంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరాంగానే మారుతోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,633 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,68,758మంది ఆందోళనకరపరిస్థితుల్లో ఉన్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,500 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ ఉంటే 1,26,720 మందిపరిస్థితి విషమంగా ఉంది.

# రంజాన్ నమాజులకు సన్నాహాలు

## అల్లాహ్ వరాల జల్లుకు ఇదో అవకాశం

## నేటి నుంచి రంజాన్ నెల ప్రారంభం

**(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)** నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుంది. నెలవంకను చూసిన వెంటనే తరావీహ్ నమాజ్‌ను ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం కానున్నాయి. వేసవి కాలంలో వచ్చిన ఈ రంజాన్ ఉపవాసదీక్షల్ని అకుంఠిత దీక్షతో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిగురువులు చైతన్యవంతుల్ని చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆచరించే పండుగల్లో మొదటిది రంజాన్.రంజ్ అంటే దహించటమని అరబ్బీలో అర్థం. జాన్ అంటే ప్రాణమంటారు. అంటే మానవునిలోని చెడును దహింపజేయటమని



అర్థం. మానవుడు నిత్యం పాపాల్ని చేస్తూ జీవితాన్ని గడుపుతుంటాడు. అయితే తాను చేసే తప్పుల్ని మన్నించి ఇక మీదట తాను దైవ మార్గాన నడుచుకుంటానని అల్లాహ్ వద్ద దీనవందనంతో,అశ్రునయనాలతో మోకరిల్లి క్షమాబిక్ష అడిగే పవిత్ర మాసం రంజాన్ అంటారు. ఈ నెలలో తాను ఆచరించే ఆధ్యాత్మిక చింతనకు ఒక్కొక్క మంచిపనికి 70రెట్లు ప్రతిఫలం లభిసు_్తంది. అన్ని మాసాల కన్నా రంజాన్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. మానవుడు ఆచరించాల్సి న ఐదుసూత్రాల్లో నాలుగు ఆచరించే అవకాశం లభించిందని చెప్పవచు ్చ. ఈమాన్ (కలిమా,)నమాజ్,రోజా,జకాత్‌ల ఆచరణకు రంజాన్ మాసంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. అయితే హజ్ అనేది ఐదో సూత్రం ఇది ధనవంతులు నిర్వహించే అవకాశం ఉంది. కాబట్టి దీనిని బక్రీద్ మాసంలో అవకాశం కల్పించబడింది.దీనివల్ల మానవుడు సంపూర్ణ మానవతా వాదిగా, మానవరూపంలోని దైవదూత గుణసంపన్నుడుగా పరివర్తన చెందాలన్నది లక్ష్యం.అందుకే అల్లాహ్ సృష్టిలో ఏ జీవరాశికి ఇవ్వనటువంటి బుద్ధి కుశలత,విచక్షణ మానవునికి ప్రసాదించాడు.

దివ్య ఖుర్ఆన్ అందిన దివ్యమాసం!

ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే దివ్యఖుర్ఆన్' మానవాళికి అ ందించిన దివ్యమాసం రంజాన్.ఈ రోజు ప్రాధాన్యతకు సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో సూరాయే ఖదర్‌లో పేర్కొన్నారు. ముస్లింలు పవిత్రంగా భావించే మరో మూడు గ్రంధాలు, ఇంజిల్, తవారత్, జబుర్‌లలో కొన్ని అంశాలను సవరణలు చేసారు. కానీ దివ్యఖుర్ఆన్ సరాసరి అల్లాహ్ నుంచి అందిన నజరానాగా చెప్పబడుతుంది. కాబట్టి ఈ గ్రంధానికి ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొన్న్ఞీ ఇన్నాఅన్న లన్నా' అనే సూరానుఞ సూరా ఖదర్'- అంటారు. దివ్యఖుర్ ఆన్‌లో మొత్తం 114 సూరాలు(మంత్రాలు),6666 ఆయాత్‌లు ఉన్నాయి. ఈ సూరాలో ఇలా పేర్కొనబడి ఉంది. ఓ మానవులారా. విధి విధానాలకు సంబంధించి ఓ పవిత్ర గ్రంధం దివ్యఖుర్ఆన్‌ను మీకు అందించాను. దివ్య మాసం రంజాన్ అని గుర్తించండి చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లెలలాఅలైహోసొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చ.తప్పక అనుసరించాల్సి న మాసంగా రంజాన్‌గా భావిస్తారు.పవిత్రదివ్యఖురాన్ దివి నుంచి భువికి వచ్చిన పవిత్ర మాసం కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు. ప్రతి మసీదులో ఇస్లాం మత వ్యాప్తికి కృషి చేసిన ప్రవక్తల గురించి చిట్టచివరి ప్రవక్త సేవల్ని సోదాహరణంగా వివరిస్తారు. అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సిన ఉపవాసదీక్షలను(రోజా)గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సిన నియమనిబంధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలను తెలిపారు. మీరు తెలిసి తెలియక చేసిన పాపాలకు నిష్కృతికి ఆధ్యాత్మిక చింతన దీక్షలు ఎంతో అవసరం. రాత్రి నుంచి సూర్యోదయం వరకు ఈ విధంగా నా దూతలు నా గురించి తపించే నా భక్తుల మనోర్థాల్ని తీర్చుటకు వస్తారని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని స్వర్గప్రాప్తి కోసం కృషి చేయమని పేర్కొన్నారు. ఇలాంటి రాత్రి మరొకటి లేదని స్పష్టం చేసారు.

తరావీహ్ ప్రాధాన్యత:

రంజాన్ మాసానికి ముందు షాబాన్ మాసం వస్తుంది.ఈ మాసం దైవ ప్రవక్తమహమ్మద్ సొల్లాలాల్లాహు సూచించే మార్గదర్శకాలు అవకాశం అయితే రంజాన్ మాసం వస్తుందనే ముందు పిలుపుగా చెప్పవచ్చు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఆచరించే నమాజుల్లో రాత్రి వేళల్లో నిర్వహించే తరావీహ్ నమాజ్ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రతి ఒక్కరు రాత్రి వేళల్లో దివ్యఖుర్ ఆన్‌లోని 30 కాండాల్లో ఒక్కొక్క కాండాన్ని పఠిస్తారు.ఈ నమాజ్‌లను ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా ఆచరిస్తారు. ఉత్తర భారత దేశంలో ముస్లింలు ఒక నెలలో పది సార్లు దివ్యఖుర్ ఆన్‌ను పఠించి తరావీహ్ నమాజు ఆచరిస్తారు. కానీ తిరుపతిజిల్లాలోని మసీదుల్లో రోజుకొక కాండం చొప్పున పఠిస్తారు. 27 రోజుల్లో 30 కాండాల్ని పూర్తి చేస్తారు. 27వ రాత్రిఞ ఁషబ్బెఖదర్"అంటారు.

ఉపవాసదీక్షల ప్రాధాన్యత:

దివ్యఖురాఆన్‌లోని సూరా 2-183లో ఇలా పేర్కొనబడింది.విశ్వాసం కల్గిన మానవులారా! పూర్వ ప్రవక్తల అనుయాయులకు ఏ విధంగా ఉపవాస దీక్షలు విధిగా విధించబడ్డాయో అలాగే ప్రస్తుతం ఉపవాసాలు విధిగా పాటించాలని నిర్ణయించినట్లు దీని వల్ల భయభక్తులు కల్గుతాయి. ఇంతటి చారిత్రక ప్రాధాన్యత సామాజిక భావం కల్గినటువంటి ఉపవాసాల ముఖ్యోద్దేశ్యాల్ని, లక్ష్యాల్ని అల్లాహ్ స్పష్టంగా విశదీకరించారు.నైతిక మానవీయ విలువల్ని బాధ్యతా భావాన్ని పెంపొందించుటకే వీటిని ఫరజ్‌గా ఆదేశించారు.ఉపవాస దీక్షల్ని పాటించే వారు కొన్ని నియమనిబంధల్ని ఆచరించాల్సి ఉంటుంది. దినమంతా ఉపవాస దీక్ష ఆచరించే వారు అబద్ధమాడరాదు.ఇతరుల్ని దూషించరాదు. ఇతరుల గురించి చెడుగా మాట్లాడరాదు. పరదూషణ చేయరాదు.దేవుని ధ్యానంలో సత్యసంధతతో నడుచుకోవాలి. మానవుడు కామ,క్రోధ,మద, మాశ్చార్యాల్ని అణచుకొని దీక్షను పాటించటం వల్ల ఆరోగ్యపరంగా కూడా ఎంతో మేలు చేకూరుతుందని దివ్యగ్రంధాల్లో పేర్కొన్నారు.

ఆచరించాల్సి న విధి విధానాలకు ప్రాధాన్యత:

చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లెలలాఅలైహోసొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చతప్పక అనుసరించాల్సి న మాసంగా రంజాన్‌గా భావిస్తారు.పవిత్రదివ్యఖురాన్ దివి నుంచిభువికి వచ్చిన పవిత్ర మాసం కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు. ప్రతి మసీదులో ఇస్లాం మత వ్యాప్తికి కృషి చేసిన ప్రవక్తల గురించి చిట్టచివరి ప్రవక్త సేవల్ని సోదాహరణంగా వివరిస్తారు. అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సి న ఉపవాసదీక్షలను(రోజా)గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సి న నియమనిబంధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సి న నియమాలను తెలిపారు.



# రాగిజావ పంపిణీలో గందరగోళం

**రాగిజావ తయారీపై కొరవడిన అవగాహన - పాఠశాల ప్రధానోపాధ్యాయుల్లో అయోమయం- తయారీకి మార్గదర్శకాలు, శిక్షణలపై కనిపించని స్పష్టత - ప్రార్థనకు ముందే పంపిణీ - వారానికి మూడు సార్లు విద్యార్థులకు అందజేత**

**కోసిగి, మార్చి 22, ప్రభాతవార్త** పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు జగన్ సర్కార్ రాగిజావ పథకాన్ని అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంది.. ఇందులో భాగంగా వారంలో మూడు రోజులు అంటే మంగళవారం, గురువారం, శనివారంలలో ఈ రాగిజావను పాఠశాలలో జరిగే ప్రార్థనకు ముందే పిల్లలకు అందించాలి.. గతంలో ఈ పథకం పలుమార్లు వాయిదా పడగా, ఎట్టికేలకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.. దీంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పలు పాఠశాల విద్యార్థులకు మంగళవారం నుంచే రాగిజావను పంపిణి చేసారు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కో విద్యార్థికి 150 గ్రాముల ప్రకారం జావను పంపిణీ చేసారు.. అయితే ఈ రాగిజావ తయారీకి సంబందించి సరైన మార్గదర్శకాలు, శిక్షణ లేకపోవడంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అయోమయానికి గురవుతున్నారు.. రాగిజావ తయారు, పంపిణీ, గ్లాసులు తదితర అంశాలపై నేటి వరకు ప్రభుత్వం నుండి స్పష్టత కనిపించడం లేదు".. పాఠశాల విద్యార్థులకు మంగళవారం నుంచి రాగిజావను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే రాగిజావ తయారు చేయడానికి వంట మనుషులను ఎలా సిద్ధం చేసుకోవాలి వంటి వాటిపై ఉన్నత స్థాయి నుంచి ఎలాంటి స్పష్టత రాలేనట్లు తెలుస్తోంది.. దీంతో ప్రధానోపాధ్యాయుల్లో గందరగోళం నెలకుంది. వారంలో మూడు రోజుల పాటు పంపిణీ చేయాలని ఖరారుతో పాటు దాని తయారీకి అవసరమైన రాగిపిండి, బెల్లం మాత్రమే పాఠశాలలకు పంపారు.. విద్యార్థులకు దాన్ని సకాలంలో తయారు చేసి ఇవ్వటానికి సంబంధించి వంట మనుషులు, టీచర్ల భాగస్వామ్యం గురించి తెలియజేయక పోవడంతో అటు ప్రధానోపాధ్యాయుల్లో, ఇటు ఉపాధ్యాయుల్లో అయోమయం నెలకుంది.. పిల్లలు ఇప్పటి వరకు పాఠశాలలకు కేవలం తమ వెంట మంచినీటి బాటిల్స్‌ను మాత్రమే తెచ్చుకుంటున్నారు.. భోజనం చేయడానికి పాఠశాలల్లోనే ప్లేట్లు ఉంటున్నాయి.. విద్యార్థులే ఇంటి నుండి గ్లాసులు తెచ్చుకుంటే తప్ప రాగిజావను పంపిణీ చేయలేరు.. గ్లాసులు కడుక్కోవటానికి సరిపడ్డ నీళ్ల పాఠశాలల్లో ఉండవు..కొన్ని చోట్ల మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా తాగటానికి మాత్రమే నీరు అందుతున్నాయి.. దీంతో ప్రభుత్వం నీటి సమస్యకు పరిష్కారం చూపాల్సి న అవసరం ఉంది..

రాగిజావ ఎలా పంపిణీ చేయాలి:-

రాగిజావ వేడికి స్టీల్ గ్లాసు తప్పనిసరిగా అవసరం.. ఒకవేళ విద్యార్థులు ఇంటి నుంచి స్టీల్ గ్లాసు తెచ్చుకోకపోతే ప్లాస్టిక్ లేదా పేపర్ గ్లాసులను ప్రభుత్వం ఇస్తే తప్ప దాన్ని అందరు విద్యార్థులకు పంపిణీ చేయలేని పరిస్థితి.. కానీ పాఠశాల విద్యాశాఖ నుంచి ఇప్పటి వరకు వీటికి సంబందించి ఎలాంటి ఆదేశాలు వెలువడలేదు.. దీంతో గ్లాసులు రాకపోయే సరికి హెచ్ఎంలు ఆందోళన చెందుతున్నారు.. జావ వేడడికి పేపర్ గ్లాసు, ప్లాస్టిక్ గ్లాసులు లీక్ అవుతాయని వాటిల్లో పోయడం కష్టమని మరోవైపు ఆందోళన చెందుతున్నారు.. వేడివేడి జావ జారిపడినా, లేక లీకై పడినా విద్యార్థి శరీరం కాలుతుంది.. వీటన్నింటి దృష్ట్యా రాగిజావ పంపిణీ విషయంలో అనేక జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని అంటున్నారు..

పాఠశాల ప్రార్థనకు ముందే రాగిజావ:-

పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం తయారు చేసినందుకు ప్రభుత్వం వంట మనిషికి రూ. 3వేల చొప్పున గౌరవ వేతనం మాత్రమే ఇస్తున్నారు.. పప్పులు, నూనె, కూరగాయలు తదితర వాటి కోసం ఒక్కో విద్యార్థికి రూ.8 చొప్పున చెల్లిస్తున్నారు.. దీంతో వంట మనుషులే బియ్యం మినహా మిగిలిన అన్ని సరుకులు తీసుకొచ్చి మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్నారు.. వారు ఉదయం 9.30 గంటలకు వచ్చి 12 గంటల్లోపు వంటను సిద్ధం చేస్తారు.. ఆ తర్వాత ఉపాధ్యాయుల సమక్షంలో పిల్లలకు భోజనం వడ్డిస్తారు.. అయితే రాగిజావను మాత్రం ఉదయం ప్రార్థనకు ముందు అంటే ఉదయం 8.45 గంటలకే విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆదేశాల ఇచ్చారు.. దీంతో ఉదయం 8 గంటలకే వంటమనిషి వస్తేకానీ రాగిజావ సిద్ధం చేయలేరు..అంతేకాక పెద్దపెద్ద పాఠశాలల్లో అయితే మరీ కష్టం.. ప్రస్తుతం టీచర్లు 9 గంటలకు బడులకు చేరుకుంటున్నారు.. వచ్చి రాగానే ముఖ హాజరు నమోదు చేస్తున్నారు.. టీచర్ల భాగస్వామ్యం లేకుండా పిల్లలకు రాగిజావ పంపిణీ చేయలేమని, అలా ఇవ్వాలంటే వారు అరగంట ముందే బడికి రావాల్సి ఉంటుంది.. వీటన్నింటిపై ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని హెచ్ఎంలు కోరుతున్నారు.. పాఠశాలల్లో రాగిజావ పథకం ఏ మేరకు విజయవంతమవుతుందో వేచి చూడాలి ్సందే మరి.

# ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ, వసంతలక్ష్మి దంపతులకు డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ అవార్డు బహూకరణ

## - బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో ఉగాది వేడుకలు

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** కలకత్తాలో ఈనెల 18వ తేదీన జరిగిన అంతర్జాతీయ స్థాయి అవార్డుల ప్రధానోత్స వానికి హాజరుకాలేకపోయిన బలుసుపాడు శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి ్మ గురు దంపతులను వెతుక్కుంటూ అవార్డు కమిటి బృందంతో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడుకు బుధవారం విచ్చేసింది. నేపాల్ తొలి ఉపాధ్యక్షులు పరమానంద్ ఝూ వేలాదిమంది భక్తుల సమక్షంలో వెంకటరమణ-వసంతలక్ష్మి ్మ గురు దంపతులకు అత్యంత ప్రతిష్టాత్మక డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ అవార్డును బహూకరించారు. కలకత్తాకు చెందిన డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ ఫౌండేషన్ వారు సంస్కృతి-సంప్రదాయాలు-సేవ కార్యక్రమాల నిర్వహణలో నిస్వార్ధపరులను గుర్తించి అవార్డును ప్రధానోత్స వాలు నిర్వహిస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వెంకటరమణ-వసంతలక్ష్మి ్మ గురు దంపతులు ఈ పురస్కారానికి ఎంపిక కావటం, ఫౌండేషన్ నిర్వాహకులే అతిధులుగా మారుమూల గ్రామమైన బలుసుపాడుకు విచ్చేసి అవార్డును అందజేయటం చారిత్రాత్మకంగా అతిధులు పేర్కొన్నారు. అంతేకాకుండా త్వరలో లండన్‌లో అవార్డుల పురస్కార వేదికను ఏర్పాటుచేసి బ్రిటన్ ప్రధాని చేతుల మీదుగా కూడా వెంకటరమణ-వసంతలక్ష్మి ్మ గురు దంపతులకు మరోక విశిష్ట అవార్డును అందించనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు సభలో ప్రకటించారు. ఉత్తమ నాయకత్వంతో, అత్యుత్తమ దౌత్యంతో భారతదేశం అభివృద్ధి దిశగా పయనిస్తోందని, నేపాల్ దేశం తమ అవసరాలకోసం 70 శాతం వరకు భారత్‌పైనే ఆధారపడి ఉన్నదని నేపాల్ తొలి ఉపాధ్యక్షులు పరమానంద్ ఝూ అన్నారు. బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో బుధవారం జరిగిన అవార్డు ప్రధానోత్స వం, ఉగాది పర్వదిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సభలో ఆయన ప్రసంగిస్తూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో ఉన్నతమైనవని, ఆధ్యాత్మిక దృష్టి, ధర్మాన్ని ఆచరించే సంకల్పం కలిగిన బలుసుపాడు వంటి గ్రామ ప్రాంతానికి విచ్చేయం తనను ఎంతగానో



వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులకు డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ అవార్డును బహూకరిస్తున్న నేపాల్ తొలి ఉపాధ్యక్షులు పరమానంద్ ఝూ, పలు రాష్ట్రాల నుండి విచ్చేసిన ఆధ్యాత్మిక, భారతీయ సనాతన ధర్మ ప్రతినిధులు

ప్రభావితం చేసిందని ఆనందం వ్యక్తంచేశారు. కలకత్తాలో జరిగిన అంతర్జాతీయ అవార్డు ప్రధానోత్స వానికి వెంకటరమణ దంపతులు హాజరుకాలేకపోవటంతో తమ బృందం వారికి అవార్డు ప్రధానం చేసేందుకు తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చామన్నారు. గత 25 సంవత్స రాలుగా వెంకటరమణ-వసంతలక్ష్మి ్మ దంపతులు ధర్మ కార్యక్రమాలను నిర్వహించటం, ఆర్తులను ఆదుకోవటం, విశేషమైన సేవా కార్యక్రమాలను నిర్వహించటం సామాన్యమైన విషయం కాదన్నారు. అవార్డు గ్రహీత తాత్వికులు వెంకటరమణ ప్రసంగిస్తూ సద్గురు శ్రీశివానంద భగవాన్ల అనుగ్రహంతో తాము శ్రీగురుధామ్‌ను ఏర్పాటుచేసుకుని తద్వారా భక్తుల భాగస్వామ్యంతోనే సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నామన్నారు. ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక సేవలు అందించటం సామాజిక బాధ్యతగా స్వీకరించామన్నారు. ఈ అవార్డు ఈప్రాంతంలోని ధర్మాత్ములు, నిస్వార్ధంగా ధర్మాన్ని ఆచరిస్తూ, ఆచరింపజేస్తూ, ప్రచారం చేస్తున్న భక్తులందరికి వర్తిస్తుందన్నారు.

# చేతికొచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆందోళనలో రైతులు

**తొట్టంబేడు, మార్చి 22 ప్రభాతవార్త** ధాన్యాగారంగా తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి,సత్యవేడు ఉన్నాయి. ఏడాదిలో కనీసం రెండు పంటలు పండించుకుంటూ పల్లెసీమల్ని పచ్చగా తీర్చి దిద్దుకున్నారు. అలాంటి రైతు పరిస్థితి నేడు దయనీయంగా మారింది. ఓవైపు తెలుగుగంగ, మరో వైపు వర్షాధారపంటలతో తులతూగే నియోజకవర్గంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక తల్లడిల్లుతున్నారు. దీనికి తోడు ఈప్రాంతాల్లో ఆకాల వర్షాలు భయభ్రాంతుల్ని చేస్తున్నాయి.సాధారణంగా ఈ ప్రాంతాల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తాయి.కానీ ఈ ఏడాది డిసెంబర్‌లో వర్షాలు కురవడంతో సుమారు వారం రోజుల పాటు ఈనెలలో కూడా వర్షాలు పడడంతో ఎడతెరపి లేని వర్షాలతో పండిన పంట నేలవాలి కొందరు కోత దశలో వర్షాలు పడడంతో పంటచేతికి వస్తుందా?లేదా? అని సందిగ్ధంలో ఉన్నారు. ధాన్యాన్ని సేకరించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సి న సింగిల్‌విండో అధికారులు మాత్రం నామమాత్రంగా ఆర్‌బికెల నుంచి సేకరిస్తున్నారు.

చేతికొచ్చిన పంటకు గిట్టుబాటు ధరల్లేక . . .

ప్రస్తుత సీజన్‌లో నీటి సదుపాయం ఉన్న రైతులు సుమారు 17వేల హెక్టారుల్లో వరి పంటను పండించారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో జిలకరమసూర, ఆర్‌ఎన్‌ఆర్, 1224 రకాలు అత్యధికంగా పండించారు. జిలకర మసూర 80కిలోల బస్తా రూ.1600లు, ఆర్‌ఎన్‌ఆర్‌లు 80కిలోల బస్తా రూ.1,300లు, 1224 రకం 80కిలోల బస్తా రూ.1,300లు పలుకుతోంది. తొట్టంబేడు మండలంలోని కన్నలి పరిసరాలు అత్యధికంగా వరి పంటను పండించారు. రైతులు పంటలు వేసినపుడు అన్ని కొరతలే. అయితే రైతులు రేయింబవళ్ళు పండించిన పంటను అమ్ముకొనుటకు ఎన్నో తిప్పలు పడాల్సి వస్తుంది. ప్రస్తుతం చేతికొచ్చిన పంటల్ని అమ్ముకొనుటకు రైతులు పడుతున్న తిప్పలు వర్ణనాతీతం. ముఖ్యంగా గిట్టుబాటు ధరలు అభించటం లేదు.దాంతో దళారులకు ధారబోసుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే కొందరు రైతులు కోతలు యంత్రాలతో కోతలు ప్రారంభించగా మరికొందరు రైతులు కూలీలతో వరికోతల్లో నిమగ్నమయ్యారు. వీరి పరిస్థితి కూడా దారుణంగా తయారైంది. ఎక్కడికక్కడ రైతులు తమ పంటను దళారుల సహకారంతో పంటను అప్పటికప్పుడు అమ్మివేస్తున్నారు. ఫిబ్రవరిలో అన్నదాతలకు లెవీ ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ఇవ్వలేదు. దీంతో అన్నదాతలు మిల్లర్లను ఆశ్రయించి పండించిన పంటను అక్కడికక్కడే అమ్మివేస్తున్నారు. పెట్టుబడులు మాత్రం ఎక్కువగా ఉండగా, వానలుపడి చెరువుల్లో నీళ్ళు సమృద్ధిగా ఉన్నాయి. ఇక గంగ కాలువలో కూడా నీరు సమృద్ధిగా ఉంది. ఈసీజన్‌లో ఎకరాకు సుమారు 25-30 బస్తాలు మాత్రమే వచ్చాయని



రోడ్లపై నుంచే వరిధాన్యంను లారీల్లో తరలిస్తున్న దృశ్యం

అన్నదాతలు పేర్కొంటున్నారు.

అడుగడుగునా రైతు దోపిడి:-

సాదారణంగా పంటలు చేతికొచ్చే దశలో ప్రభుత్వం లెవి తీసుకుంటుంది. దాంతోమిల్లర్లు లెవి సేకరిస్తారు.దాంతో రైతుల వద్ద పంటల్నికొనుగోలు చేయటంలో మిల్లర్లు చొరవ చూపటం లేదు. ఇక దళారుల ఆగడాలు ఇంతా అంతా కాదు.అడుగడుగునా రైతుల్ని దోచుకుంటున్నారు. ఇలా గిట్టుబాటు ధరల్లేక ఓ వైపు దళారుల దోపిడితో మరో వైపు అన్నదాతలు తల్లడిల్లుతుంటే పట్టించుకునే దిక్కులేదు. సింగిల్ విండోల ద్వారా ధాన్యం కొనుగోలు సేకరణ చేయాల్సి ఉండగా రైతు భరోసా కేంద్రాల ద్వారా సేకరించామని అధికారులు పేర్కొంటున్నా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదన్నది ప్రశ్నార్ధకంగా మారింది. ఏది ఏమైనా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం శోచనీయం.



## నడిరోడ్డుపై పట్టపగలే అల్లుడ్ని హతమార్చిన మామ

**- కూతురు ప్రేమించి పెళ్లి చేసుకుందనే కారణం.. తమిళనాడు కృష్ణగిరిలో ఘటన !!**

**కుప్పం, మార్చి 22 ప్రభాతవార్త** నెల్రకితం తన కుమార్తె ఓ యువకుడ్ని ప్రేమించి పెళ్లి చేసుకోవడాన్ని ఆ యువతి తండ్రి జీర్ణించుకోలేకపోయాడు.. తన పరువుకు భంగం కలిగిందని భావించిన ఆ తండ్రి నడిరోడ్డుపై పట్టపగలే ద్విచక్రవాహనంలో వెళ్తున్న తన అల్లుడ్ని వెంటాడి మరీ మరికొందరితో కలసి కత్తులతో నడిరోడ్డుపై హతమార్చిన ఉదంతమిది. ఈసంఘటన కుప్పంకు సుమారు యాభై కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లాలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి తమిళనాడు పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి జిల్లా కిట్టంపల్లికి చెందిన జగన్ (26) టైల్స్ ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను తన సమీప బంధువైన అవతనపట్టికి చెందిన శంకర్ కుమార్తె శరణ్య (21)ను ప్రేమించాడు. అయితే వీరి ప్రేమను శంకర్ అంగీకరించలేదు. అయితే వారి బంధువులు, గ్రామస్తుల ప్రమేయంతో గత నెలలో జగన్, శరణ్యలు వివాహం చేసుకున్నారు. ఇది శంకర్ జీర్ణించుకోలేకపోయాడు. మంగళవారం జగన్ తన ద్విచక్రవాహనంలో కృష్ణగిరి - బెంగళూరు జాతీయ రహదారి సమీపంలోని కృష్ణగిరి డ్యామ్ వద్ద వెళ్తుండగా జగన్ మామ శంకర్, మరో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు జగన్‌ను వెంటాడి కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఈ సంఘటనను జాతీయ రహదారిలో వెళ్తున్న పలువురు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. విషయం తెలుసుకున్న కృష్ణగిరి జిల్లా ఎస్పీ సరోజ్ కుమార్ ఠాకూర్ సంఘటనా స్థలిని పరిశీలించారు. ఎస్పీ ఆదేశాలతో కావేరి పట్నం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహంను కృష్ణగిరి ప్రభుత్వాస్పత్రికి పంచనామా నిమిత్తం తరలించారు. కాగా సొంత అల్లుడిని హతమార్చిన శంకర్ కృష్ణగిరి జిల్లా అదనపు మహిళా కోర్టులో లొంగిపోయాడని మిగతా ఇద్దరు నిందితుల వివరాల కోసం అతన్ని పోలీసులు విచారిస్తున్నారు. ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సంఘటన తమిళనాడులో సంచలనం కలిగించింది.

## శింగరకొండలో నూతన భవనం, షాపింగ్ కాంప్లెక్స్ గదులు ప్రారంభం

- పాలక మండలి భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న శిద్దా కుటుంబ సభ్యులు
- ఘనంగా సత్కరించిన పాలక మండలి చైర్మన్ కోట

**అద్దంకి, మార్చి 22, ప్రభాతవార్త** అద్దంకి నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయ అభివృద్ధిలో భాగంగా దాతల సహకారంతో రూ.53 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను బుధవారం నిర్మాణానికి నిధులు సమకూర్చిన దాతలచేతుల మీదుగా ప్రారంభించారు. ఆలయ పాలక మండలి భవనాన్ని రూ.35 లక్షల వ్యయంతో శిద్దా కుటుంబ సభ్యులైన శిద్దా వెంకటేశ్వరరావు, హనుమంతరావులు నిర్మాణం పూర్తి చేయించగా , దేవాలయాన్ని శాశ్వత ఆదాయాన్ని సమకూర్చే విధంగా నిర్ ్మంచిన 10 షాపింగ్ కాంప్లెక్స్ గదులను ఒక్కో గది రూ.1,80 లక్షల వ్యయంతో ఆరు గదులను ఒంటిపులి ఆంజనేయులు, దేరంగుల వెంకటేశ్వర్లు రెండు గదులు బండారు వెంకటేశ్వర్లు, కుంచపు శ్రీనివాసరావు చెరో గది చొప్పున నిర్మించారు. నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైన గదులను వేద పండితులు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం తెలుగు ఉగాది పర్వదినాన స్వయంగా దాతల చేతుల మీదుగానే ప్రారంభిచారు. పాలక మండలి భవనం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ దాతలను పాలక మండలి చైర్మన్ కోట శ్రీనివాసకుమార్ మరియు సభ్యులు, ఈఓ సుభద్ర ఘనంగా స్వాగతించగా ఆలయ అర్చకులు వేదపండితులు దాతలను పూర్ణ కుంభంతో స్వాగతించి ఆలయ మర్యాదలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వరరావు, సూర్యకుమారి, హనుమంతరావు పుష్పలత దంపతులు, నాగభగవత్, ప్రవల్లిక, పాలక మండలి చైర్మన్ కోటశ్రీనివాసరావు నాగలిక్ష్మి దంపతులు, పాలక మండలి సభ్యులు జమ్మలమడక రమాదేవి హనుమంతరావు, కుందుర్తి రజని రాఘవరెడ్డి, వంకాయల సరస్వతి ఒంటిపులి ఆంజనేయులు, దేరంగుల వెంకటేశ్వర్లు, కుపంచపు వెంకటేశ్వర్లు ల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## పేదరికం ప్రతిభకు అడ్డుకాదని నిరూపించిన విద్యార్థిని జింకల గీత

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జెఆర్‌సి-విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థిని జింకల గీత అత్యుత్తమ ప్రతిభ కనపర్చి పేదరికం ప్రతిభకు అడ్డుకాదని నిరూపించించి. దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా



నిర్వహించే ఐఐటి-జెఏఎం 2023 ఫలితాల్లో విశ్వభారతిలో డిగ్రీ పూర్తిచేసిన గీత ఆల్ ఇండియా ర్యాంక్ (ఏఐఆర్) 794 సాధించింది. జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన జింకల నరసింహారావు, విజయలక్ష్మి ్మ దంపతుల కుమార్తె అయిన గీత ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గౌహతి (ఐఐటి-గౌహతి)లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో చేరేందుకు దేశవ్యాప్తంగా నిర్వహించి పోటీపరీక్షల్లో కెమిస్ట్రీ విభాగంలో ఇంత వరకు ఈప్రాంతవాసులెవ్వరూ సాధించని ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. ఐఐటి జెఏఎం ద్వారా పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేసిన వారికి వార్షిక వేతనం అత్యధికంగా రూ.2 కోట్లకుపైనే ఉంటుందని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. ఈసందర్భంగా జెఆర్‌సి కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి, కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, ప్రిన్సిపాల్ కెఎన్ రమేష్, వైస్‌ప్రిన్సిపాల్ జె తిరుపతిరావు, జూటూరి వెంకటేశ్వర్లు (అబ్బులు), నారాయణరావు తదితర సభ్యులు, అధ్యాపకులు గీతను అభినందించారు.

# జాతీయ స్థాయి రైల్వే ఐఆర్‌టిఎస్ సిహెచ్‌ఓడిల బదలీలు

**- ద.మ.రైల్వే పిసిసిఎంగా కెఆర్‌కె రెడ్డి**
**- నైరుతి రైల్వేకు సత్య ప్రకాష్ శాస్త్రిల నియామకం**

**గుంతకల్లు రైల్వే, మార్చి 22 ప్రభాతవార్త:** రైల్వేలో రైళ్ల నిర్వహణ.. రైల్వే ఆదాయ వనరులు పెంపు.. రైళ్ల రాకపోకల.. సమయపాలన.. పర్యవేక్షణ.. ప్రయాణికుల, వినియోగదారులసేవలు వంటి అత్యంత కీలకమైన అంశాలను నిర్ణయించి.. అమలు చేస్తూ.. పర్యటించే ఇండియన్ రైల్వే ట్రాఫిక్ అమలు చేస్తూ పర్యవేక్షించే ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీసు క్యాడర్ (ఐఆర్‌టిఎస్)క్యాడర్‌లో పని చేస్తున్న చీఫ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌లకు స్థాన చలనం కల్పిస్తూ రైల్వే బోర్డు యాజమాన్యం ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పిసిసిఎంగా పని చేస్తున్న జి.జాన్‌ప్రసాద్, అమరావతిలోని రైల్వే క్లైమ్స్ ట్రిబ్యూనల్‌కు టెక్నికల్ సభ్యుడిగా ఎంపిక కావడంతో ఆయన స్థానంలో, దక్షిణ మధ్య రైల్వేలో హెచ్ఎ గ్రేడ్‌లో సిఎఓ (సిస్టమ్స్ )గా పని చేస్తున్న కెఆర్‌కె రెడ్డిని పిసిసిఎంగా నియమించారు. ఆయన స్థానంలో, ప్రస్తుతం నైరుతీ రైల్వే జోన్‌లో పిసిసిఎంగా పని చేస్తున్న ఎఎస్‌రావును బదిలీ చేశారు. సదరన్ రైల్వేలో సిఎఫ్‌టిఎంగా పని చేస్తున్న సత్య ప్రకాష్ శాస్త్రిని, నైరుతీ రైల్వే పిసిసిఎంగా బదిలీ చేశారు. ఇతని స్థానంలోనే సదరన్‌రైల్వేలో ఎస్ఎ గ్రేడ్‌లో సిసిఎం (ఎఫ్.ఎం)గా పని చేస్తున్న ఆర్.మురుగరాజ్‌ను సిఎఫ్‌టిఎంగా సర్దుబాటు చేశారు. ప్రస్తుతం సెంట్రల్ రైల్వే జోన్‌లో పిసిసిఎంగా పని చేస్తున్న మంజీత్ సింగ్ ఈ నెల 31న పదవి విరమణ గావిస్తున్న నేపథ్యంలో ఈయన స్థానంలో ప్రస్తుతం సెంట్రల్ రైల్వే జోన్‌లోనే సిఎస్‌ఓగా పని చేస్తున్న ధనుంజయ యశ్వంత్ నాయక్ పిసిసిఎంగా నియమించారు. ప్రస్తుతం నార్త్ సెంట్రల్ రైల్వే జోన్‌లో పిసిఓఎం పని చేస్తున్న విప్లవ కుమార్ సెలవుపై వెళ్తున్నందున, ఇతని స్థానంలో డిఎఫ్‌సిసిఐఎల్‌లో డిప్యూటేషన్‌లో పని చేస్తున్న శోభిత భట్నాగర్‌ను డిప్యూటేషన్ నుంచి వెనక్కి రప్పించి నార్త్ సెంట్రల్ రైల్వే జోన్ పిసిఓఎంగా సర్దుబాటు చేశారు.

# పల్నాట ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

**వినుకొండ (పల్నాడుజిల్లా), మార్చి22,ప్రభాతవార్త:** ప్రథమ ఆంధ్ర పాలకులు శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు వినుకొండ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ సమీపంలోని కుమ్మరపాలెం గ్రామంలోని శాలివాహన చక్రవర్తి విగ్రహానికి పల్నాడు జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షుడు పారెళ్ళ రమేష్ ఆధ్వర్యంలో శాలివాహన సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా చక్రవర్తి కీర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా పారెళ్ళ రమేష్ మాట్లాడుతూ శక పురుషులు, ప్రథమ ఆంధ్ర పాలకులు శాలివాహన చక్రవర్తి జయంతి, ఉగాది పండుగ ఒకే రోజు రావడం ఆనందంగా ఉందన్నారు. శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ, మండలాల్లో, పట్టణాల్లోనూ ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. శాలివాహన సంఘం సభ్యులకు, ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలివాహన సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం శాలివాహన సంఘం అధ్యక్షులు గొట్టం గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి మద్దికుంట ఆదినారాయణ, కోశాధికారి పారెళ్ళ లక్ష్మయ్య, శాలివాహన సంఘం నాయకులు చాత రాజుపల్లి నాగేశ్వరరావు, గురజాల వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని శాలివాహన నగర్ సమీపంలో శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



తెలుగు సంవత్సరాది క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు ప్రసాద్, సభ్యులు తదితరులు

# శంకరమఠంలో ఘనంగా ఉగాది వేడుకలు

**పొన్నూరు (బాపట్ల జిల్లా), మార్చి 22,ప్రభాతవార్త:** బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో బ్రాహ్మణ బజారులో వేంచేసియున్న శ్రీ శంకర మఠంలో శోభకృతునామ సంవత్సర, ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. గణపవరపు రామశాస్త్రి పంచాగశ్రవణం చేశారు. రాశి ఫలాలను, ఆదాయ వ్యయాలను విపులీకరించారు. ఈ సంవత్సరం ఫలితాలు ఏ విధంగా ఉండబోతున్నాయి. వర్షాల పరిస్థితి ఏంటి.. ఏ పంటలు ఎక్కువగా సాగుచేసే అవకాశం ఉంది, రాజకీయాలకు సంబంధించిన విశేషాలను వివరించారు. అనంతరం బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో రూపొందించిన తెలుగు సంవత్సరాది క్యాలెండర్‌ను అధ్యక్షుడు పివిఎస్ఎస్వి ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేశిరాజు శ్రీనివాసరావు, డిబిజి తిలక్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట 'ఎఎంజి'కి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం



ఎఎంజి డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతికి పురస్కారం అందచేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా) ,మార్చి22 ,ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రముఖ స్వచ్ఛందసేవాసంస్థ ఏయంజి డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతికి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం లభించింది. బుధవారం నరసరావుపేట పట్టణంలోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఉగాది వేడుకలలో ఈ పురస్కారాన్ని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట శాసనసభ్యుడు ఎంఎల్ఎ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా ఎసి ్ప రవిశంకర్‌రెడ్డి, జెసి ఎ శ్యాంప్రసాద్, అదనపు ఎస్పి బిందుమాధవ్‌లు డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతిని సత్కరించి ఉగాది పురస్కారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎంజి సంస్థద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు,
సంస్థలో చేరకుముందు బ్యాంకింగ్ రంగంలో ఆయన అందించిన సేవలను దృష్టిలో ఉంచుకొని వ్యక్తిగతంగా డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతికి అందించినట్లు తెలిపారు. పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతికి పలువురు పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, ఏయంజి సిబ్బంది అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర మహిళా ఫుట్‌బాల్‌కు ఎంపికైన జట్టు



**పుత్తూరు, మార్చి 22 ప్రభాతవార్త :** ఈ నెల 25వ తేదీన గోవా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ కోసం రాష్ట్ర స్థాయి మహిళా జట్టును బుధవారం ఎంపిక చేశారు. స్థానిక క్రీడా మైదానంలో గత వారం రోజులుగా ఫుట్‌బాల్ మహిళా క్రీడాకారులకు శిక్షణా శిబిరం జరుగుతున్న విషయం తెలిసిందే. పర్యాటక శాఖ మంత్రి రోజా సహకారంతో శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసిందని, మొత్తం 22 మంది మహిళా క్రీడాకారులతో జట్టును ఎంపిక చేశామని తిరుపతి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, పుత్తూరు మునిసిపల్ వైస్‌ఛైర్మన్ డి.జయప్రకాష్ తెలిపారు. ఎంపికి చేసిన జట్టు ఆంధ్రప్రదేశ్ తరపున జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ కోచ్ నవీన్, చిత్తూరు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఉదయ్, జిల్లా ఫుట్‌బాల్ కోచ్ వినోద్‌కుమార్, తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ప్రభాకర్, రాజా, ప్రేమ్, ఉమెన్ ఫుట్‌బాల్ కోచ్ అశ్విని పాల్గొన్నారు.

ఎంపికైన మహిళా క్రీడాకారులు వీరే :

కె.వెన్నెల (కడప), డి.స్రవంతి (విశాఖపట్నం), బి.ధనలక్ష్మి (విజయనగరం), ఎస్‌కె.షబానా (గుంటూరు), వి.శ్రీదేవి (కడప), కె.దుర్గ (కడప), డి.మౌనిక (కృష్ణా),
సి.గాయత్రి (విజయనగరం), ఎల్.శ్రుతి (కడప), కె.మానస (గుంటూరు), కె.ప్రియాంక (విశాఖపట్నం),
టి.అరుణ (కడప), కె.అనూరాధ (కడప), యు.వరలక్ష్మి (విశాఖపట్నం), ఐ.అశ్విని ప్రియ (తూర్పు గోదావరి), ఎం.జ్యోతిస్వరూప (పశ్చిమ గోదావరి), ఎం.శ్రీలత (నెల్లూరు), వి.శ్రుతి (కృష్ణా), ఎస్.గాయత్రి (నెల్లూరు), ఎల్.మణి (కృష్ణా), టి.త్రివేణి (కర్నూలు), వై.శాంతి (తూర్పు గోదావరి).

### ప్రభుత్వం కీలక నిర్ణయం,గుండె పోటు బాధితులకు గంటలోగా చికిత్సలు

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం గుండెపోటు బాధితులకు గంటలోగా చికిత్సలు అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది.ఆ మేరకు ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ చెన్నైయికి చెందిన స్టెమీ ఇండియా సంస్థతో ఒప్పంద చేసుకోనుంది.ఈ నెలాఖరు లోగా ఈ ఒప్పందం చేసుకుంటామని వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. తొలి దశలోకర్నూలు,కాకినాడని ప్రభుత్వాస్పత్రుల్లో క్యాథ్‌ల్యాబ్స్ ఏర్పాటుకు రూ.120 కోట్లు ఖర్చు చేసు ్తన్నట్లు తెలిపారు. గుండె సంబందిత సమస్యలతో బాధపడే వారికి ఈసీజీ పరీక్షలు నిర్వహించి నివేదికలను డిజిటల్ రూపంలో హబ్ సెంటర్లో ఉన్న వైద ్యనిపుణులకు పంపుతారు. అక్కడి నిపుణులు సలహిలు అనుసరించి బాధితులకు థ్రాంబోలిసిస్ చికిత్సను అందిస్తారు.ఈ విధానానికి ఆరోగ్యశ్రీ అనుబంధ ప్రైవేటు ఆస్పత్రుల సాయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ సెవలు అందుబాటులోకి తీసుకుని వస్తారు.ఈ చికిత్సా విధానాన్ని స్టెమీ అంటే ఎస్‌టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫ్రాక్షన్‌గా వ్యవహరిస్తారు.





# ప్రశాంతి నిలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

**పుట్టపర్తిటౌన్, మార్చి 22, ప్రభాతవార్త** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శుభకృత్ నామ తెలుగునూతన సంవత్సరాది ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతి నిలయంలో గల సాయికుల్వంత్ సభామండపాన్ని సర్వాంగ సుందరంగా, తెలుగుదనం ఉట్టిపడేలా ముస్తాబు చేశారు. ఉదయం 08:00 గంటలకు వేద పఠనంతో ఈ వేడుకలు ప్రారంభం కాగా, 08:30 గంటలకు వెంకట సుబ్రమణ్య శాస్త్రి చే పంచాగ శ్రవణం నిర్వహించారు. అనంతరం తెరలపై సత్యసాయి బాబా దివ్యోపన్యాసాన్ని ప్రదర్శించారు. అనంతరం సాయంత్రం ప్రముఖ సినీ నేపథ్య గాయని రమ్య బెహర నిర్వహించిన సంగీత గాన కచేరి భక్తులను అమితంగా అలరించింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సత్యసాయి బాబా మహాసమాధిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. దేశ విదేశీ భక్తులతో ప్రశాంతి నిలయం కిటకిటలాడింది.

# నిరక్షరాస్యురాలైన వితంతువును రూ.30 లక్షలకు మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో నిరక్షరాస్యురాలైన ఒక వితంతువును రూ.30 లక్షల వరకు మోసగించాడని వై ఆంజనేయులు అనే వ్యక్తిపై పట్టణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. సిఐ నాగమురళి, ఎస్ఐ బివి రామారావు తెలిపిన వివరాల ప్రకారం వితంతువును మభ్యపెట్టి భర్త మృతి చెందిన అనంతరం రావాల్సిన బెనిఫిట్స్‌తోపాటు ఉద్యోగం కూడా ఇప్పిస్తానని ఏటిఎం కార్డు తీసుకొని, బ్యాంక్ ఖాతా నెంబర్‌ను కూడా తన ఫోన్ నెంబర్‌కు లింక్‌చేసుకుని నెలజీతం రూ.18 వేలకు బదులు రూ.6 వేలు ఇస్తూ, భర్త పెన్షన్ పథకం కింద రూ.10 లక్షలు రాగా ఒక లక్ష మాత్రమే వచ్చినట్లు ఇస్తూ దారుణంగా మోసగించాడని బాధితురాలు పోలీసులకు ఫిరా ్యదుచేసింది.

# పర్యాటకానికి కొత్త ఊపు

≫విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు ఈ సందర్భంగా భారతదేశ ఆర్థిక చరిత్రపై ఆర్థశాస్త్రవేత్తలు దృష్టిపెట్టారు. మౌర్య చక్రవర్తులైన చంద్రగుప్తుడు అశోకడి కాలంలో ప్రపపంచ స్థూల వస్తు సేవల ఉత్పత్తిలో (జిడిపి) ఇండియా వాటా 32శాతం అని ఆర్థిక చరిత్రకారులు అంచనావేశారు. అప్పుడు ప్రపంచ జనాభాలో మూడో వంతు జనం భారతదేశంలో నివసించే వారట. ఇక ప్రస్తుత భారత ఆర్థిక పరిస్థితి పరిశీలిస్తే అనేక సానుకూల అంశాలు కనిపిస్తున్నాయి. గత పదేళ్లలో భారతదేశ వినియోగదారుల మార్కెట్ సైజు దాదాపు రెట్టింపు అయి 2.1 లక్షల కోట్ల అమెరికాన్ డాలర్లకు చేరుకుంది. అంటే 2021 నుంచి ఒక దశాబ్ధకాలంలో వినియోగదారుల మార్కెట్ రెట్టింపు అయింది. ప్రపంచంలో పదే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ స్థాయి నుంచి నేడు ఇండియా నాలుగో అతిపెద్ద వినియోగదారుల విపణి అయింది. వచ్చే పాతికేళ్లలో దేశ జనాబా మరో 24కోట్లు పెరుగుతుందని అంచనా దీని కారణంగా 2047నాటికి భారత వినియోగదారుల మార్కెట ప్రస్తుతమున్న సైజుకు 9రెట్లు పెరిగే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయని అంచనావేస్తున్నారు. అప్పుడు భారత వినియోగదారుల మార్కెట్ సైజు 18.5లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుంది మార్కెట్ విషయంలో ప్రపంచంలో అమెరికా , చైనా తర్వాత ఇండియా మూడో స్థానం అక్రమిస్తుంది. దేశ జనసంఖ్య పెరుగుతున్న కారణంగా వసు ్తసేవలకు డిమాండు కూడా పెరుగుతూనే ఉంటుందని విజయసాయిరెడ్డి అన్నారు.

**మార్కెట్ సైజుతో పాటు ఉపాధికి కూడా పెరగనున్న డిమాండ్**

భారత జనసంఖ్య పెరుగుదలతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కూడా డిమాండ్ పెరుగుతుందని విజయసాయిరెడ్డి అన్నారు. 2047 నాటికి దేశంలో పనిచేసే వయస్సులు) 110 కోట్ల మంది ఉంటారు. ఆర్థికాభివృద్ధి నిలకడగా సాగుతున్నా పనిచేసే వయసు జనులందరికీ ఉద్యోగాలు కల్పించడం కష్టమైన పనే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వచ్చే పాతికేళ్లలో దేశంలో 23కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుందని కొందరు ఆర్థశాస్త్రవేత్తల అంచనా, మరి కొత్త ఉద్యోగాలు భారీ సంఖ్యలో వచ్చేది సేవల రంగంలోనే లేక తయారీ రంగంలోనా అంటే --దీనిపై ఏకాభిప్రాయం లేదు. ఇండియాప్రధానంగా సేవల రంగంపై ఆధారిపడిన ఆర్థిక వ్యవస్థగా ఆవతరించిందని ప్రఖ్యాత బ్రిటిష్, ఆర్థిశాస్త్ర వేత్త బ్రిటిష్ హౌసాఫ్ లార్డ్స్ సభ్యుడు లార్డ్ మేఘనాథ్ దేశాయి పేర్కొన్నారు. ఆయన ఆదివారం బిహార్ రాజధాని పట్నాలో తాను రాసిన హౌ ఇకనామిక్స్ అబాన్డన్డ్ ద పూర్ (ఆర్థశాస్త్రం పేదలను ఎలా విస్మరించింది) అనే గ్రంథంపై జరిగిన చర్చలో పాల్గొంటూ డిజిటైజేషన్, ఇతర అంశాల కారణంగా ఇండియా సమర్థ సేవలరంగంతో నడిచే ఆర్థిక వ్యవస్థలా రూపుదిద్దుకుంటోంది. కాని ఇక్కడ తయరీ రంగంలో పెట్టుబడులు భారీగా వచ్చే అవకాశాలు అంతగా లేవు సేవలు రంగంలోనే ఉపాధి అవకాశాలు ఉన్నాయి. అని వివరించారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగంలోకి వస్తున్న ఇండియా సహా ప్రపంచవ్యాప్తంగా సేవల రంగాలే అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. భారతదేశ జనాభాలో 26కోట్ల మంది సంపన్నులు అత్యంత సంపన్న అగ్రరాజ్యం అమెరికా జీవనశైలిని అనుసరించే ఆర్థిక సామర్థ్యం సంపాదించారట ఈ లెక్కన భారత స్వాతంత్ర్యశత వార్షికోత్సవాలు జరిగే 2047 నాటికి ఇండియాకు అనేకానేక అవకాశాలతో పాటు ఎదురయ్యే సవాళ్లను తట్టుకుని ముందుకు సాగడానికి అవసరమైన సామర్థ్యం సమకూర్చుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.



బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము నుంచి 'పద్మ' అవార్డులు అందుకుంటున్న సి.వి.రాజు, హనుమంతరావు, రామకృష్ణారెడ్డి

# విరిసిన 'పద్మా'లు

≫ బిర్లా,కుమారమంగళం బిర్లా, సింగర్ సుమన్ కళ్యాణ్‌పూర్‌లు పద్మభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. పాండ్వాని గాయని ఉషా బర్లే, చునారా కమ్యూనిటీకి చెందిన కళంకారీ కళాకారుడు భానుభాయ్‌చితారా, త్రిపుర గిరిజన నేత నరేంద్రచంద్ర దబ్బార్మా లకు అవార్డులు లభించాయి. నరేంద్రచంద్రకు బదులుగా ఆయన తనయుడు సుబ్రతా దెబ్బర్మా అందుకున్నారు. కాంతా ఎంబ్రా యిడరీ ఆర్టిస్ట్ ప్రీతికాకా గోస్వామి, ప్రముఖ బయాలజిస్టు మోడ డుగు విజయ్‌గుప్తా, ఇత్తడి పాత్రల రూపకర్త ప్రముఖ కళాకారుడు దిల్‌షాద్ హుస్సేన్, పంజాబీ పరిశోధకుడు డాక్టర్‌రతన్‌సింగ్ జగ్గీ, స్టాక్ మార్కెట్‌నిపుణుడు రాకేష్‌ఝున్‌ఝున్‌వాలా అవార్డును ఆయన సతీమణి రేఖా ఝున్‌ఝున్‌వాలా అందుకున్నారు. అలాగే సంగీత కళాకారుడు మంగళ కాంతారాయ్ తదితరులకు పద్మశ్రీ పురస్కారాలు అందాయి. ఇక తెలుగు రాష్ట్రాలపరంగా ఎపినుంచి చింతలపాటి వెంకటపతిరాజు (కళారంగం), కోట సచ్చిదానంద శాస్త్రి (కళారంగం), తెలంగాణకు చెందిన పసుపులేటి హనుమంతరావు(వైద్యం), బి.రామకృష్ణారెడ్డి (సాహిత్యం) కేటగిరీల్లో పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి ముర్ముచేతులమీదుగా అందుకున్నారు. కాగా మొత్తం పద్మ అవార్డుల జాబితాలో ఆరు పద్మవిభూషణ్, 91 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. మొత్తంగా 106 పద్మా అవార్డులను రాష్ట్రపతి ముర్ముచేతులమీదుగా పంపిణీజరిగింది. 50 మందికిపైగా పద్మవిభూషణ్; పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులు బుధవారం రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. 2014నుంచి విభిన్నరంగాల్లో విశేష సేవలందించినప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం పద్మా అవార్డులను అందచేస్తోంది. పద్మవిభూషణ్ అవార్డులను అత్యున్నతస్థాయి సేవలందించినందుకుగాను ప్రధానంచేస్తుంటే పద్మభూషణ్ అవార్డులు వివిధ రంగాల్లో మెరుగైన సేవలందించినవారికి అందిస్తారు. తమకు అనుభవం ఉన్న రంగంలో విశిష్టస్థాయిలో కొనసాగిన వ్యక్తులకు పద్మశ్రీ అవార్డులను కేంద్రం బహూకరిస్తోంది.

కళలు, సామాజికసేవ,ప్రజాపాలన,సైన్స్ ఇంజనీరింగ్, వాణి జ్యం, పరిశ్రమలు, వైద్యం,సాహిత్యం,
విద్య, క్రీడలు, సివిల్‌స ర్వీస్ వంటి రంగాల్లోని ప్రముఖులకు ఈ అవార్డులు అందుతున్నా యి.
అయితే భారత్‌లోని అత్యుతన్నతస్థాయి పౌరపురస్కారం భారత్‌రత్న మాత్రం 2019నుంచి ఎవ్వరికీప్రధానం జరగలేదని తెలుస్తోంది. యుపిఎ ప్రభుత్వంలో
విదేశాంగ మంత్రిగా పనిచేసిన కర్ణాటక మాజీసిఎం ఎస్ఎం కృష్ణ తదనంతరం బిజెపిలో చేరారు. ఆయనకు కేంద్రం పద్మవిభూషణ్ పురస్కారం అందించింది.

# ఎబివిపి విద్యార్థులను తరలిస్తున్న వాహనాన్ని ప్రమాదం నుంచి కాపాడిన ఎస్ఐని అభినందించిన కొత్వాల్




**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రగతి భవన్ ముట్టడించేందుకు వచ్చిన ఎబివిపి కార్యకర్తలను అరెస్టు చేసి వారిని ఓ వాహనంలో తరలిస్తుండగా, ఆ వాహ నాన్ని నడుపుతున్న హోంగార్డు మూర్ఛ వ్యాధితో పడిపోవడంతో వాహనం అదుపుతప్పడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆహనంలో వున్న పంజాగుట్ట ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ఒక్క ఉదుటున వాహనాన్ని తన నియంత్రణలోకి తెచ్చుకుని రెప్పపాటులో దానిని అదుపులోకి తెచ్చి అందులో వున్న విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం రాకుండా చూడడం విదితమే. మం గళవారం ఉదయం జరిగిన ఈ ఘటన ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ధైర్య సాహ సాలను ఎత్తి చూపింది. ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ధైర్య సాహసాలపై బుధవారం మీడియాలో వార్తలు కూడా వచ్చాయి. ఈ ఘటనపై స్పందించిన సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం రవీంద్ర భారతిలో ఉగాది వేడుకల సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో ఎస్ఐ కరుణాకర్ రెడ్డితో పాటు పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రా రెడ్డిలను సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కరుణాకర్ రెడ్డిని కొత్వాల్ ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ మండల అదనపు డిసిపి ఇక్బాల్ సిద్దిఖీ కూడా పాల్గొన్నారు.

# 'శోభకృత్'లో అందరి జీవితాలు శోభాయమానం కావాలి

## ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న భట్టి, గిరిజనులతోపాటు నాగలి పట్టి దుక్కి దున్నిన సీఎల్పీ నేత

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** భట్టి విక్రమార్క హాథ్ సే హాథ్ జోడో యాత్ర ఆరు జోరుల పాటు వాడి వేడిగా గిరిజన ప్రజల సమస్యలపై స్పందిస్తూ, అధికార పార్టీ బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండ గడుతూ నేనున్నాంటూ వారికి అభయహస్తం అందిస్తూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. మీ సమస్యలను పరిష్కరిస్తామని, వారిలో మనం ధైర్యాన్ని నింపారు. బుధవారం రోజున హిందువుల తొలి పండుగ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ఉన్నందున, పాదయాత్రలో భాగంగానే ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండలం బారే మూడి, ఝూరి గ్రామాల్లోని గిరిజన రైతులతో కలిసి, తాను రైతుగా మారి ఉగాది పండుగను ఎంతో ఉత్సాహంగా, సంప్రాదాయబద్దంగా జరిగే ఏరువాక కార్యక్రమంలో పాల్గొ నడం జరిగింది. ఈ రోజున పశువులకు (కాడెద్దులకు) చేసే పూజలో పాల్గొని, వాటికి గట్కా బూరెలు వంటి ఆహారాన్ని అందించారు. కర్షకులు ఈ పండుగ రోజు వారికి సంవత్సరాంతం సహకరించే కాడెద్దులను అలంకరించి వాటిని ఆరాధిస్తారు. తొలి పూజ చేసి, జీవనా ధారమైన, వృత్తిపరమైన, కట్టెలు కొట్టడం, భూమిని దున్నే ఈ ఆరు కోవడం కార్య క్రమం లో గిరిజ నులతో పాటు ఆరు కొని(ఏరువాక) భూమిని దున్న డం, వారితో కలిసి సాం ప్రదాయ వం టలను సహపంక్తి భోజనం చేసి వారిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి పిండి వం టలను ఆస్వాదించడం, వారి సంస్కృతి సాంప్రదాయాలను చూసి మెచ్చుకో వడం జరిగింది. భట్టితో పాటు జిల్లా, మండలంలోని ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులు పాలుపంచుకోవడం జరిగింది.



ఉగాది పర్వదినాన ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క



బుధవారం రాష్ట్రపతి భవన్‌లో 'పద్మ' అవార్డుల ప్రదానం సందర్భంగా ప్రధాని మోడీకి నమస్కారం చేస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత ఉషా బార్లే

# రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర చరిత్రలో నిలిచిపోతుంది

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్‌జోడోయాత్ర చరిత్ర సృష్టించిందని తెలంగాణ ప్రదేశ్ కాం గ్రెస్ కమిటీ అధ్యక్షుడు, లోకసభ సభ్యుడు ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.
భారత్ జోడో ఆల్ ఇండియా అండర్-19 ట్వెంటి-ట్వెంటి క్రికెట్ టోర్నీ బుధవారం అంబర్‌పేట వాటర్‌వర్క్స్ గ్రౌండ్‌లో లాంచనంగా ప్రారంభించారు. రాహుల్ గాంధీ భారత్‌జోడో,నఫరత్‌తోడో అనే నినాదం ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించారన్నారు.

ఆట




# అరుదైన రికార్డుకు చేరువగా కోహ్లీ,రోహిత్

**చెన్నై:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య సిరీస్‌ను డిసైడ్‌చేసే మ్యాచ్‌లో కోహ్లీ రోహిత్‌శర్మలను ప్రపంచ రికార్డులు ఊరిస్తున్నాయి. ఇద్దరూ కలిసి మరో రెండుపరుగులుచేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 5000 పరుగులుచేసిన జంటగా నిలుస్తారు. వన్డేల్లో 85 ఇన్నింగ్స్ ఆడిన రోహిత్‌కోహ్లీ జంట 4998 పరుగులుచేసింది. ఇక మూడో వన్డేలో మరో రెండుపరుగులు జోడిస్తే అత్యంత వేగంగా ఐదువేలపరుగులుచేసిన జంటగా రికార్డు సృష్టిస్తారు. ఇప్పటివరకూ ఈ రికార్డు వెస్టిండీస్ జటం గ్రీనిడ్స్ డెస్మంట్ హేన్స్‌పేరిట ఉంది. వీరు మొత్తం 97 ఇన్నింగ్స్‌లో ఈమైలురాయి చేరుకున్నారు.

ఆ తర్వాత ఆస్ట్రేలియా జంట మాథ్యూ హెడెన్‌గిల్‌క్రిస్ట్ 104 ఇన్నింగ్స్‌లోసాధించాడు. ఇక ఈ జాబితాలో నాలుగువేలకంటే ఎక్కువపరుగులు చేసినవారు 60 కంటే ఎక్కువ సగటు ఉన్న ఏకైక జంట రోహిత్ కోహ్లీయే కావడం విశేషం. ఇక వన్డేక్రికెట్‌లో ఎక్కువపరుగులు భాగస్వామ్యాన్ని నిర్మించిన ఈజంట జాబితాలో రోహిత్‌కోహ్లీలు 8వ స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో సచిన్ గంగూలీలు 8227 పరుగులతో ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నారు. కాగా చెన్నై చేపాక్‌స్టేడియంలో జరుగుతున్న మూడో వన్డేలో భారత్ సిరీస్ కైవసం కోసం కృషిచేస్తుంటే అదే అక్కసుతో ఆస్ట్రేలియా కూడా విజృంభిస్తోంది. 269 పరుగులకే ఆలౌట్ అయిన ఆస్ట్రేలియా జట్టు అనంతరం భారత్ 50 ఓవర్ల మ్యాచ్‌లో పరుగులను మరింతగాపెంచుకునేదిశగా పట్టుదలతో ఆడుతోంది.




# ప్రపంచ బాక్సింగ్‌లో నీతూ ఘంగాన్ దూకుడు!

**న్యూఢిల్లీ:** మహిళల బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు తొలిపతకం ఖాయం అయింది కామన్వెల్త్‌గేమ్స్ చాంపియన్ బాక్సర్ నీతూ ఘంగాన్ 48 కిలోల విభాగంలో పతకం ఖరారుచేసింది. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్ బౌట్‌లో జపాన్‌కు చెందిన మదోకా వాడాను మట్టికరిపించిన నీతూ సెమిఫైనల్‌కు అర్హతసాధించి భారత్‌కు కనీసం కాంస్యపతకం ఖరారుచేసింది.

తొలిరౌండ్‌నుంచే దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై పంచ్‌ల వర్షం కురిపించడంతో రెండో రౌండ్‌లోనే రిఫరీ బౌట్‌ను నిలిపివేసి రిఫరీ స్టాప్స్ కాంటెస్ట్‌ద్వారా నీతూను విజేతగా ప్రకటించాడు. ఈ పోటీల్లో నీతూ ఆర్‌ఎస్‌సి ద్వారానే మూడు బౌట్‌లలో విజయంసాధించింది.

మరోవైపు ఈరోజు బౌట్‌లలో మరో ఏడుగురు భారత బాక్సలర్లు తమ అధృష్టంపరీక్షించుకుంటున్నారు. 50 కిలోల విభాగంలో నిఖత్ జరీన్, 52 కేజిల్లో సాక్షి చౌదరి, 57 కిల్లో మనీషా మౌన్, 60 కిల్లో జైస్మిన్ లంబోరియా 75 కిల్లో లవ్లీనా బోర్గోహైన్, 81 కిల్లో సావిటీ బూరాలు క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరారు.

# పోలీస్ గెటప్‌లో శిఖర్‌ధావన్



**ముంబయి:** టీమిండియా బ్యాటర్ శిఖర్‌ధావన్‌కు ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఫామ్ కోల్పోయిన విమర్శలు ఎదురయినపుడల్లా తనదైన శైలిలో చెలరేగి మీసం మెలేసే ఈ క్రికెటర్‌కు ఎంతోమంది ఫాన్స్ ఉన్నారు. ఐపిఎల్ టోర్నీలో సత్తాచాటేందుకు నెట్‌లో చెమటోడుతున్న ఈ క్రికెటర్ ఉన్నట్టుండి నెట్‌లో వైరల్ అయ్యాడు. పోలీస్ గెటప్‌లో క్రికెట్‌కెరీర్‌వదిలేసి నటనవైపు వెళ్లాడా అన్నట్లు ఈ ఫోటోలు దర్శనమిచ్చాయి. హిందీ సీరియల్ కుండలి భాగ్యలో పోలీస్ అధికారి పాత్రలో శిఖర్‌ధావన్‌కనిపిస్తున్నట్లు నెట్‌లో వైరల్ అయింది. ఈసీరియల్ నటులతో కలిసి ఉన్న ఫోటోలు కూడా సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. శిఖర్‌పోలీస్ గెటప్ వేసింది సీరియల్‌కోసం కాదని తర్వాత తెలిసింది. కుండలిభాగ్య సీరియల్‌కోసం తాము షూటింగ్‌లో ఉన్న స్టూడియోలో మరో షూట్ కోసం శిఖర్‌వచ్చాడని సీరియల్‌నటుడు అభిషేక్ తెలిపారు. మేం మా షోకోసం షూటింగ్‌చేస్తున్నామని, అదే స్టూడియోలో క్రికెటర్‌శిఖర్‌ధావన్ మరో షూట్‌లో ఉన్నారని, అయిన తర్వాత మేం సెట్‌లోకలిసామని, శిఖర్ 19 ఏళ్లప్పటినుంచే నాకు తెలుసునని నాకు సీనియర్ అని క్రికెట్ ఆడుతున్నప్పటినుంచి తెలుసని ఆరోజు అంజుమ్‌కూడా శిఖర్‌ను కలవాలని కోరితే నేనే పరిచయం చేసానని, దీనితో వారు ఫోటోలు తీసుకున్నట్లు తెలిపాడు. అంతేకానీ శిఖర్ మా షోలో భాగం కాలేదన్నాడు. అయితే ఈరూమర్స్ కారణంగా ఏక్తాకపూర్ కుండలిభాగ్య సీరియల్‌కు మరింత పాపులారిటీ వచ్చేసింది.




# ఇంపాక్ట్‌ప్లేయర్‌తో ఫ్రాంచైజీలకు ఎంతోమేలు!

## ఐపిఎల్‌లో బిసిసిఐ అమలుకు తెస్తున్న కొత్తరూల్స్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ప్రారంభానికి ముందే కొత్త నిబంధనలు తెస్తున్న బిసిసిఐ ఇపుడు కొత్తగా వచ్చిన ఇంపాక్ట్‌ప్లేయర్ నిబంధనను కొంత సడలించింది. టాస్ వేసిన తర్వాతనే ఇంపాక్ట్ ప్లేయర్ వివరాలను ప్రకటించే వెసులుబాటు ఇచ్చింది. టాస్‌తో గెలుపు ఓటముల ఆధారంగా ఫ్రాంచైజీలు అత్యుత్తమజట్టును ఎంపికచేసుకోవచ్చు. ఇంపాక్ట్‌ప్లేయర్‌ఖు ఎంచుకునే పరంగా ఈకొత్తరూల్ ఎంతో ఉపకరిస్తుందని ఫ్రాంచైజీలు భావిస్తున్నాయి. తొలుత బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఓజట్టును అదే తొలుత బౌలింగ్‌చేయాల్సివస్తే మరో జట్టును ఎంచుకునే అవకాశం ఫ్రాంచైజీలకు దక్కుతుంది. గత సీజన్‌వరకూ కెప్టెన్లు టాస్‌కుముందే తుదిజట్లు, ఇంపాక్ట్‌ప్లేయర్‌లను వెల్లడించేవారు. ఇలా చేయడంవల్ల ఫ్రాంచైజీలకు తుదిజట్టు ఎంపిక పరంగా కొంత అసంతృప్తి ఉండేది. కొత్త నిబంధనను దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో అమలుచేసారని, ఫ్రాంచైజీలు టాస్‌తర్వాత తుదిజట్టును ముందు టీమ్‌షీట్‌పై 13 మంది ప్లేయర్ల వివరాలను ఉంచాలి. ఈ జాబితానుంచే 11 మంది ప్లేయర్లు, ఇంపాక్ట్ ప్లేయర్‌ను ఎంచుకోవాలి. అలాగే ఖచ్చితమైన సమయ వ్యవధిలో బౌలర్‌ఓవర్‌పూర్తిచేయకపోతే ఓవర్‌రేట్ పెనాల్టీ ఉంటుంది. ఓవర్‌రేట్‌పెనాల్టీపడితే 30 గజాల సర్కిల్ వెలుపల నలుగురు ఫీల్డర్లు మాత్రమే ఉండాలి. అలాగే ఫీల్డర్ లేదా వికెట్‌కీపర్ అక్రమ కదలికలకు పాల్పడితే బంతిని డెడ్‌బాల్‌గా ప్రకటించి ప్రత్యర్థిజట్టుకు ఐదు పెనాల్టీపరుగులిస్తారు. ఈనెల 31నుంచి ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023సీజన్‌లో ఈరూల్స్ అన్నీ అమలుకు వస్తాయని బిసిసిఐ అధికారి వెల్లడించారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌మధ్య జరిగే మ్యాచ్‌తో ఐపిఎల్ 16వ ఎడిషన్‌ప్రారంభం అవుతుంది. మార్చి 31నుంచి మే 28వరకూ జరిగే ఈక్రికెట్‌లీగ్‌లో మొత్తం 70 మ్యాచ్‌లు జరుగుతాయి.

# లుంగీ డ్యాన్స్‌తో కోహ్లీ స్టెప్ అదుర్స్



**చెన్నై:** భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ తన డ్యాన్స్‌తో మరోసారి అభిమానుల్ని అలరించాడు. గ్రౌండ్‌లోనే ట్రిపుల్‌ఆర్ సినిమా నాటు నాటుపాటకి డ్యాన్స్‌చేసిన కోహ్లీ బుధవారం చెన్నై చేపాక్‌స్టేడియంలో లుంగీడ్యాన్స్ పాటకి స్టెప్‌లు వేస్తూ కనిపించాడు. భారత్ ఆసీస్ జట్లమధ్య ఇక్కడ మూడో వన్డే జరుగుతున్న సంగతి తెలిసిందే. మ్యాచ్‌లో ఫీల్డింగ్‌కి వెళ్లేముందు బౌండరీలైన్‌వద్ద ఉన్న కోహ్లీ డ్యాన్స్‌చేస్తున్న విడియో వైరల్ అయింది. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఆసీస్ టీమ్ బ్యాటింగ్ ఎంచుకుంది. దాంతో ఆస్ట్రేలియా ఓపెనర్లు మైదానంలోకి వచ్చేముందు భారతఆటగాళ్లు బౌండరీలైన్‌వద్ద మిగిలిన ప్లేయర్‌లకోసం వెయిట్‌చేస్తూ కనిపించారు. అదే సమయంలో స్టేడియంలో చెన్నై ఎక్స్‌ప్రెస్‌మూవీలోని లుంగీ డాన్స్ పాటను ప్లేచేసారు. దాంతో ఉత్సాహంతో కోహ్లీ హుషారుగా డ్యాన్స్‌వేస్తూ కనిపించాడు. కోహ్లీ డ్యాన్స్‌చేస్తున్నా భారత ప్లేయర్లు ఎవరూ పట్టించుకోలేదు. దాంతో కోహ్లీ ఒక్కటే స్టెప్పులు వేస్తూ కనిపించాడు. కెప్టెన్సీనుంచి తొలిగిన తర్వాత కోహ్లీ రిలాక్స్‌డ్‌గా కనిపిస్తున్నాడు. మైదానంలో యంగ్‌క్రికెటర్లని సరదాగాటీజ్‌చేయడంతోపాటు ఏమాత్రంమ్యూజిక్ వినపడినా కాలుకదుపుతున్నాడు.

# ఐపిఎల్‌కు శక్తివంతమైన జట్టుగా ఆర్సీబీ



**బెంగళూరు:** ఐపిఎల్ గత సీజన్‌లో మంచి ప్రదర్శన ఇచ్చిన ఆర్సీబీ తృటిలోనే టైటిల్ నష్టపోయింది. 14 మ్యాచ్‌ల్లో 8గెలిచి ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై అయిన ఆర్సీబీ క్వాలిఫయర్‌రెండులో రాజస్థాన్‌రాయల్స్‌చేతిలో ఓడి మూడోస్థానంతో సరిపెట్టుకుంది. టైటిల్ రాకపోయినా ఫాఫ్‌డుప్లెసిస్ అద్వితీయ బ్యాటింగ్‌వల్లనే మూడో ర్యాంకుకు చేరింది. ఇపుడు మినీ వలేలంలో మొత్తంకోర్‌టీమ్‌ను ఆర్సీబీ రిటైన్‌చేసుకుంది. ఇంగ్లండ్ బ్యాటర్ విల్‌జాక్స్‌ను 3.2 కోట్లకు తీసుకుంది. న్యూజిలాండ్ బ్యాటర్ మైఖేల్ బ్రేస్‌వెల్, టోప్లీ, హిమాన్షుశర్మ, రజన్‌కుమార్, అవినాశ్‌సింగ్, సోనుయాదవ్ వంటి అనామక ఆటగాళ్లను కూడా తీసుకుంది. గతంలోకంటే చాలా బలంగా కనిపిస్తున్న ఆర్సీబీ ఈసారి అభిమానులను అలరిస్తుందోలేదో కూడా చూడాలి. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఇపుడు పటిష్టంగా ఉంది. అయితే జట్టులో స్టార్లు ఉన్నా నిలకడగా రాణించాలి. దినేష్‌కార్తిక్ గత సీజన్‌లోవలే మెరుపులు మెరిపించాలి. కాలిగాయంతో దూరం అయిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ రాణింపుపైనా అనుమానాలున్నాయి. ప్రొఫెషనల్ ఓపెనర్ లేకపోవడం ఒక లోటే. యుజ్వేంద్రచాహల్‌లాంటి భారత స్పిన్నర్లు జట్టులో లేకపోవడం బలహీనతగా మారనుంది. ఫిట్‌నెస్ సమస్యలున్న జోష్ హాజిల్‌వుడ్ రాణిస్తాడా అని నెటిజన్లు ప్రశ్నలు వేస్తున్నారు. ఆర్సీబీ తుదిజట్టులో ఫాప్ డుప్లెసిస్, విరాట్‌కోహ్లీ, రజత్‌పటీదార్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మహీపాల్ లోమ్రోర్, దినేశ్‌కార్తీక్, వనిందు హసరంగా/మైఖేల్ బ్రేస్‌వెల్, షెహ్‌బాజ్ అహ్మద్, హర్షల్‌పటేల్, జోష్ హ్యాజిల్‌వుడ్, మహ్మద్‌సిరాజ్, జోష్ హేజిల్‌వుడ్, సిద్ధార్థ్‌కౌల్, ఆకాశ్‌దీప్, రీస్ టోప్లీ, హిమాన్షుశర్మ, మైఖేల్‌బ్రేస్‌వెల్, మనోజ్ రజన్‌కుమార్, అవినాశ్‌సింగ్, సోనుయాదవ్‌లుంటారు.

# వాణిజ్యం


# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మార్చి 22:** బంగారం ధరలు ఆకాశానికెగబాకుతున్నాయి. అమెరికన్ బ్యాంకుల సంక్షోభం పసిడిధరలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఒక్కరోజులో అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 2వేల డాలర్లు పెరిగింది. ఒకే ఒక్క రోజులో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర దేశంలో ఏకంగా రూ.1400 పెరిగింది. బుధవారం ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.61,100కు చేరింది. అమెరికా బ్యాంక్‌ల సంక్షోభంతో ప్రపంచ మార్కెట్‌లో పసిడి రేటు పరుగులు పెడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారంధర 2005 డాలర్లు పలుకుతుండగా, వెండి ధర 22.55 డాలర్లు ఉంది. మార్చి 8 నాటికి అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం ధర 1818 డాలర్ల కనిష్టానికి చేరింది. దీంతో ఇండియాలో 10 గ్రాముల పసిడి ధర రూ.56-57 వేల మధ్య ఊగిసలాడింది. తిరిగిఅంతర్జాతీయంగా బ్యాంకింగ్ రంగంలో చోటు చేసుకుంటున్న తీవ్రమైన మార్పులతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. అనూహ్యంగా పది రోజుల వ్యవధిలోనే పసిడి ధర రూ.56 వేల నుంచి రూ.61వేలకు పెరిగింది. స్విస్ బ్యాంకు క్రెడిట్ స్యూయిస్ సంక్షోభంతో ధరలకు రెక్కలొచ్చాయని అంతర్జాతీయ నిపుణుల అంచనా వేస్తున్నాయి. క్రెడిట్ స్యూయిస్ బ్యాంకును మరో స్విస్ బ్యాంకు యుబిఎస్ కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించడంతో అంతర్జాతీయంగా స్టాక్ మార్కెట్లు వణికిపోతున్నాయి. దీని ప్రభావంతో స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడులు బంగారం వైపు మళ్లుతున్నాయి. దీంతో ఒక్కరోజుల అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర రెండువేల డాలర్లు పెరిగింది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత బంగారం ధరలు ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. ఇదే సందర్భంలో క్రిప్టో కరెన్సీ కూడా పుంజుకుంది. బ్యాంకులపై విశ్వాసం సన్నగిల్లడంతో ఇన్వెస్టర్లు బిట్ కాయిన్ వంటి క్రిప్టో కరెన్సీ వైపు మళ్లుతున్నారు. మొత్తంగా అమెరికన్ బ్యాంకు సంక్షోభం ఇటు బంగారాన్నీ, అటు క్రిప్టోకరెన్సీ మార్కెట్‌ను తళుక్కుమనిపిస్తోంది.



# వచ్చే యేడాది ఫార్మా రంగం పై పైకి!

**ముంబై, మార్చి 22:** దేశీయ ఔషధ పరిశ్రమ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6-8 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేస్తుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా వెల్లడించింది. విఘాతం కలిగించే అనేక సంఘటనలు ఉన్నప్పటికీ 2011-12 నుంచి 2021-22 మధ్య ఫార్మా రంగం 10.9 శాతం వార్షిక వృద్ధి నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి 3-4 శాతానికి పరిమితంకానుంది. వృద్ధులు, జీవనశైలి వ్యాధుల నిరంతర పెరుగుదల, జాతీయ జాబితాలోని అత్యవసర ఔషధాలకు (ఎన్‌ఎల్‌ఇఎం) టోకు ధరల ఆధారంగా ధరల పెంపు, కొత్త ఉత్పత్తుల విడుదల, ఎన్‌ఎల్‌ఇఎంయేతర ఔషధాలకు వార్షిక ధరల



పెంపు వంటి నిర్మాణాత్మక అంశాలు పరిశ్రమ ఆదాయవృద్ధికి తోడ్పడతాయి. 2017-18 నుంచి ప్రతి ఆర్థిక సంవత్సరంలో పరిమాణ వృద్ధి 2-3 శాతం మధ్య ఉన్నప్పటికీ, ధరల పెరుగుదల, కొత్త ఉత్పత్తుల రాకతో ఔషధ రంగం జోరుకు మద్దతు లభించింది అని ఇక్రా తెలిపింది. కొత్త ఉత్పత్తులు, సిబ్బంది పెంపు యాంటీ ఇన్‌ఫెక్టివ్‌ల అధిక విక్రయాలు, ముడిసరుకు వ్యయాల ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు తీసుకున్నధరల పెరుగుదలో 2021-22లో మొత్తం ఫార్మా పరిశ్రమలో వృద్ధి 14.6శాతానికి చేరుకుంది. 2022-23 ఏప్రిల్-డిసెంబరు కాలానికి పరిమాణం 1.2శాతం తగ్గింది. కొత్త ఉత్పత్తుల పరిచవయం, క్షేత్రస్థాయిలో ఉద్యోగుల పెంపు దిశగా తీసుకుంటున్న చర్యలు ఫార్మా వృద్ధికి తోడ్పడతాయని కంపెనీలు భావిస్తున్నాయి. దేశీయ ఔషధ విపణిలో ఎన్‌ఎల్‌ఇఎం వాటా 17-18 శాతంగా ఉంది. కొన్ని కంపెనీలకు వీటి ద్వారా 30 శాతం వరకు ఆదాయం సమకూరుతోంది. పరిశ్రమలో అభివృద్ధి చెందుతున్న ధోరణులపరంగా ఈ-ఫార్మసీలు ఇటీవలి కాలంలో గణనీయమైన ఆకర్షణను పొందాయి. ప్రస్తుతం ఫార్మా రంగంలో వీటి వాటా 10-15 శాతం ఉంది అని కూడా ఇక్రా వివరించింది.

# మార్చి 31న పనివేళలు ముగిసే వరకు బ్యాంకులన్నీ ఓపెన్!

**ముంబై, మార్చి 22:** మార్చి 31న పని వేళలు ముగిసే వరకు అన్ని బ్యాంకులు తమ శాఖలను తెరచి ఉంచాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు అన్ని బ్యాంకులను ఆదేశించింది. మార్చి 31, 2023 నాటి సాధారణ పని గంటల వరకు ప్రభుత్వ లావాదేవీలకు తప్పని సరిగా అదే ఆర్థిక సంవత్సరంలోనే లెక్కించాలని సూచించింది. నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు ఇప్పటి వరకు మార్చి 31, 2023న 24గంటల వరకు (అర్థరాత్రి 12) వరకు కొనసాగుతాయని లేఖలో పేర్కొంది. ఇ-రసీదు లగేజీ ఫైళ్లను అప్‌లోడ్ చేయడంతో సహా ఆర్‌బిఐకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లావాదేవీలను నివేదించడం గురించి మార్చి 31, 2023 రిపోర్టింగ్ విండో 2023 మధ్యాహ్నం 12 గంటల వరకు తెరిచి ఉంచుతారు. ఆర్‌బిఐ తాజాగా ఆర్‌బిఎల్ బ్యాంకుకు రూ.2.27 కోట్ల జరిమానా విధించింది. లోన్ రికవరీ ఏజెంట్లపై కొన్ని ఆదేశాలను పాటించనందుకు ఆర్‌బిఎల్ బ్యాంకు లిమిటెడ్‌కి 2.27 కోట్ల రూపాయల జరిమానా విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రకటించింది.




2018-19 నుంచి 2021-22 ఆర్థికసంవత్సరాల్లో రికవరీ ఏజెంట్లపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత ఆర్‌బిఐ నియంత్రణ సమ్మతిలో లోపాలను గుర్తించిందని ఫైన్ విధించింది. లోన్ రికవరీ ఏజెంట్లు బెదిరింపులకు లేదా వేధింపులకు గురికాకుండా చూసుకోవడంతో ఆర్‌బిఎల్ విఫలమైందని ఆర్‌భిఐ పేర్కొంది. ఏజెంట్లను నియమించే ముందు వారి పోలీసు ధృవీకరణను నిర్ధారించలేదని వివరించింది. ఇంటర్నల్ అంబుడ్స్‌మన్ స్కీమ్, 2018, ఫెయిల్ ప్రాక్టీసెస్ కోడ్ ఫర్ లెండర్స్, క్రెడిట్‌పై జారీచేసిన ఆదేశాలలోని కొన్ని నిబంధనలను పాటించనందుకు పెనాల్టీ విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఒక ప్రకటనలో వెల్లడించింది.

# రెండోరోజూ మార్కెట్లకు లాభాలే

## కలిసొచ్చిన అంతర్జాతీయ ట్రేడింగ్ ధోరణులు

**ముంబై, మార్చి 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిసాయి. వరుసగా రెండో రోజూ మార్కెట్లు లాభాలను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల ట్రేడింగ్ దేశీయ మార్కెట్లకు ఉపకరించింది. రోజంతా లాభాల్లోనే కొనసాగాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడ్ రిజర్వు కీలక ప్రకటన చేయనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ప్రస్తుతం ఐరోపా మార్కెట్లు మిశ్రమంగా ఉన్నాయి. యుఎస్ ఫ్యూచర్స్ నష్టాల్లోకి మళ్లాయి. ఉదయం సెన్సెక్స్ 58,074.68 వద్ద లాభాలతోప్రారంభం అయింది. ఇంట్రాడేలో 58,418.78 నుంచి 58,063.50 వద్ద ఊగిసలాడింది. చివరకు 139.91 పాయింట్ల లాభంతో 58,214.59 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 17,177.45 పాయింట్ల వద్ద ప్రారంభం అయి ఇంట్రాడేలో 17,207.25, 17,107.85 మధ్య ట్రేడింగ్ జరిగింది. చివరకు 44.40 పాయింట్లు లాభపడి 17,151.90వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫిన్‌సెర్వ్, బజాజ్‌ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్ టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, పవర్‌గ్రిడ్, హెచ్‌యుఎల్ షేర్లు లాభపడ్డ జాబితాలో ఉన్నాయి. ఎన్‌టిపిసి యాక్సిస్ బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్‌టెక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రాబ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, టైటాన్, ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐలు నష్టపోయాయి. అదానీ గ్రూప్ నమోదిత సంస్థల్లో అదానీ పోర్టులు, అదానీ ఎంటర్ ప్రైజెస్ మినహా అన్ని షేర్లు లాభపడ్డాయి. అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ అప్పర్‌సర్క్యూట్‌ని తాకాయి.

# యాక్సెంచర్ చేతికి ఫ్యూచురా




**న్యూఢిల్లీ, మార్చి 22:** ఐటి, కన్సల్టింగ్ సర్వీసుల దిగ్గజం యాక్సెంచర్ బెంగళూరు కంపెనీ ఫ్యూచురాను కొనుగోలు చేయనుంది. ఇండస్ట్రియల్ కృత్రిమ మేథ సేవలందించే ఫ్యూచురా 110 మంది నిపుణులతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తయారీ, ఇతర ఆస్తుల ఆధారిత కంపెనీలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ డేటాసైన్స్ సర్వీసులు సమకూరుస్తున్న ఫ్యూచురాను సొంతం చేసుకోనున్నట్లు యాక్సెంచర్ తాజాగా పేర్కొంది. అయితే డీల్ విలువను వెల్లడించలేదు.

ఈ కొనుగోలుతో తమ ఇండస్ట్రియల్ ఎఐ సర్వీసులు మరింత పటిష్టంకానున్నట్లు యాక్సెంచర్ తెలియచేసింది. వీటి ద్వారా ప్లాంట్లు, రిఫైనరీలు, సప్లై చైన్ల పనితీరును మెరుగుపరచనున్నట్లు వివరించింది. అంతేకాకుండా క్లయింట్ల నెట్‌జీరో లక్ష్యాలను వేగంగా సాధించేందుకు దోహదపడనున్నట్లు పేర్కొంది.

# కృత్రిమ మేథలో 45వేల ఉద్యోగాలు

**ముంబై, మార్చి 22:** కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఎఐ) యుగం ప్రారంభమైంది. చాట్‌జిపిటి, ఎఐ ఆధారిత సెర్చ్ ఇంజిన్లు ప్రస్తుతం టెక్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గామారిపోయాయి. ఇక ఎఐతో ప్రస్తుతమున్న ఎన్నో ఉద్యోగాలు కనుమరుగవుతాయన్న భయాలు నెలకొన్నాయి. అందులో వాస్తవం లేకపోలేదు. అయితే ఎఐతో పాత ఉద్యోగాలు కనుమరుగైనా వాటి స్థానంలో కొత్త ఉద్యోగావకాశాలు పుట్టుకొస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ రంగంలో భారత్‌లో సుమారు 45వేల ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయని టీమ్ లీజ్ డిజిటల్ అనే సంస్థ జరిపిన తాజా అధ్యయనంలో తేలింది. ఈ నివేదిక ప్రకారం, ఎఐ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు, ఉద్యోగులు డాటాసైన్స్, మెషిన్ లెర్నింగ్ వైపు మళ్లాల్సి ఉంటుంది. స్కేలబుల్ మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్ల రూపకల్పన, స్క్రిప్టింగన లాంగ్వేజస్‌పై పట్టు సాధించిన వారికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఈ నివేదిక తేల్చింది. ప్రస్తుతం పరిస్థితుల్లో డాటా ఇంజినీర్లుగా చేరే ఫ్రెషర్లకు ప్రారంభ వేతనమే యేటా రూ.14 లక్షలుగా ఉంటుందని సమాచారం. ఇక మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్లు కూడా రూ.10 లక్షల వార్షిక వేతనం పొందవచ్చు. డెవ్‌ఆప్స్ డెవలపర్లు, డాటా ఆర్కి టెక్టులు, డాటా బేస్ అడ్మిన్స్ తదితర ఉద్యోగాల వార్షిక వేతనం రూ.12 లక్షలు ఉంటుందని ఈ నివేదికలో తేలింది. ఈ రంగాల్లో కనీసం 8యేళ్ల అనుభవం ఉన్నవారు యేటా రూ.25 లక్షల నుంచి రూ.45లక్షల వరకూ వేతనం పొందవచ్చని కూడా నివేదిక స్పష్టం చేసింది. ఎఐ, ఎఐ ఆధారిత అప్లికేషన్లపై విద్యార్థులకు కనీసం ప్రాథమిక అవగాహన అయినా ఉండాలని, అప్పుడే వారు జాబ్ మార్కెట్లో పోటీని తట్టుకుని నిలబడతారని ఈ నివేదిక పేర్కొంది.

# భారత్‌లో శాంసంగ్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 22:** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ శాంసంగ్ త్వరలో భారత్‌లో భారీ పెట్టుబడి పెడుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కొరియన్ ఎలక్ట్రానిక్స్ సంస్థ అయిన శాంసంగ్ నోయిడాలోని అతిపెద్ద మొబైల్ ఫోన్ ప్లాంట్‌లో ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించింది. దీన్ని మరింత పోటీగా మార్చడానికి స్మార్ట్ తయారీ సామర్థ్యాలను ఏర్పాటు చేయడానికి పెట్టుబడి పెట్టనుందని కంపెనీ మొబైల్ బిజినెస్ గ్లోబల్ హెడ్ ఇటీవల తెలిపారు. శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ప్రెసిడెంట్, మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ హెడ్ టీఎం రోహ్ మాట్లాడుతూ శాంసంగ్ కంపెనీ




దేశంలో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాల్లో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తుందని చెప్పారు. నోయిడా సౌకర్యాలను మెరుగుపర్చడమే కాకుండా స్మార్ట్ ఫ్యాక్టరీని తీసుకురావడానికి పెట్టుబడిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. స్మార్ట్ ఫ్యాక్టరీ కోసం మా పెట్టుబడి ఉత్పత్తిలో పోటీతత్వాన్ని తెస్తుందని నమ్ముతున్నట్లు వివరించారు. శాంసంగ్ నోయిడాలో ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద తయారీ కేంద్రాన్ని కలిగి ఉంది. ఈ సంవత్సరం కంపెనీ తన ప్రీమియం గెలాక్సీ ఎస్ 23 సిరీస్‌ను ఇక్కడే తయారు చేయడం ప్రారంభించింది. ఇక్కడ శాంసంగ్ అతిపెద్ద పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఉంది. కొత్త ఆవిష్కరణల కోసం ఇక్కడ పెట్టుబడి పెడుతున్నట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. శాంసంగ్ భారతదేశం అంతటా ఆర్‌అండ్‌డి కేంద్రాల్లో దాదాపు 10వేల మంది ఉద్యోగులున్నారు. వీరిలో దాదాపు 3,500 మంది వ్యక్తులతో అతిపెద్ద బేస్‌గా బెంగళూరు కేంద్రం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14